ANDHRA BHOOMI Phone: Editorial — 74003 Office — 72244
SECUNDERABAD ANDHRA PRADESH

Largest Circulated Telugu Daily Published From The Capital

Regd. A-389

# ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందా రేట్లు

| | నెలంటు ద్వారా రు. | కోస్తు ద్వారా రు. | నెమ్మదం ద్వారా రు. |
|---|---|---|---|
| సంవత్సరానికి | 30.60 | 30.00 | 38.00 |
| అర్ధ సంవత్సరానికి | 15.30 | 16.00 | 20.00 |
| మూడు నెలలకి | 7.65 | 8.50 | 10.50 |
| ఒక నెలకి | 2.55 | — | — |

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

| | | |
|---|---|---|
| క్యాబినెట్ 99 అం. వరకు కాలం | అం. 12 | 4.00 |
| కంబ్యూస్. 100 అం. 12 నెలలకు | " | 3.00 |
| కంపెనీ, సెంట్లు, కోర్టు నోటీసులు | " | 6.00 |
| కంపెనీ అర్థవార్షిక వ్యాపారాలు | " | 4.00 |

వివరాలకు
అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్
ఆంధ్రభూమి
సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

111346

సంపుటి 6 : సంచిక 92 ★ సికిందరాబాద్ 2-1-1966 ఆదివారం ★ 8 పేజీలు : 10 పైసలు

# టి.టి.కృష్ణమాచారిరాజీనామాపై పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, జనవరి 1 (పి.టి.ఐ)

శ్రీ టి. టి. కృష్ణమాచారి అవినీతి చర్యలకు పాల్పడ్డారని పేర్కొంటూ ప్రతిపక్ష సభ్యులు రాష్ట్రపతికి సమర్పించిన మెమొరాండంపై రహస్యంగా సలహా పొందడానికి తాము సూచించినపద్ధతికి శ్రీ కృష్ణమాచారి సమ్మతించలేదనీ, తత్ఫలితంగా ఆయన ఆర్థిక మంత్రి పదవికి రాజీనామా చేసారనీ ప్రధాని శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో చెప్పినట్టు తెలుస్తున్నది.

తమకు, పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌కుమధ్య తాష్కెంట్‌లో జరుగనున్న సమావేశం గురించి సభ్యులలో శ్రీ శాస్త్రి సుదీర్ఘంగా చర్చించినట్టు కూడా తెలుస్తున్నది. భారత - పాకిస్తాన్‌ల మధ్య నిభేదాల పరిష్కారానికి సోవియట్ యూనియన్ ఇంతవరకు కచ్చితమైన ప్రతిపాదనలు యేవీ చేయలేదని ప్రధాని పునరుద్ఘాటించారు.

మాజీ ఆర్థికమంత్రి శ్రీ టి.టి.కృష్ణమాచారి రాజీనామాసందర్భంలో భారత ప్రధాన న్యాయమూర్తి సలహాను తీసుకోవాలని ప్రధాని అభిప్రాయపడ్డారు. కానీ ఇట్టి చర్య తీసుకోవడం ఆర్థిక మంత్రిపైన ఎట్టి లాంఛనప్రాయమైన విచారణ జరపడం కాదని శ్రీకృష్ణమాచారికి ప్రధాని స్పష్టీకరించారు.

ఈ విధానం వాంఛనీయం కాదని [illegible] శ్రీ కృష్ణమాచారి [illegible] పార్టీ సమర్పించిన విజ్ఞాపనపత్రం. విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేయాలనే అభ్యర్థన సందర్భంలో తన అభిప్రాయాన్ని వివరిస్తూ శ్రీ కృష్ణమాచారి చేసిన అభ్యర్థనకు తాను సమాధానం చెప్పానని ప్రధాని లాల్ బహాదుర్ శాస్త్రి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో చెప్పినట్టు తెలుస్తూంది.

ప్రధాన న్యాయమూర్తి సలహాను తీసుకోవాలనీ తాను అభిప్రాయపడుతున్నప్పటికి పై అభ్యర్థనలకు కట్టుబడి వుండాలని తానుకోరడం లేదని శ్రీ కృష్ణమాచారికి ప్రధాని స్పష్టంచేశారు. ఈ పద్ధతి ఉభయులకు శ్రేయస్కరమనీ తాను భావించినట్టు ప్రధాని వివరించారు.

## టి.టి.కె. రాజీనామా రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ, జనవరి 1 (పి.టి.ఐ)

కేంద్ర ఆర్థిక మంత్రి పదవికి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు రాజీనామా చేసారు. ఆయన స్థానంలో బెంగాల్‌కు చెందిన లోక్ సభ సభ్యుడు, న్యాయవాది అయిన శ్రీ సచీంద్ర చౌదరిని నియమించారు.

శ్రీ టి. టి. కృష్ణమాచారి రాజీనామాను రాష్ట్రపతి అంగీకరించినట్టు [illegible] రాష్ట్రపతి భవన్ [illegible] అధికార ప్రకటన వెలువడినది.

రాజ్యసభలో మైసూర్ సభ్యుడు, ప్రభుత్వ వ్యాపారసంస్థ మాజీఅధ్యక్షుడు అయిన శ్రీ సి.ఎమ్. పూనాచా ఆర్థిక మంత్రివిభాగంలో రెవెన్యూ, ఖర్చు వ్యవహారాల స్టేట్ మంత్రిగా నియమితులైనారు.

కొత్త ఆర్థిక మంత్రిగా శ్రీ చౌదరి రేపు (జనవరి ఒకటవ తేదీ నాడు) ప్రమాణ స్వీకారం చేస్తారు.

## సోమవారం నాడు టి. టి. కె. ప్రకటన

తమ రాజీనామాకు కారణాలను వివరిస్తూ శ్రీ టి. టి. కృష్ణమాచారి సోమవారం నాడు ఒక ప్రకటనచేస్తారు. తనపై ఆరోపణలు చేస్తూ 11 మంది పార్లమెంట్ సభ్యులు రాష్ట్రపతికి మెమొరాండం సమర్పించడాన్ని పురస్కరించుకొని తమకు, ప్రధాన మంత్రికి మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను కూడా శ్రీ టి.టి.కె. పత్రికలకు విడుదల చేస్తారు.

ప్రధాని లాల్ బహాదుర్ శాస్త్రి నేటి సాయంకాలం తమ మంత్రి వర్గ సహచరులను ఆకస్మికంగా సమావేశపరచి శ్రీ టి. టి. కె. రాజీనామా గురించి వారికి తెలియపరచారు.

## ప్రధానితో విభేదాలు

ఈ ఆరోపణలపై ఎవరు దర్యాప్తు జరపాలనే విషయంలో ప్రధానికి, టి టి కె కు అభిప్రాయభేదాలు వచ్చాయని తెలుస్తున్నది. ఎవరైనా నిష్పాక్షికవ్యక్తి చేత ఆరోపణలపై దర్యాప్తుచేయించాలని ప్రధాని అభిప్రాయపడగా, ఆర్థిక మంత్రిగా తాను ప్రభుత్వంలో కీలక పదవి నిర్వహిస్తున్న దృష్ట్యా ప్రధాని స్వయంగానో, లేక మంత్రి వర్గంలోని మరో సహచరుడో దర్యాప్తుజరపాలని బయటివారు జరపకూడదని టి.టి.కె. అభిప్రాయపడ్డారు.

శ్రీ టి.టి.కృష్ణమాచారి కేంద్రంలో ఆర్థికమంత్రి పదవికి రాజీనామాఇవ్వడం [illegible] రెండవసారి. మొదట ఆయన 1958 సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి 1959 ఫిబ్రవరి 14వ తేదీవరకు ఆర్థికమంత్రి పదవి నిర్వహించారు. మళ్ళీ 1963 ఆగస్టు 31వ తేదీనుండి [illegible]వరకు ఆ [illegible]లో ఉన్నారు.

1952 మే నుండి 1956 ఆగస్టు 31 [illegible] కేంద్రంలో ఆయన వాణిజ్య, [illegible]శాఖ మంత్రిగా ఉన్నారు. [illegible] జూన్ నుండి 1957 ఫిబ్రవరి [illegible] ఆయన కేంద్ర ఉక్కు శాఖ [illegible]గానూ ఉన్నారు. నీలాయ్ [illegible], దుర్గాపూర్ ఉక్కు కర్మాగారాల స్థాపనలో ఆయన ముఖ్యపాత్ర [illegible]హించారు.

1964లో ఆయన ప్రధాని ప్రతినిధిగా

(మిగతా 8వ పేజీలో)

## నేడే కొసిగిన్ తాష్కెంట్ పయనం

మాస్కో, జనవరి 1 రాయిటర్

భారత పాకిస్తాన్ దేశాల నాయకుల శిఖరాగ్ర సమావేశానికి హాజరయ్యేందుకు సోవియెట్ ప్రధాని అలెక్సి కొసిగిన్ ఆదివారంనాడు విమానంలో తాష్కెంట్‌కు వెళ్ళుతారు.

భారత ప్రధాని లాల్ బహాదుర్ శాస్త్రి, పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ సోమవారం నాడు మధ్యాసియాలోని ఈ నగరానికి వచ్చేసరికి సోవియట్ ప్రధాని కొసిగిన్ అక్కడే వుంటారు.

కాశ్మీర్ విషయంలో తలెత్తి ఉద్రిక్త పరిస్థితిని తొలగించే సంకల్పంతో వారు ఉభయులు మంగళవారంనాడు సంభాషణలు ప్రారంభిస్తారు.

## భారత సిబ్బంది కుటుంబాల సభ్యులు పాకిస్తాన్‌నుండి రాక

కలకత్తా, డిసెంబర్ 31 (పిటిఐ)

ఢాకాలోని భారత హైకమిషన్ సిబ్బంది సభ్యులు, వారికుటుంబాలకు చెందినవారు సుమారు 155 మంది నేడు బోస్‌గాంవ్ వద్ద హరిదాస్‌పూర్ చౌకి నుండి భారత భూభాగంలోకి ప్రవేశించారు.

ఉభయదేశాలలో దౌత్యసిబ్బందిని తగ్గించడానికి నిర్ణయించుకోవడంతో వీరిలావచ్చారు.

## వియత్నామ్ శాంతికై బ్రిటన్ తాపత్రయం

లండన్, జనవరి 1 రాయిటర్

వియత్నామ్‌లో శాంతిస్థాపనకు బ్రిటన్ సర్వశక్తిప్రయత్నం చేస్తుందని, బ్రిటిష్ ప్రధానమంత్రి హెరాల్డ్ విల్సన్ నిన్నరాత్రి టెలివిజన్ ప్రసారంలో చెప్పారు.

వియత్నామ్‌లో పోరాటాన్ని ఆపి, ఉభయ వర్గాలను సమావేశ పరచి శాంతి సంప్రదింపులను జరిపించటమే బ్రిటన్ ఆశయమని విల్సన్ అన్నారు.

వియత్నామ్ ప్రజలు గత 20 సంవత్సరాల నుండి శాంతిఅంటే ఏమో ఎరుగరు ప్రతిదినమూ యుద్ధంవలన అక్కడ కొందరు మరణించటం శోచనీయమైన పరిస్థితి అని విల్సన్ చెప్పారు.

## చైనాపైదాడికి అమెరికా సన్నాహమవుతున్నట్టు పీపుల్స్‌డెయిలీ ఆరోపణ

టోక్యో, జనవరి 1 (ఎ. పి)

అచిర భవిష్యత్తులో చైనాపై భారీయెత్తున యుద్ధం ప్రారంభించడానికి అమెరికా నిర్ధమవుతున్నదని పీపుల్స్ డెయిలీ నేడు ఆరోపించింది.

చైనాపై అమెరికా దురాక్రమణ చారులు దాడిజరిపే పక్షంలో వారిని పూర్తిగా తుడిచిపెట్టడం జరుగుతుందని ఆ పత్రిక నేటి సంపాదకీయంలో పేర్కొన్నది.

# సేనల ఉపసంహరణపై ఉభయ దేశాలతో మరాంబియో చర్చలు

## లాహోర్, అమృతసర్‌లో సమావేశాల ఏర్పాటు

న్యూఢిల్లీ, డిసెంబర్ 31 (పి.టి.ఐ)

భారత-పాకిస్తాన్ల సాయుధ దళాల ఉపసంహరణపై చర్చించడానికిగాను ఐక్యరాజ్యసమితి ప్రధానకార్యదర్శి ప్రతినిధి జనరల్ మలియోమరాంబియో ఉభయదేశాల ప్రతినిధుల సమావేశం ఏర్పాటుచేశారు.

మొదటి సమావేశం జనవరి 3న లాహోర్‌లో జరుగుతుంది. తరువాత రోజు సమావేశాన్ని అమృతసర్‌కు మార్చవచ్చు, ఆ తరువాత సమావేశాలు లాహోర్, అమృతసర్‌లలో జరుగుతుంటాయి.

ఈ సమావేశాలు ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో జరుగుతాయి.

ఈ విషయమై ఢిల్లీ, కరాచీలలో ఒకేసారి పత్రికా ప్రకటనలు వెలువడినాయి.

పోరాట విరమణ జరుపడంతోపాటు ఉభయదేశాలు తమ తమ సాయుధబలాలను 1965 ఆగస్టు 5 నాటి స్థావరాలకు ఉపసంహరించుకోవాలని నవంబరు 5న భద్రతా మండలి ఒక తీర్మానం ద్వారా కోరింది.

ఉథాంట్ ప్రతినిధి జనరల్ మరంబియోకు ఆయన ప్రధాన సలహాదారు మిగ్వెల్ వి. మారిస్ ఈ సమావేశాలలో సహాయకుడుగా ఉంటారు.

భారత ప్రభుత్వం తరఫున పశ్చిమ కమాండ్ జి. వో. సి. ఇన్. సి లెఫ్టినెంట్ జనరల్ హరిబక్‌సింగ్ సమావేశంలో పాల్గొంటారు. లెఫ్టినెంట్ కర్నల్ టి. ఎస్. పడ్డే ఆయనకు సహాయకుడుగా ఉంటారు.

పాకిస్తాను పక్షాన లెఫ్టినెంట్ జనరల్ బిక్తియార్ రానా హాజరవుతారు.

లాహూర్‌లో జరిగే ప్రథమ సమావేశానికి భారతీయ ప్రతినిధులు సోమవారం నాడు అమృతసర్ నుండి సమితి విమానంలో బయల్దేరుతారు.

సమావేశానికి ముందు జనరల్ మరంబియో ఢిల్లీ, రావల్పిండిలలో ఆయా దేశాల ప్రతినిధులతోనే రోజుగాచర్చలు జరుపుతారు.

## భారత-హంగరీల మధ్య విమాన సర్వీసులు

బొంబాయి, డిసెంబరు 31 (పి.టి.ఐ)

హంగరీ-ఇండియాలమధ్య విమాన సర్వీసులు నడపడానికి ఎయిర్ ఇండియా మాలెవ్ అనే భారత-హంగరీ విమాన సంస్థలు నేడు ఒప్పందం కుదుర్చుకున్నాయి.

## సింహళ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి చైనా కుట్ర

కొలంబో, డిసెంబర్ 31 (పి.టి.ఐ)

సింహళంలోని ప్రస్తుత జాతీయ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి చైనీస్ ఏజంట్లు విశ్వప్రయత్నాలు చేస్తున్నారని "సిలోన్ డైలీ మిర్రర్" పత్రిక ప్రకటించినది.

సి.ఐ.డి. వర్గాలద్వారా పై విషయం తెలిసినట్టు ఈ పత్రిక వెల్లడించినది.

సింహళంలోనూ, పొరుగు దేశాలలోనూ తమ కార్యకలాపాలు సాగించుకొనడం కోసం ఒక సమగ్ర ప్రచారయంత్రాంగాన్ని నెలకొల్పుకొనడంలో చైనీస్ ఏజంట్లు కృతకృత్యులైనారు.

అరాచకత్వాన్ని ప్రేరేపించడానికి గాను ప్రభుత్వ వ్యతిరేక పక్షాలకు చైనీస్ ఏజంట్లు ధనసహాయం చేస్తున్నారని, చైనీస్ దేశస్థులు నిర్వహిస్తున్న కొన్ని హోటళ్లు, వసతిగృహాలను కేంద్రాలుగా పెట్టుకుని చైనీస్ ఏజంట్లు తమ కార్యకలాపాలుసాగిస్తున్నారని "సిలోన్ మిర్రర్" ప్రకటించింది.

చైనీస్ ఏజంట్లను పట్టుకోవడానికి గాను సి.ఐ.డి. ప్రత్యేకదళం ఒకటి కృషి చేస్తున్నది.

ప్రస్తుత ప్రభుత్వం అభివృద్ధి నిరోధకమైనదని ప్రచారంచేస్తూ కూలద్రోయడానికి చైనా ఏజంట్లు ప్రయత్నిస్తున్నారని ఈ పత్రిక వివరించింది.

## సైప్రస్‌లో సమితి మధ్యవర్తి రాజీనామా: థాంట్ ఆమోదం

ఐక్యరాజ్యసమితి, జనవరి 1 (ఎ.యఫ్.పి. రాయిటర్)

సైప్రస్‌లో సమితిమధ్యవర్తి గాలో ప్లాజా లాసో రాజీనామాను ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నిన్న ఆమోదించారు.

టర్కీ ప్రభుత్వం ప్రదర్శిస్తున్న పైఖరిపట్ల నిరసనగా మధ్యవర్తిగా తమ బాధ్యతలను నిర్వహించజాలక ఉన్నామని గాలో ప్లాజా తమ రాజీనామా పత్రంలో చెప్పారు.

గాలో ప్లాజా స్థానానికి కొత్త మధ్యవర్తి నియామకానికి సైప్రస్ ప్రభుత్వం సమ్మతించదని ప్రెసిడెంట్ మకారియోస్ గతరాత్రి నిరసిస్తూ ప్రకటించారు.

సమితి మధ్యవర్తితో సహకరించకుండా టర్కీ విపరీత పైఖరి ప్రదర్శించిన ఫలితంగానే గాలో ప్లాజా రాజీనామా చేయవలసి వచ్చిందని మకారియోస్ [illegible]

# ఎగుమతులఅభివృద్ధికిదిగుమతుల తగ్గింపునకు కృషి

## నగరంలో పారిశ్రామిక ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తూ ముఖ్యమంత్రి విజ్ఞప్తి

(ఆంధ్రభూమి వార్తాప్రతినిధి)

హైదరాబాద్ జనవరి 1

విదేశాల నుండి దిగుమతి చేసుకొనే వస్తువులను దేశంలోనే ఉత్పత్తి చేసుకోవడం, మన దేశంలో తయారైన వస్తువుల ఎగుమతిని పెంచడం అనే రెండు లక్ష్యాలను సాధించడానికి పారిశ్రామిక వేత్తలు కృషిచేయాలని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి చేసారు.

అఖిలభారత 26వ పారిశ్రామిక ప్రదర్శనకు నేడు ఇక్కడ ప్రారంభోత్సవం చేస్తూ ఆయన పై విధంగావిజ్ఞప్తిచేసారు.

లోగడ నిర్ణయించిన కార్యక్రమం ప్రకారం కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి ప్రొఫెసర్ హుమాయన్ కబీర్ ఈ ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేయవలసి ఉన్నది. కానీ ఆయన రాలేకపోయారు.

1966లో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ సర్వతోముఖాభివృద్ధి చెందగలదని ముఖ్యమంత్రి ఆశాభావం ప్రకటించారు.

పారిశ్రామిక రంగంలో సత్వరాభివృద్ధి సాధనకు కృషిచేయడం అవసరమని ఆయన అన్నారు. అయితే వ్యవసాయరంగంపట్ల నిర్లక్ష్యం వైఖరి ప్రదర్శించే పొరపాటుమాత్రం ప్రభుత్వం చేయబోదని ఆయన అన్నారు. దిగుమతులపై ఆధారపడే పరిస్థితిని నిలయినంతమేరకు తొలగించడానికి [illegible]

కేంద్రప్రభుత్వ [illegible] ఎక్కువగా [illegible] ఏర్పాటు చేయడానికి [illegible] ఉరుగుతుంది. అయితే అంత మాత్రాన [illegible]పోదు. పరిశ్రమల ఏర్పాటుకు ప్రయివేటు రంగం కూడా కృషిచేయకపోతే సత్ఫలితాలు సాధించడం అసాధ్యం కేంద్ర అజమాయిషీలోనిపరిశ్రమలు పిక్కుబీహార్‌లో ఉన్నప్పటికీ అక్కడి తలసరి ఆదాయం మన రాష్ట్రంలోకంటె తక్కువనిఆయన అన్నారు.

పారిశ్రామికవేత్తలను ఈ ప్రదర్శన ఆకర్షించగలదని ఆయన ఆశాభావం ప్రకటించారు.

ఈ సంవత్సరం పారిశ్రామిక ప్రదర్శనం, విద్యుచ్ఛక్తి కోత అమలులో ఉన్నా, అనేకమంది ప్రజలను ఆకర్షిస్తుందని ముఖ్యమంత్రి తను ఆశాభావం ప్రకటించారు.

ఆహారసమస్యను ప్రస్తావించి ప్రజలు, ముఖ్యంగా చదువుకొన్నవారు, ఆహారధాన్యాలను అనవసరం నిల్వచేయటంగాని ఎక్కువగా కొని ఉంచటంగాని చేయతగదని, శ్రీ బ్రహ్మానందరెడ్డి హెచ్చరించారు.

నూతన సంవత్సరంలో భారత-పాకిస్తాన్ సంబంధాలు సన్నిహితం కావచ్చని ముఖ్యమంత్రి అన్నారు. ప్రధానమంత్రి తాష్కెంట్ ప్రయాణం విజయవంతం కావాలని ముఖ్యమంత్రి ఆశించారు.

అంతకుముందు స్వాగత పలుకుతూ ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షులు శ్రీ మీర్ అహమద్ అలీఖాన్, ఈ ప్రదర్శన ఫలితంగా, ఉత్పత్తిదారులు, సాంకేతిక నిపుణులు, వినియోగదారులు ఒకరి నొకరు కలుసుకొని సంప్రదించటానికి అవకాశం ఏర్పడుతున్నదన్నారు. ప్రస్తుత ప్రదర్శనశాలలో పాకిస్తానీ దురాక్రమణ ప్రదేశాలను వివరిస్తూ, భూమిమీద రేఖాపటంకూడా ఏర్పాటు చేశామని ఆయన అన్నారు.

సభకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ అనంతరామన్, పంచాయతీ రాజ్ మంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య తదితర పుర ప్రముఖులు హాజరైనారు.

ఎగ్జిబిషన్ సొసైటీ కార్యదర్శి శ్రీ రామిరెడ్డి వందన సమర్పణ చేసారు.

## ఫిబ్రవరి 1 నుండి రేషనింగ్ అమలు

హైదరాబాద్, డిసెంబర్ 31.

రేషనింగు 1 ఫిబ్రవరినుండి అమలులోకి వస్తుంది. ఉత్తర్వులు ఈ దిగువ ప్రాంతాలకు వర్తిస్తాయి.

హైదరాబాద్, సికింద్రాబాద్ కార్పొరేషన్ కంటోన్మెంటు ప్రాంతాలు మల్కాజిగిరి పట్టణాలలోనూ (1) మిర్జాలగూడా, (2) తుకారాం గేట్, (3) ఉప్పుగూడా, (4) దోంగలకాల్వ, (5) మౌలాలి, (6) సఫిల్‌గూడా (7) నేరేడుమిట్ట, (8) రామకృష్ణాపురం లాలాపేట, అమ్ముగూడా, తూప్రాల, కౌకూరు. అల్వాల దిగువ పట్టెలతోనూ (1) కొత్తబస్తీ, (2) వెంకటాపూర్, (3) దొడ్డి, (4) భానాజీగూడా (5) క్యాథెడ్రల్ క్వార్టర్స్, (6) లోతుకుంట, మచ్చబొల్లారం, తుర్కపల్లి, ఫర్జందీగూడా, బోయినపల్లి, పీతాలాంపూర్, హుస్సేన్‌పేట, అత్తాపూర్, ఫిరోజ్‌గూడా బాలానగర్, మూసాపేట, కూకట్‌పల్లి, ఫతేనగర్, దర్గా హుసేన్ షావలి, బడ్వేల్, అత్తాపూర్, ఉప్పరపల్లి, హైదర్‌గూడా, బండ్లగూడ, చంపాపేట, లింగోజీగూడా, సరూర్‌నగర్, రామాంతపూర్.

## తాష్కెంట్ చర్చలపై సుకర్నోతో అయూబ్ టెలిఫోన్ సంభాషణ

జకార్తా, డిసెంబర్ 31 [illegible] పాకిస్తాన్ [illegible] ప్రెసిడెంట్ [illegible] 4వ [illegible] నేతో మాట్లాడి [illegible] "అంటారా" వార్తాసంస్థ ప్రకటించింది.

పాక్ ప్రెసిడెంట్ ముందు చొరవ తీసుకొని సుకర్నోతో మాట్లాడ గోరడంవల్ల ఈ సంభాషణ జరిగిందని జకార్తావార్తా సంస్థ స్పష్టపరచింది.

## సాదిక్ [illegible]

న్యూఢిల్లీ, డిసెంబరు 31 యుఎన్ఐ

జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. యం సాదిక్ నేడు హోంమంత్రి శ్రీ జి. ఎల్. నందాను, ప్లానింగ్ కమిషన్ డప్యూటీ చెయిర్మన్ అశోక్ మెహతాను కలుసుకున్నారు.

# కాల్పుల విరమణకు పాకిస్తాన్ హామీ ఇచ్చినట్టు ఉథాంట్ ప్రకటన

ఐక్యరాజ్యసమితి, జనవరి 1 (రాయిటర్)

కాల్పులు జరపబడ్డని భారత, పాకిస్తాన్ సేనాధిపతులు తమతమ దళాలకు గత బుధవారంనాడు ఆదేశాలు ఇచ్చారని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నిన్న ప్రకటించారు.

భారత, పాకిస్తాన్‌ల మధ్య పోరాట విరమణ పాటింపు గురించి భద్రతా మండలికి సమర్పించిన నివేదికలో థాంట్ పై విధంగా తెలిపారు.

ఎదటిపక్షంవారు రాడిజరిపితే తప్ప ఇతరత్రా ఏకపక్షంగా డిసెంబర్ 29వ తేదీ మొదలు కాల్పులను విరమించాలని తమ దళాలను ఆదేశించదలచినట్టు భారత సాయుధ దళాల ప్రధానాధికారి డిసెంబర్ 15వ తేదీన సమితి పరిశీలకులకు తెలియజేశారని థాంట్ తమ నివేదికలో చెప్పారు.

యుద్ధ విరమణ ఉల్లంఘన ఫిర్యాదులపై సమితి పరిశీలకులు గైకొన్న చర్యలను కూడా ఆ నివేదికలో వివరించారు.

పాకిస్తాన్ సైన్యాధిపతి కూడా కాల్పుల విరమణ సంకల్పాన్ని లిఖితపూర్వకంగా తెలియజేసారని ఆ నివేదికలో పేర్కొన్నారు.

కాల్పుల విరమణకు పాకిస్తాన్ సమ్మతి ప్రకటించినదృష్ట్యా కాల్పులు జరపరాదనే ఉత్తరువు జారీ చేయగలమని డిసెంబర్ 29వ తేదీన ఇండియా తెలియజేసినదని, సరిహద్దులలోని దళాలకు అట్టి ఆదేశాలు అందినట్టు సమితి పరిశీలకులు తెలిపారని థాంట్ తమ నివేదికలో చెప్పారు.

రెమ్
నోవాడండి
అసలైన మరియు
ప్రాముఖ్యమైన
సౌందర్యమునకు

ఈ కొత్త బుష్ ఇటిఆర్-106
పెద్ద సెట్టు శబ్దాన్ని ఒక పోర్టబుల్ ట్రాన్సిస్టర్‌లో ఇస్తుంది
THIS NEW BUSH ETR-106 GIVES YOU BIG-SET SOUND IN A PORTABLE TRANSISTOR




BUSH TRANSISTORS
MULCHANDANI ELECTRICAL & RADIO INDUSTRIES LTD.
Sukh Sagar, Sandhurst Bridge, Bombay-7.
A COMPANY IN ASSOCIATION WITH THE RANK ORGANISATION

చెల్కా [illegible]
3461-63, రాష్ట్రపతిరోడ్
సికిందరాబాద్
ఫోన్ 74929

మోడర్న్ రేడియో అండ్ హార్డ్ వేర్ స్టోర్స్,
బ్యాంక్ స్ట్రీట్, సుల్తాన్‌బజార్,
హైదరాబాద్, ఫోన్ : 43100

హైదర్ పర్వేజ్ ఎంటర్ ప్రైజెస్
62 మహాత్మాగాంధీరోడ్
సికిందరాబాద్
ఫోన్ : 75634

ఆర్టీ ఎలక్ట్రానిక్స్
గ్రాండ్ హోటల్ ఎదుట
అబిడ్ రోడ్, హైదరాబాద్
ఫోన్ : 44375

శోభా ఎలక్ట్రానిక్స్
1-8-519-21, చిక్కడపల్లి,
హైదరాబాద్
ఫోన్ : 85747

ఫ్రైజ్ రేడియోస్ అండ్ ఎలక్ట్రికల్ వర్క్స్,
ఇంగ్లీష్ కార్నర్, అబిడ్ రోడ్
హైదరాబాద్

డిస్ట్రిబ్యూటర్లు :
జేపీ ఎలక్ట్రానిక్స్
69, రాష్ట్రపతిరోడ్, సికింద రాబాద్ ఫోన్ : 73173
(హోల్ సేల్, ఏజన్సీ నిబంధనలకు మూలకై.

## అమెరికానుండి ఆహార రవాణాపై అదనపు చార్జీల మినహాయింపు

న్యూఢిల్లీ, డిసెంబరు 31 (యు.ఎన్.ఐ)

పి. ఎల్. 480 పథకంక్రింద రవాణా చేస్తున్న ఆహారసరఫరా కొకలపై మామూలుకంటె ఎక్కువగా ఉండే రవాణాచార్జీలను మినహాయించడానికి అమెరికా అంగీకరించినట్టు నేడిక్కడ తెలియవచ్చింది.

## పంచాంగం

**ఆదివారం 2 జనవరి, 66**

శుభకృత్ సంవత్సరం పుష్య మాసం కృష్ణ పక్షం దశమి సాయంత్రం గం 4-17 నిల వరకు. తదుపరి ఏకాదశి. అశ్విని ఉదయం గం 7-09 నిలవరకు తదుపరి భరణి. వర్జ్యం సాయంత్రం గం 4-50 నిల నుండి గం 6-34 నిల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా శుభము. ఉదయము శ్రీరామనామ సంబంధ విషయములకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, వృథా సంచారములకూ మూర్ఖులకూ, వ్యాపార సంబంధ విషయములకూ, బంధుమిత్రుల నుండి సహాయాపేక్షకూ శుభము.

మధ్యాహ్నం సాయం సమయములు బహిరంగ సభలకూ, వక్తృత్వ పోటీలకూ, వ్యాపారపు బృందములకూ, ప్రయాణములకూ, సంగీత, నాటక, చలనచిత్ర రంగ సంబంధ విషయములకూ శుభము.

వ్యాపార రంగం:- వెండి, బంగారములు, పత్తి, జనపనార, స్టాకులు, పేర్ల ధర పెచ్చును. నూనెలు, నూనె గింజలు యథాతథముగా నుండును.

# ఆంధ్ర భూమి

**ఆదివారం 2 జనవరి, 66**

## టి. టి. కె. నిష్క్రమణ

కేంద్ర ప్రభుత్వంనుండి శ్రీ "టి.టి.కె." నిష్క్రమణతో కొత్త సంవత్సరం ప్రారంభమైంది. పంచాంగం చూసి సరిగా ముహూర్తం పెట్టుకున్నట్లు శ్రీకృష్ణమాచారి ప్రవర్తించారు. బహుశా తాళేయం రావచ్చు. సంవత్సరానికి స్వాగత మాయిక కొద్ది గంటలు [illegible] గంటలు [illegible] వేళ చూసి [illegible] మంత్రి [illegible] పుచ్చు [illegible] గాన్ని [illegible] తుతాడు.

[illegible] తాష్కెంట్ కు తిసుకొచ్చుకున్న [illegible] లంగరమును [illegible] ప్రధాని [illegible] తన గట్టితనాన్ని నిరూపించుకున్నారు. "కిమ్‌కర్తవ్యం?"- అని, ఊగిసలాడలేదు. ఇంచుమించు నిలుచున్న పాటున నిర్ణయాలు తీసుకున్నారు. టి. టి. కె. రాజీనామా పత్రాన్ని ఒక చేతితో అందుకుని ఆమోద ముద్ర వేసి, మరొక చేతితో తక్షణమే కొత్త ఆర్థిక మంత్రిని నియమించారు.

మార్పు తక్షణాలలో జరిగిపోయింది. నీటుగా జరిగిపోయింది అటు విడాకులూ, యిటు కొత్తపాణిగ్రహణం— రెండూసుమారు ఏక కాలంలో జరిగి పోవడం కేంద్ర ప్రభుత్వంలో అపూర్వం. ఇదే మొదటి ఉదంతం. తెల్లవారే సరికి కొత్త కేంద్ర మంత్రి వచ్చి కుర్చీ ఆక్రమించారు కొత్త సంవత్సరం కదా!

ఆశ్చర్య పడవలసిన వంతు దేశ ప్రజలది. బహుశా శ్రీ టి. టి. కె. గారికి కూడా యత్కించిత్ ఆశ్చర్యం కలిగిందేమో చెప్పలేము. ఒక [illegible] సమస్యలూ [illegible] రగుచున్నవనీ అందరికీ తెలుసు. పడకొండు గురు వ్యాపారమంత్రి సభ్యులు టి.టి.కె. గారిపై కొన్ని అభియోగాలు చెప్తూ రాష్ట్రపతి గత నవంబరు [illegible] తేదీన ఒక [illegible] పత్రం సమర్పించి. అభియోగాలపై విచారణ జరిపిపెట్టవలసిందిగా కోరారు. "టి. టి. కృష్ణమాచారిపై [illegible]" అనే పేరిట ఒక [illegible] సంస్థను టి.టి.కె. కుటుంబీకులు నిర్వహిస్తున్నారు. కొందరికల వ్యాపారం పెట్టి తరం కావడానికి తన ఆర్థిక మంత్రి పదవీ దుర్వినియోగం చేసారని టి.టి.కె. వినియోగిస్తున్నారని అభియోగాల సారాంశం.

అక్కడితో కథ ప్రారంభమైంది తన నిష్కళంక రుజువర్తనమూ, సత్యశీలాన్నీ శంకిస్తూ ఆరోపణలు రావడం సహజంగా ఆయన మనస్సును బాధపెడుతుంది.

ఆయన మన్నిత మనస్కుడు. మచ్చలేని రాజకీయ జీవితాన్ని గడిపి, ప్రముఖ మేధావంతుడని పించుకుని, శ్లాఘనీయమైన దేశసేవ చేసి, అగ్రనాయకుల కోవకు చెందిన తనపై యీ వృథా ప్రచారాన్ని ఆయన సహించలేక పోయారు. ఐతేనేం రాజకీయ రంగమే అలాంటిది; నిర్దాక్షిణ్యమైనది. ఉన్నతిని సాధించిన కొద్దీ ప్రత్యర్థులసంఖ్య పెరుగుతుంది. అభియోగాలు వస్తాయి. పొన్నత్యాన్ని అందుకున్నందుకు పరిహారంగా చెల్లించవలసిన మూల్యమది.

అభియోగాలపై విచారణ జరిగి, తన రుజువర్తన ప్రకాశమానంగా నిరూపితం కావాలని ఆయన పట్టుబట్టారు. అంతవరకూ బాగుంది; ఆయన నైతిక ధైర్యాన్ని, ధర్మాభినివేశాన్ని ప్రశంసించితీరాలి. ఐతే— విచారణను ఎవరు జరపాలి అనేఅంశంపై ప్రధానికీ ఆయనకూ ఏకీభావం కుదరలేదు.

న్యాయశాస్త్రకోవిదులూ, రాజకీయాల పరిధికి సంబంధించని నిష్పాక్షికులూ అయిన అటార్నీ-జనరల్ వంటి వారికి దస్తరాన్ని అప్పగించాలని ప్రధాని సూచిస్తే టి.టి.కె. అభ్యంతరం తెలిపారు. బయటివారు విచారణ జరపడం తన [illegible] ప్రధాని [illegible] గాని. మంత్రివర్గంలో మరెవరైనా సహచరుడు గాని విచారణ చేయాలని బయటివారు కూడదని ఆయన పట్టుబట్టారు. ప్రధాని అంగీకరించలేదు.

టి.టి.కె. అభ్యంతరాన్ని సమర్థించడం కష్టం. ఎందుకంత పట్టుదల? తన రుజువర్తన పట్ల గాఢ విశ్వాసం ఉన్నప్పుడు జుడీషియల్ విభాగ వ్యక్తి విచారణకు సంతోషంగా అంగీకరించి, అటువంటి ఏర్పాటును ఆహ్వానించ వలసింది. ఇందులో ప్రతిష్ఠ అనే ప్రశ్న లేదు. ముద్రా వ్యవహార విచారణ కైరాన్‌పై అభియోగాల విచారణ న్యాయమూర్తులే చేశారు. అదొక సంప్రదాయంగా పాటిస్తున్నప్పుడు అభ్యంతరం దేనికి? ఆ రకమైన విచారణలపైనైనా దేశానికి ఎక్కువ విశ్వాసం ఉంటుంది. అంతేగాని, సాటి మంత్రిపై మరొక మంత్రి విచారణ జరిపితే ఎంతవరకూ ఆమోదయోగ్యంగా ఉంటుంది? ఒక పక్క ప్రధాని స్వయంగా [illegible] లను పరిశీలించినా ఆ పద్ధతి ప్రధానికి మొహమాటంగా ఉంటుంది. మంత్రికి మొహమాటంగా ఉంటుంది.

ఏ విధంగా చూసినా టి.టి.కె. గారి అభ్యంతరాన్ని వ్యర్థం చేయడం సాధ్యం కాదు. ప్రధాని సూచనను అంగీకరిస్తే కృష్ణమాచారి గారి ప్రతిష్ఠ తగ్గడానికి బదులు పెరిగి ఉండేది. అంతేకాదు: ప్రధాని శాస్త్రి ప్రతిస్పందనను టి.టి.కె. సరిగా అంచనా వేసుకోలేకపోయారనిపిస్తుంది. తనవంటి ప్రతిభావంతుడైన సహచరుడిని, మేధానిధిని, ఆర్థిక శాస్త్ర పారంగతుడిని వదలు కోవడానికి ప్రధాని తటపటాయిస్తారనీ, గట్టిగా పట్టుపడితే తన పాదనవైపు మొగ్గుతారనీ టి.టి.కె. అనుకొని ఉండాలి.

ప్రధానిలో ఒక రకమైన గట్టితనం ఉంది. ఒక ఘట్టం దాటాక నిబ్బరంగా తన స్వతంత్రాన్నీ [illegible] కుని ధైర్యమైన నిర్ణయాలను తీసుకోవడానికి ఆయన వెనుకాడరు. అందుకే టి.టి.కె.ను పదవినుండి విముక్తుడిని చేసి, వెనువెంటనే శ్రీ సచీంద్ర చౌదరిని నియమించారు. నిముషం ఆలస్యం చెయ్యలేదు. వెనుకా ముందూ చూస్తున్న రకరకాల లాబీలు ఒత్తిడి తీసుకురావడానికి ఏ మాత్రమూ వ్యవధి నివ్వలేదు. అంతా నిముషాల మీద జరిపించి వేశారు.

శ్రీ సచీంద్ర చౌదరి ప్రతిభ ఆయన సన్నిహితులకూ, అభిజ్ఞవర్గాలకూ తెలిసి యుండవచ్చు; గొప్ప ప్రతిభాశాలి కావచ్చు. కాని స్థూలంగా దేశానికి అపరిచితుడు. దేశవ్యాప్తంగా ఒక రాజకీయ వ్యక్తిత్వాన్ని అందుకున్న నాయకుడు కారు. ఆర్థిక మంత్రిగా ఆయన ప్రతిభా సామర్థ్యాలు ఎలా వికసిస్తాయో వేచి చూడాలి తప్ప ముందుగా అంచనాలు వేయగల్గడం కష్టం.

ముత్తంమీద కేంద్రంలో ఆర్థిక మంత్రి పదవి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండీ ఒడిదుడుకులు లేకండా నడవ లేదు. సుణ్ణుగం చెట్టి నుండి నేటి టి.టి.కె. వరకూ ప్రతి ఆర్థిక మంత్రీ అపసవ్యం గానే పదవీ విరమణ చేయవలసి వచ్చింది. చూసి పోతే శోధన అవసరం.

## లయన్స్‌క్లబ్ లక్ష్యంపై గుంటూరు శాఖ అధ్యక్షుని వివరణ

గుంటూరు, డిసెంబర్ 31(స్వ.వి.)

లయన్స్‌క్లబ్ చార్టరు పార్టీ కొత్త సంవత్సరం లయన్సు గవర్నరు శ్రీ ఎం. పాటీ, కాన్సెట్ హోట్లాడుతూ, ప్రపంచ విఖ్యాతమైన అత్యంత సమర్థవంతమైన సాంఘిక సేవా సంస్థలలో ఒకటయిన లయన్స్‌క్లబ్‌లో సభ్యులు కావడం ఒక అదృష్టమనీ, అవకాశాలలో ఉన్న ఇబ్బందుల్లో ఉన్న కష్టాల్లో ఉన్న ఇతరులకు నిస్వార్థంగా సేవ చేయడమే లయన్స్‌క్లబ్ ఆదర్శమనీ, అంతకన్నా మానవత్వానికి నిదర్శనం వేరే ఏదీలేదనీ అన్నారు.

లయన్స్‌క్లబ్ అధ్యక్షులు శ్రీ ఓ. వీ వరదరావు సభాధ్యక్షత వహిస్తూ, గవర్నరుకు స్వాగత వచనాలు పలికారు. గవర్నరుకు శ్రీ బుద్ధి రంగనాథాయి సభ్యులకు పరిచయం గావించారు.

కార్యదర్శి శ్రీ జనార్దనం గత సంవత్సరం చార్టర్ నివేదికను సమర్పించారు ప్రభుత్వ ఆస్పత్రికి, ఫాన్లు బహూకరణ పిల్లలకు పత్రికాదానం, మాంట్ సెరిస్కూలు నిర్వహణ కుష్టుమిషన్ స్కూలు నిర్వహణ ఇత్యాది అంశాలు కార్యదర్శి నివేదికలో తెలియజేయబడినవి.

అనంతరం జిల్లాబోలీసు సూపరింటెండెంటు శ్రీ వి. శ్రీనివాసరావును క్లబ్ సభ్యులుగా చేర్చుకోవడం జరిగింది.

అనంతరం లయన్స్ గవర్నరు శ్రీ ఎం. కాశీనాథ్. గుంటూరు లయన్స్‌క్లబ్ సాధించిన వివిధ రకాల సాంఘిక సేవా కార్యక్రమాలను ప్రశంసించారు.

ప్రభుత్వ జిల్లాలో ఆస్పత్రికి పోలియో వ్యాక్సిన్, దేశరక్షణ నిధికి రు. 1000/- విరాళం, కుంటి, గ్రుడ్డి బాలబాలికల స్కూలులోని బాలబాలికలకు పత్రికాదానం ఈ పనులను లయన్స్ సభ్యులు నిర్వహించారు.

డాక్టర్ ఎల్. సూర్యనారాయణ వందన సమర్పణ గావించారు.

అనంతరం విందు జరిగింది.

## విదేశీ గుర్తులుకల జంగారు కమ్మీల జప్తు

కర్నూలు, జనవరి 1 (పి.టి.ఐ)

స్థానిక పోస్టుఆఫీసుకు వైల్వేపార్సిల్ ఆఫీసుకువచ్చిన రెండు పార్సెళ్ళలోగల 9 విదేశీ బంగారు కడ్డీలను ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులకు ఈ పార్సెళ్లు సంపబడినవి. ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదు.

# రాజకీయ పర్యావలోకనం

## గతసంవత్సరం తలయెత్తిన సమస్యలు

కొత్త సంవత్సరం వచ్చింది. గడిచిన సంవత్సరంలో ప్రపంచంలో అనేక సంఘటనలు జరిగాయి. అందులో మన భారతదేశంలోకూడా అనేక నూతన పరిణామాలు సంభవించినాయి. అనేక సమస్యలు మనదేశంచుట్టూ ముళ్ళకంచెలాగా అవరించినాయి. అందులో ప్రధానమైనవి దేశరక్షణసమస్య, ఆహారసమస్య, విదేశీ మారకద్రవ్య సమస్య.

అంతర్జాతీయంగా ఆలోచిస్తే చైనా అనేక ప్రమాదాలను తెచ్చిపెట్టింది. చైనా ప్రోద్బలంతో ఇండోనేషియా అంతర్జాతీయ సమితినుంచి బయటకు వచ్చి ప్రొత్త సంస్థను ఏర్పాటు చేయటకు ప్రయత్నం చేసింది. దక్షిణ వియత్నామ్‌ను బయించినట్లయితే ఆసియాలో చైనా, ఇండోనేషియా ఎత్తుగడ అయస్కారంగా సాగేవుండేది. ఐతే అమెరికా ప్రెసిడెంటు జాన్సన్ యిది కొనసాగనివ్వలేదు.

అమెరికా గనుక మోసం దాల్చి ఊరుకొన్నట్లయితే మొత్తం ఆసియా దేశాలలో కమ్యూనిజం వ్యాప్తి ఈపాటికి ముమ్మరంగా సాగుతూవుండేది. ఆ ప్రమాదం యిప్పుడు లేకుండా పోయింది. వియత్నాం విషయంలో మనదేశం అమెరికాను సపోర్టుచేయలేదని, అది అమెరికాకు గుర్తుగా ఉన్నదని, ఈ అదును చూచుకొని చైనా పాకిస్తాన్ దేశాలు మనదేశాన్ని ఇరకాటంలో పెట్టుటకు ప్రయత్నించాయి. పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబుఖాన్ పెకింగు, మాస్కోదేశాలు సందర్శించారు. అక్కడ మంతనాలు జరిపివచ్చిన తర్వాత, మన భూభాగమైన కచ్ ప్రాంతంమీద దురాక్రమణ జరిపాడు. ఐతే పాకిస్తాన్ ఆశించినట్లుగా ఫలితం దక్కలేదు. రాయభారంతో సంధి మనయిదుదేశాలకు యీవిషయంలో కుదిరింది. ఈ విషయంలో చైనా-పాకిస్తాన్ కుతంత్రాలు సాగలేదు.

పాకిస్తాన్ పన్నుగడ నిర్విఘ్నంగా కొనసాగనందున, పాకిస్తాన్‌కు ఆవేశం పుట్టి, ఉత్కోపంతో సాయుధ దుండగీళ్లను కాశ్మీరుకు పంపి అమెరికా యిచ్చిన ఆయుధ బలగర్వంతో పాకిస్తాన్ మూడు వారాలపాటు మనమీద యుద్ధం చేసింది. ఐతే పాకిస్తాన్ ఆశలన్నీ అడియాసలైనాయి. "కావు తప్పి కన్నుకొట్టపోయి" అంతర్జాతీయ సమితిలో ఆయుధసంధానాలు యుద్ధవిరమణకు పాకిస్తాన్ అంగీకరించక తప్పలేదు. ఈ విషయంలో కూడా చైనా సన్నాగం లేకపోలేదు. పాకిస్తాన్‌ను బాగాసే చెప్పగొట్టింది. బలే చైనా మిత్రుడు పాకిస్తాన్ భారతదేశం దెబ్బకు దిమ్మెరపోయి చల్లగా జారుకున్నాడు.

చైనా అంతర్జాతీయ రంగంలో అపహాస్యం పాలైంది. చైనా కుతంత్రాలన్నీ "కాగితపు పులి"లాగానే ఉండిపోయినాయి.

ఇండోనేషియాలో కూడా చైనాకు ఘోరపరాజయం జరిగింది. చైనాకు సన్నిహితంగా ఉన్న అచ్చుట కమ్యూనిస్టు పార్టీ అధికారాన్ని హస్తగతం చేసికొనుటకు విఫల ప్రయత్నం చేసింది. దాంతో కమ్యూనిస్టు పార్టీ, చైనాకు రహస్యంపుల్లింది చైనాకు జరుగుచున్న అవమానాలన్నీ రష్యాకు అనుకూలంగా ఉన్నాయి. ఇండోనేషియాలో కమ్యూనిస్టుపార్టీని అణచుటకు, ఎడుర్కొనుటకు అక్కడ సైన్యం బాగా పని చేసింది. ఆ సైన్యానికి అయుధాలు

## ఎన్. ఎస్. రావు

సప్లయిచేసింది రష్యా. చైనా ప్రాబల్యం తగ్గి రష్యా ప్రాబల్యం పెరుగుతున్నది.

అమెరికా పాకిస్తాన్‌కు మిలిటరీ ఆయుధాలను సప్లయిచేసింది. పాకిస్తాన్ మీద ఎంతో సానుభూతిని చూపించింది. ఆ అండదండలతో పాకిస్తాన్ మన మీద దురాక్రమణ జరిపినప్పుడు అమెరికా చేసిందనే కొంతమంది భావించక తప్పలేదు. ఐతే పాకిస్తాన్ యిటు అమెరికా పొత్తును వాడుకుంటూ చైనాతో మంతనాలు జరుపుకుంటూనే ఉన్నది. చైనా ప్రాబల్యం పెరగకుండా రష్యా కూడా రంగంలోకిదిగింది. ఇండో-పాక్ సమస్యలను సామరస్యంగా పరిష్కరించుటకుగాను. పాకిస్తాన్ అధ్యక్షులు అయూబుఖాన్, భారత ప్రధానమంత్రి శ్రీ శాస్త్రిగారిని తాష్కెంటులో ముఖాముఖి చర్చలకుగాను సమావేశం రష్యా ఏర్పాటు చేసింది. ఈ సమావేశ ఫలితం ఏదయితే యిప్పుడూ వుందో యిప్పుడూ హింసటం కష్టం.

చైనా సామ్రాజ్య కాంక్షనుకమ్యూనిస్టు వ్యాప్తిని అరికట్టకపోతే ఆసియా రాజ్యాలకు పరిహారం తప్పదు. పాకిస్తాన్‌ను పోత్సాహిస్తూ చైనా మన మీద కవ్వింపు చర్యలు జరుగుతూనే ఉన్నది. రహస్యం కొంటమాటలతో బుకాయిస్తున్నది. చైనా మాటలుచెబుతూనేవున్నా [illegible] కూడా తయారు చేసుకుంటున్నది. పరిణామాలలో చూపించాలి. 1965 సంవత్సరంలో ఎదురైన గడ్డు సమస్యలన్నీ పరిష్కరించి సద్వినియోగపరిచి కార్యక్రమాలను అమలుజేసి, 1966 సంలో చైనా దేశాన్ని సస్యశ్యామలం ప్రభుత్వం చేస్తుందని ఆశించుదాం.

మన దేశం పిడికిట రాలి చేయుటకు అవకాశమున్నది.

అనుకోకుండా పాకిస్తాన్‌తో సంభవించిన అపరిపక్వతతయుద్ధం వల్ల మన కొరకరకంగా ఉపయోగపడుతూ ఉన్నది యుద్ధం సజావుగానే జరిగింది. కాశ్మీరులో మత కల్లోలం పట్టుందని అశించిన పాకిస్తాన్ ఆశ నిమ్ము అయింది. యుద్ధంలో పాకిస్తానే చిత్తుచిత్తుగా ఓడిపోయింది మన దేశంలో ఒక్కసారిగా దేశభక్తి పెల్లుబుకింది. తరతమ భేదాలు పోయి అంతా సమైక్యతతో ఒక్కుమ్మడిపై నిలపడ్డారు. మన జవానులు చూపిన అఖండ ప్రజ్ఞా పాటవాలు అగ్రరాజ్యాలను దిగ్భ్రాంతి జర్చినాయి మన ప్రధాని శాస్త్రిగారు దేశానికి స్ఫూర్తి నిచ్చి ధైర్యంగా ముందుకు నడిపించారు. ఆ ఉత్సాహం ఆ ఉద్రేకం ఆశ్చర్యం సడలకుండా స్థిరంగావుండేలాగున మన ప్రభుత్వం ప్రయత్నించాలి.

అంతర్జాతీయ రాజకీయాలలో అమాయకత్వం పనికిరాదు. ఎత్తుకుపై ఎత్తు వేస్తూవుండాల్సిందే మన మిత్రులెవరో శత్రువులెవరో గ్రహించాలి. యిప్పుడు యుద్ధం లేదనే దోరణి పనికిరాదు. సర్వదా అప్రమత్తతతో మెలగాలి. దేశరక్షణను పటిష్ఠవంతం చేయుటకు ఇతర దేశాల సహాయమును సద్వినియోగపరచుకు తీసుకొని స్వయంశక్తిని పెంచాలి.

పాకిస్తాన్ యుద్ధంవలన అమెరికా ఆర్థిక ఆయుధాల సరఫరా మన దేశానికి నిలిపివేసింది. ప్రారంభంలో పి. యల్-480 పథకం క్రింద ఆహార ధాన్యాల దిగుమతులు తగ్గించినా మన ఆహారమంత్రి కృషి ఫలితంగా అమెరికా ఆహారధాన్యాలు సరఫరా చేయుట కంగీకరించటం ముదావహం.

అయినా మనం ఎల్లకాలం దిగుమతులమీద ఆధారపడటం మన బలహీనతను తెలియబరుస్తుంది. నేడు దేశంలో ఏర్పడిన జామ పరిస్థితులను తొలగించుటకు దిగుమతు లవసరమైనా, ఆహార రంగంలో స్వయంసమృద్ధిని సాధించక తప్పదు. మనం ఆర్థికంగా బలపడాలంటే దిగుమతులను తగ్గించి, ఎగుమతులను ప్రోత్సహించాలి. దుబారా తగ్గించి పొదుపు నేర్చుకోవాలి. నిదానాలతో కాలక్షేపంచేయటం కూడదు.

[illegible] ఆశల నిరాశలుగా మారకుండా ఉండాలంటే మన దేశం శక్తులు అభివృద్ధిని సాధించక తప్పదు. ఇతర దేశాలు స్వయంసమృద్ధి సాధించక తప్పదు. మనం ఆర్థికంగా బలపడాలంటే దిగుమతులను తగ్గించి, ఎగుమతులను ప్రోత్సహించాలి. దుబారా తగ్గించి పొదుపు నేర్చుకోవాలి. నిదానాలతో కాలక్షేపంచేయటం కూడదు. [illegible] ఆశల నిరాశలుగా మారకుండా ఉండాలంటే మన దేశం శక్తులు అభివృద్ధిని సాధించక తప్పదు. ఇతర దేశాలు స్వయంసమృద్ధి సాధించక తప్పదు. మనం ఆర్థికంగా బలపడాలంటే దిగుమతులను తగ్గించి, ఎగుమతులను ప్రోత్సహించాలి. దుబారా తగ్గించి పొదుపు నేర్చుకోవాలి. నిదానాలతో కాలక్షేపంచేయటం కూడదు.

# జనవాణి

## యాదగిరిగుట్ట దేవాలయ ప్రవేశం

ఆర్యా,

యాదగిరిగుట్ట దేవాలయమును సంరక్షించుటకై ప్రతిరోజు వేల మంది భక్తులు దూర ప్రాంతములనుండి వస్తుంటారు. వీరు అంతరాలయ గుడిలోనికి ప్రవేశించుటకై రెండున్నర గంటలు బయట వేచివుంటారు. కాని అర్చుట కొందరు వ్యక్తులు ఏమి ఏ ఘనులను మెప్పించేందుకో ఏ ద్వారంగుండా గుడిలోకి ప్రవేశింపజేస్తుంటారు. దీనివలన దూరంనుండి వచ్చిన భక్తులకు చాలా ఇబ్బంది అవుతుంది. ఆలయం ఎదుట నిలిచివే పాదిపోవు తున్నారు దేవాలయముపై గల నక్షత్రములు సరిగ కంటె ఎక్కువగ దేవాలయ ఉద్యోగుల ఆధీనంలోనే ఉంటున్నాయి. దీనివలన వచ్చే యాత్రికులకు నక్షత్రములలో చోటు లభించక బాధపడుతున్నారు. పైగా దేవాలయ అధికారులు స్వయంగా విచారించి అక్రమ ప్రవేశం జరుగకుండాను నక్షత్రములలో చోటు లభించేట్లు చేయవలెనని కోరుచున్నాము

కె. నర్సింహులు

భువనగిరి

## 'ఆంధ్రభూమికి' అభినందనలు

ఆర్యా,

భారత రాజకీయరంగంలో విశిష్టమించి ఆంధ్రరాజకీయ క్షేత్రంలో సభ్యత పర్యవసానం కరుడుగట్టిన కళ్ళలాన్ని మీ పత్రికా సంపాదకీయాలద్వారా జాళ పరచేస్తున్నందుకు అభినందనలు. నిర్భయంగాను, నిర్భోగమాటంగాను, నిర్దాక్షిణ్యంగాను పలికేటి సత్యవాక్కులు అధికార ధనాపేక్షపరులైన పాలక పక్షీయులకు నిష్ఠురోక్తులుగాతోచినా జాతికి మూలకందమైన సామాన్య మానవునికికను విప్పుకలిగిస్తున్నాయి.

మానవతావాదిగా, జాతీయాభ్యుదయ శ్రేయోభిలాషిగా, సత్యాన్వేషిగా, పత్రికా సంపాదకత్వంమీరు చిత్తశుద్ధితో నిర్వహిస్తున్నారు. ప్రజాభిమానంమీద మనవలసిన ఏ పత్రికా ధర్మమైనా ముమ్మాటికి ఇదే. అయితే ఒక సూచన; ప్రభుత్వం అనుసరించే ఆవాంఛనీయ పరిపాలనా విధానాలకు ప్రత్యామ్నాయమైన సత్పరిపాలనా పద్ధతుల స్వరూప స్వభావాలను వివరించి, వాటిని సాధించడానికి నూతన శక్తుల ఆవిర్భావాన్ని గురించి సూత్రప్రాయంగాకాక, సూక్ష్మంగా మీ సంపాదకీయాలలో చర్చించి సామాన్య మానవులలో ఆలోచనాశక్తినీ, చారిత్ర్యాభ్యాసాన్నీ కలిగిస్తే మీ విమర్శ మరింత నిర్మాణాత్మకంగా ఉంటుందని అభిప్రాయపడుతున్నాను. మీరు ఈ పనికి పూనుకుంటే ప్రజావాణిగా మీ పత్రిక చిరకాలం పరిఢ విల్లుతుందని నేనాశిస్తున్నాను.

ప్రతాప రామసుబ్బయ్య

సంపాదకుడు,

విజ్ఞాన సర్వస్వం

హైదరాబాద్

## సర్కార్ ఎక్స్‌ప్రెస్‌ను నిడుబ్రోలులో ఆపాలి

ఆర్యా,

సర్కారు ఎక్స్‌ప్రెస్ కాకినాడనుండి బయలుదేరి విజయవాడ గుంటూరుల మీదుగా మద్రాసుకు పోతున్నది. కాని ఈ ట్రెయిను నిడుబ్రోలు స్టేషన్‌లో ఆగదు. నిడుబ్రోలు ముఖ్యకేంద్రము అన్ని వైపుల్లు ఆనుచున్నవి గుంటూరు విజయవాడలకు వెళ్లే ప్రయాణికులకు యీ బండి చాలా సౌకర్యముగా ఉన్నది.

వ్యాపార రీత్యా కీలకస్థానమైనందున నిడుబ్రోలులో సర్కారు ఎక్స్‌ప్రెస్‌నుఆపాలని కోరుచున్నాము.

గొంది వెంకటప్పయ్యచౌదరి

ఫర్కా రైల్వే ప్రయాణికుల సంఘాధ్యక్షుడు

నిడుబ్రోలు

## సిలోన్ రేడియోలో వ్యాపార ప్రకటనలు

ఆర్యా,

బొంబాయి మోషన్ పిక్చర్సు పరిశ్రమ వారు వచ్చే ఫిబ్రవరి నుండి రేడియో సిలోన్‌లో వ్యాపార ప్రకటనలు, సినీ సంగీతం ప్రసారాలను నిలుపు చేసుకొనే నిర్ణయమును పత్రికలలో చదివి చాలా ఆనందించాము. భారతదేశంలోని రేడియో కేంద్రములనుండి అమాత్రం సినీ సంగీతము. వాణిజ్య ప్రకటనలు చేసుకోజాలవా? కాపున మన ప్రభుత్వము వారు విదేశీ భారతి కేంద్రమును రేడియో సిలోన్ సమానంలో శిల్పిపట్టిన యెడల మనకు విదేశ మారకద్రవ్యము మిగులు జేయేగాక మన ప్రభుత్వమునకు లాభదాయకంగా కూడా ఉంటుంది.

సయ్యద్ హుసేన్,

జి, లక్ష్మీపతి

దేవరకొండ

## తెలంగాణా కలప మిల్లు యజమానుల సంఘ ఎన్నికలు

హైదరాబాద్, డిసెంబర్ 31

ఈ నెల 20 న ఖమ్మంలో జరిగిన తెలంగాణా కలప మిల్లుల యజమానుల మహాసభలో తెలంగాణా కలపమిల్లు యజమానుల సంఘం పేరిట ఏర్పాటైన సంఘానికి జరిగిన ఎన్నికలలో సంఘ కార్యవర్గానికి ఈ క్రింది వారు ఎన్నికైనారు.

అధ్యక్షు ఉపాధ్యక్షులు శ్రీయుతులు విశ్రామ్ భాయ్ పటేల్ (జాఫర్ - హైదరాబాదు) యం. వెంకటేశ్వరరావు (ఖమ్మం) ప్రధాన సంయుక్త కార్యదర్శులు శ్రీ పి. రామస్వామి (జాఫరం) శ్రీ సర్దార్ జోగెందర్ సింగ్ (నిర్మల్) కోశాధికారి శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ(హైదరాబాద్) కార్యనిర్వాహకవర్గ సభ్యులు- శ్రీయుతులు పి. నర్సిములు (నిజామాబాద్) దేవీలాల్ (సత్తనపల్లి) గడగోజు భిక్షపతి (మిర్యాలగూడా) చిర్జిభాయ్ పటేల్ (వరంగల్) పి. మణిలాల్ (కరీంనగర్) మహబూబ్ నగర్) యం. ఎస్. విశ్వనాథం (జహీరాబాద్) పటేల్ లాధరామ్ (మహబూబాబాద్) మంజూభాయ్ పటేల్ (జగిత్యాల).

## పాక్ దురాక్రమణపై ఎగ్జిబిషన్‌లో ప్రత్యేక చిత్ర ప్రదర్శన

హైదరాబాద్, డిసెంబర్ 31

పాకిస్తాన్ నమ్మక ద్రోహం, భారతదేశంపై పాకిస్తాన్ దురాక్రమణ,దురాక్రమణదారులను ప్రతిఘటించడంలో భారత సైనిక వీరులు ప్రదర్శించిన అపూర్వ శౌర్య సాహసాలను గురించి వివరించే ఫొటోల ప్రదర్శనశాల ఒకటి హైదరాబాదులో అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలలో ఏర్పాటు చేశారు. "సవాలును ఎదుర్కొండి" అనే పేరుతో ఏర్పాటైన ఈ ప్రదర్శనశాలలో వివిధ ఫొటోల మూలంగా శత్రు ప్రతిఘటనకు ప్రజలు సర్వదా సమాయుక్తులై ఉండాలని, భారత పాకిస్తాన్ దేశాలమధ్య పోరాటం ప్రస్తుతానికి ఆగిపోయినా పాకిస్తాన్ మూలంగా ప్రమాదం తొలగిపోలేదనీ హెచ్చరించడం జరిగింది.

రేడియో సమాచార మంత్రిత్వశాఖ శాఖారుకుల్యర్ ప్రెజింగు, దృశ్యప్రచార శాఖ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సమాచార శాఖ సహకారంతో ఈ ప్రదర్శన శాలను ఏర్పాటు చేసింది.

భారత దేశాంతర్భాగమైన జమ్మూ-కాశ్మీరు రాష్ట్రంపై ఇటీవలి కాలంలో పాకిస్తాన్ రెండుసార్లు దురాక్రమణ జరిపింది. కాశ్మీరులోని హిందువులు, మహమ్మదీయులు సిక్కులు, క్రైస్తవులు- రాష్ట్ర ప్రజలు యావన్మంది సమైక్యమై పాక్ దుండగులను ప్రతిఘటించారు. కాశ్మీర్ ప్రజలు పాక్ దురాక్రమణను తిప్పికొట్టడంలో భారత సైనికులకు ఎన్నో విధాల మద్దతు ఇచ్చారు.

కాశ్మీర్ ను కబళించడానికి పాకిస్తాన్ మొదటి నుంచి ఎన్నిరకాల ఎత్తులు వేసిందో పాకిస్తాన్ దుష్టసన్నాహాలన్నీ ఎలా విఫలమయ్యాయో ఇందులో వివరించడం జరిగింది.

## కర్నూలు జిల్లా రోడ్డు రవాణా జాతీయ కరణ

హైదరాబాద్, డిసెంబర్ 31

ఆంధ్రప్రదేశ్ బస్సు ప్రయాణీకుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ముత్తేవి శ్రీ రంగాచార్యులు ఇలా వ్రాస్తున్నారు.

"ఆర్. టి. సి. వారు కర్నూలు జిల్లాలోని కొన్ని రూట్లు జాతీయం చేసినది విమ్మట కోస్తా ఉత్తరువుల ననుసరించి విరమించారు. మరల జాతీయ కార్యక్రమం చేపట్టదలచి ఇటీవల గెజెటులో ప్రకటించి ప్రజల అభిప్రాయం కోరారు. అనేక సంఘాలు బస్సు యజమానుల తమ అభిప్రాయాలు విమ్మట విచారణకు ప్రభుత్వంవారు దాన్ని నిర్ణయించింది. ఈ నెల 27 వ తేదీతో ఇంత వరకు రెండు నాయిదాలు చేసినారు 27 తేదీ కూడా వాయిదా పడింది ప్రతి వాయిదాకు సాక్ష్యం ఇచ్చేవారు విపరీత వ్యయ ప్రయాసకులై హైదరాబాద్ వచ్చి వెళ్ళవలసి వస్తుంది కర్నూలు జిల్లాకు సంబంధించిన విషయమగుటచే ఈ మాట కర్నూలులో నేవిచారణ సాగించుటకును, వెంటనే వాయిదావేయక కనీసం మార్చి వరకు సైము ఇవ్వగలందులకును కోరుచున్నాను"

## జాక్విలన్ కెన్నెడీ పునర్వివాహం చేసుకొనే సూచన

పారిస్, డిసెంబర్ 31 (రాయిటర్)

ఇక్కడి జ్యోతిష్కుల అభిప్రాయం ప్రకారం 1968 సంవత్సరంలో జాక్విలిన్ కెన్నెడీ తిరిగి వివాహం చేసుకోవచ్చు.

నూతన సంవత్సరంలో ప్రమాదాలు జరుగబోయే పరిస్థితులను సూచిస్తూ వారు, అమెరికా అధ్యక్షుడు 1968 లో వ్యాధిగ్రస్తుడు కావటానికి అవకాశముందన్నారు. ఎలిజబెత్ రాణి కూడా ఏప్రిల్, మే నెలల్లో అస్వస్థతలు కావచ్చునని జ్యోతిష్కులు అన్నారు.

## ఈ నెల 9 వ తేదీన ఖమ్మంలో జిల్లా పౌర హక్క

ఆంధ్రభూమి వివిధ వార్షికోత్సవ సంచిక

ఆదివారం 2-1-1966

# కథాగాన ప్రకాశిక

## (16)

### పాండురంగ ఉత్సవములు

కూర్మదాసుగారుపాండురంగభక్తులు. కాళ్లు లేకపోవుటచే రెండు కొయ్య చక్రములు రెండు చేతులలో పట్టుకొని బాటలో కలనొత్తుచు చేతులే కాళ్లుగా చరించుచుండువారు. వీరు నారాయణ తీర్థ తరంగములు పాడుటయందు ఆగి తీరినవారు. ఎవరైన భజనము చేయు నపుడు వీరు వచ్చిచేరి ఆ భజన ఆవి శాఖములు వీరిచ్చి విమ్మట వారినను సరించి భజన చేయవలసిందే! పాండురంగోత్సవములు చేయవలెనని వీరికి దీక్ష. వారి సంకల్పము ఎచట చేయవలెనని యందునో అచటికి పోయి ఆ యూరి వెలుపల పొలములో ఒక చిన్న తాటి యాకుల పాకవేసి అచట దీపమును పెట్టిదీక్షగైకొని ఆగ్రామములో తరంగ గానముచేసి ఆ గ్రామవాసులను మెప్పించి తొలుత వారి సహాయముతో తాటియాకుల పాకలు వేయించుచుండుటయు ఉత్సవారంభమునకుఒకముహూర్తము నిర్ణయించుటయు జరిగెడిది. ఈ పాకలు చూచివచ్చుపోవు జనులు ఆయా ప్రాంతములలో అచట పాండురంగోత్సవములు జరుగునట!" అనుచుప్రచారము చేయుచుండువారు. "ఈ బ్రాహ్మణుడు చేత కానియైన లేనివాడు ఈ యుత్సవములెట్లు చేయు"నని అందరు సంశయముతో మునిగితేలుచుండగా సరిగా ఆ ముహూర్తము సెట్టనకొలన వారికి కథాగానముతోఉత్సవము ఆరంభమయ్యెడిది. కథాగానమును వినవచ్చిన వారిలో ఒకరు ఆ రోజున భోజనములకు వ్యయమును భరించుచుండెడి వారు. మరల ఆ రాత్రి కథాగానము అదివినుటకు మరలజనము చేరుట జరిగెడిది. రెండవరోజునకువచ్చిన వారు నలుగురైదుగురు కథాగానమును విని తమలో "లేవట ఇంకను కథాగానములు జరుగును భక్తులు అధికముగ వచ్చెదరు. నేటి వ్యయము మన వంతు వేసికొందము! రేపట మనవళము కాదు! ఇంతటి మహోత్సవమున ఈ మాత్రమైనను పుణ్యకార్యమున పాల్గొందము" అనుకొనుచు ప్రశంసనీయముగ విందు చేయుట జరిగెడిది. కథాగానములకు తెలిపిలేదు. వచ్చు జనులకు అంతు లేదు. ఇట్లు రెండురోజులు గడచిన దే తడవుగా మూడవ రోజునకు రెండువేల మంది హాలవరోజున నాలుగు వేలమంది. ఇట్లు ఆరవదినమునకు కనీసము పది వేల మంది చివరదినమున పండుటయు వడ్డించుటయు తప్ప ఇంకొక పనిలేదు. ఇరువది వేలమందియైనను అన్ని వర్ణముల వారు లోకులు సుందరసి ఆయుత్సవములను చూచినవారు తెలిసి యుందురుఒక సంవత్సరము గుంటూరులో అరండల్ పేటకు ఉత్తరమున మెలకపై ఈ యుత్సవము జరిగినప్పుడు బల్లా సర్వాధికారి వచ్చిచూచి "మేము ఆంగ్లేయులము ఈ జనులందరితో కలిసి కూర్చొని భోజనము చేయవలెనని కోరికకల్గినది! రావచ్చునా?" అని దాసుగారిని వర్తమానమంపిరి. దాసుగారు ఆంగీకరించిరి. ఆయాంగ్లేయులు గడకుటుంబముగా వచ్చి ఆశ్చర్యము చెందుచు కూచుని వేయి రూపాయలు విరాళముగా నొసగి నమస్కరించి వెళ్ళిరి. ఆయుత్సవములలో కథాగాయకులకు పాంతోపికములు అన్న దానమునకు వ్యయముకాగా ఎంత మిగిలినదో అంతయు నిచ్చి సంతోషపరచెడువారు. మిగలనిచో వారు సత్కరించలేదని కథాగాయకులు అనుకొనెడువారు కారు. వారిది నిస్వార్థసేవయని కళోపాసకులకు అందరకును తెలియును. ఎన్ని అతల మందిపట్లుకూర్మదాసుగారు అన్న దానమును చేసిరో చెప్పశక్యముకాదు! చివరదినములో చీరాలలో పాండురంగ స్వామి ఆలయమును నిర్మించి ధూప దీప నైవేద్యములకు తగినపీలు కల్పించి అచటనే సమాధి పడించిరి.

మంగళగిరిలో పాలాంబగారు నిరంతరముగ నెయ్యిరెవుడు అన్నము వడ్డించను "లేదు అనుమాటయే లే"దన్నట్లు అన్న దానము జరపుచు తెలియనివారు కూడలేరు. ఆమెకు సంతోషాన్నమును తెచ్చుచుండెడిది

శ్రీశైలమునకు ఈ ప్రాంతము వారు వెళ్ళగోరినచో పెద్దిపాలెం స్టేషనులో దిగి గంపలగూడెంమీదుగా శాలిదారిని అడవులలో పోవుచుండెడు వారు మార్గమధ్యములో అన్నత్రములు వీర్పాటుచేసి అచట పాంథులకు అన్నపానములిచ్చి పంపుచుండువారు. ఈ కలాపములలో పాల్గొనువారు సత్రములలో భజనములు కథాగానములు జరుగుచుండెడివి. ఆడవితో మునగాలపల్లెయనుచోట పాలాంబగారి అన్న సత్రము సైభవోపేతముగ జరుగుచుండెడిది. శ్రీరామనవమికి అన్నివైపుల నుండియు రెండెడ్ల బళ్ళపై సెక్కియ కాలినడకలతో వేనకు వేలు భక్తిశ్రద్ధ సుతో వచ్చువారు. శ్రీరామనవమి గడువుదినమగా నాలుగవనాటి రాత్రికి మేము కాలినడకలతో మునగాలపల్లె చేరుకొంటిమి మాతోకాలినడక సాగించి వచ్చినవారు అయిదువందలమందియు, బండ్లపై వేయిమందియు ఆమకామునకు చేరిరి. పూర్వకన్న ముందు చేరినవారును, చేరబోవువారు మరికొన్ని వేలమంది యుందురు. నూటికి యెనుబదిపాళు స్వయముగా వంటలు చేసికొని భుజించువారు మేము సత్రమున చేరునప్పటికి నాలుగు వందలమంది భుజించుచుండిరి. మేము పదునైదుగురుము ఒక పెట్టుగా బయలుదేరితిమి. ఆ రాత్రి మేమంద

"కథాగాన కళాప్రపూర్ణ"
"పండిత హరిదాస హంస"

**పాతూరి మధుసూదన రావు**

అము ఆ సత్రములో పడ్డనము చేయుటకు నడుచుకొంటిమి. పడ్డనము జరిగి లోజనములైనవి. బారందఅకు నీరు కావలసివచ్చినది. మరల వంటలు చేయుటకు నీరు బిందెలో దిగినవారికి నీరు రాబోవువారు స్నాన పానములొనర్చుటకునీరు! మేమును గుండిగలుతీసికొని కొండజాలిచేరి బోర్కొనలు వేయగా అడుగుచప్పుడు తగిలినది. నీరు లేదు. చెలులు కేరబట్టుకొని జనసమూహములు నీరే మహాప్రసాదముగా వేచియుండిరి! మేము పాలాంబగారిపద్దకు వెళ్ళి "అమ్మా బావిలో నీరులేదు. ఏమిలాగిపోయినవి. బోర్లలు చేతులుకడుగుకొనలేదు" అని చెప్పితిమి! ఆ మెయుఅది నిద్రయోధ్యాన నిష్ఠయో గాని కినులు నలుపుకొనుచు లేచి "ఏమిటిరా! లేదు, లేదను మాటే మీకొకటి తెలుసు. ఉన్నమాట తెలియదు, ఎన్నాళ్ళుచూచినా ఒకటేపాట! తిమకు రండి ఇంత కర్పూరము, కొబ్బరికాయ అన్నది. వెంటనే తెచ్చిన కర్పూరమును ఒక పళ్ళెరములో పెట్టుకుని బావివద్దకు వచ్చినది కొబ్బరికాయకొట్టి ఆ నీళ్ళు ఆ బావిలో పోసినది. కర్పూరము వెలిగి చిందిన "జయహారసింహా జయహారసిం హా! జయమంగళాద్రి లక్ష్మి నారసింహా!" అంటూ మా అందఱచే ఆ నామగానం చేయించినది పది నైదు నిమిషములకాలము జరిగినది." బొక్కెన వేయండి! అన వాడుకోండి నీరుకావలసినదీరు" అన్నది. నాలుగు జనములలోకు నీరు బావిలో నిండియున్నది. అందరకు ఆశ్చర్యముకలిగినది. త్వరగాబోజనములు కానియండి! మళ్ళీ వారికిదఉంది! వినండి! అన్నది భోజనములు కానాక ఆ రాత్రి రంగావఝులసుబ్బయ్యగారుకథా గానం (ప్రహ్లాదచరిత్ర) చేశారు! ఇది మేము కన్నులార చూచి విషయం మరునాడు భద్రాచలము చేరుకున్నాము! అచట అన్నసత్రములో కథాగానములుజరుగుచుండెడివి! డొక్కా సీతమ్మగారి వంటి అన్నదాత్రి ప్రపంచమున మరియొకరు లేరనవచ్చును!

మరొక మరువరానియజ్ఞము దోసకాయయజ్ఞము పేరున సుబ్బదాసుగారు ఆరోజుల్లో చేయుట మేమెరుగుదుము. సుబ్బదాసుగారు ఈ యజ్ఞమును సంకల్పించి దోసపిత్తులు నిర్ణీత ప్రదేశమున జల్లి హరి సంకీర్తనములు కథాగానములును ప్రతిదినము ఆ విత్తులు మొలిచి తీపపాకికాయగాచి పండు పండేవరకు మూడుమాసములుచేసిరి. అసంఖ్యాకులైన జనులు అన్నిరోజులూ వచ్చుచు ఆ దోసచెట్టును చూచువారు! అంతవరకు అన్నదానము జరుగుచుండెడిది! చివరరోజున అన్నదానయజ్ఞమునకు పూర్ణాహుతి! ధూళిపూడి గ్రామము (రేపల్లె తాలూకా)లో శ్రీ వరు సదానంద పరబ్రహ్మమూర్తిగారు శ్రీరామోత్సవములను చేయుచుండువారు! ప్రతిదినము రామాయణ సీతాపతి గారు కథాగానముచేయుచు మొదటి రోజున శ్రీరామజననము, రెండవ రోజున సీతాకల్యాణము. మూడవరోజున చిత్రకూట ప్రవేశము. నాల్గవనాడు మునిసంక్రమణము. అయిదవనాడు అంజనేయాదికపులు సీతాన్వేషణము. ఆరవ నాడు రావణ సంహారము, ఏడవనాడు పట్టాభిషేకము అనునవి క్రియాపూర్వకముగ జరుపుచుండెడివారు! గ్రామస్థులందరును అచట భోజనములుచేయుటయు. కార్యక్రమములో పాల్గొనువారు సంతోషపడుచుండెడివారు. ఆ రోజుల్లో ఈ ఉత్సవములలో మూడవరోజున గ్రామ మధ్యప్రదేశమునందుకూడలిలో నున్న పెద్దవేపచెట్టుక్రింద చిత్రకూటము తాటియాకులతో ఒక పాకవేసియుంచి అచట శ్రీరామ భరత లక్ష్మణ సీతాదేవుల కథాగానము జరిగెడిది! శ్రీరామపాదుకలను అచట తీసికొని భజనలు చేయుచు గృహము వద్దచేరి పాదుకాపట్టాభిషేకమును చేయుట ఇట్లేవాలవనాడు గ్రామమున నాలుగువీధులలో చిన్న ఆకుల పాకలువేసి అచట అత్రి శరభంగముని దర్శనములను, మరియొక పందిటిలో రావణుడు సీత నపహరించుట, మరియొక పందిరిలో అగస్త్యదర్శనము. మరియొకచోట రామసుగ్రీవమైత్రి హనుమత్సామి చేయుచుటయు, ఒక చోటున డి మరియొకచోట కేగునపుడు భజనచేయుచు జనులందరును పాల్గొనుటయిట్లు దృశ్యమానముగా కథాగానము చేయుటయు సర్వజనసమక్షమున ప్రశస్తానందకరముగా జరిగి సప్తమ దినమున సామ్రాజ్య పట్టాభిషేకము వైభవోపేతముగా సుందరమైనది!

ఈ గ్రామమునందే మరియొకచోట కుందుర్తి రామమూర్తిగారు అయిదు రోజులు కథాగానము చేయుచుండువారు.

నీలావతిగారును, కుందుర్తి రామమూర్తిగారును గొప్ప సంగీత విద్వాంసులు అగుటచే కథాగాన నిర్వహణము నందు తమ తమ సమర్థతను ప్రదర్శించుచు ప్రజారంజన మొనర్చుచుండెడివారు!

ఇట్లు అనేక ప్రదేశములలో అనేక కథాగానములు జరిగిన సత్ఫలమే ఒక చోట చేరు రూపము దాల్చినట్లుగా గుంటూరులో శ్రీరామనామ క్షేత్రము వెలసినది! ఇచట మాఘ మాసములో ప్రతి సంవత్సరము ఉత్సవములు జరుగుచు కథాగానము ద్వారా భక్తి ప్రచారము నిర్వరామముగా జరుగుచున్నది ఈ సంస్థకు ఇతర రాష్ట్రములనుండియు ప్రభుదత్త బ్రహ్మచారి వంటి మహాభక్తి ప్రతులు వచ్చి బాల్గొందురు! ప్రస్తుత కార్యక్రమ నిర్వాహకులు శ్రీ రాగం ఆంజనేయులుగారు భక్తి ప్రచార విషయమున బహుముఖ ప్రజ్ఞావంతులు! శ్రీరామానామ క్షేత్రమును చూడని ఆంధ్రులు తారసిరియే చెప్ప వచ్చును!

పుట్టపర్తిశాంతి నిలయములో దేవీ నవరాత్రులలో అన్నదినోత్సవములలో (నవంబరు 22 తేదీ నుండి) శివరాత్రి మహోత్సవములలో భగవాన్ సత్యసాయిబాబా అధ్యక్షత్వమున కథాగానము లకు ప్రాముఖ్యము కలదు!

ఈవిధముగానిరువతి, అన్నవరము విజయవాడవంటి అనేక దేవక్షేత్రములలోను, పల్లెపట్టులయందును, పట్టణములందును, శ్రీరామనవమి, శ్రీకృష్ణజయంతి, గణపతిపూజ, దేవీనవరాత్రులు శివరాత్రి మొదలగు మహోత్సవములు కథాగాన ప్రధానముగ ఇప్పటికిని జరుగుచు భీమవరము మొదలగు గ్రామములలో త్యాగరాజ, నారాయణ దాసాదులనేక కళోపాసకస్మారకోత్సవములు నెలవుచు, తాడేపల్లిగూడెము శివాలయ పాలక సంఘము సంస్కృతి కళాక్షేత్రమువంటి సంఘము లెన్నిటి ఆంధ్రదేశము తల్లికి భక్తనీరాజనము లొసగుచు విఖ్యాతి చేకూర్చుచున్నారు.

గ్రంథ జాబాళ్ళదృష్టిచే ఇందులో వ్రాయబడినవి అసంఖ్యాకముగాఉత్సవ కార్యక్రమములు, కథాగాన సభలున్నట్టు పాఠకులు గ్రహింతురుగాక!

**కొందరు ప్రసిద్ధ గాయకుల తరులు**

ఈ కళాశాఖారంభమున వారి మార్గములు ఈతరము వారికి అనుసరణీయములైనవి. మద్రాసు నుండి బాడిశాణ్ణులలో సంగీతము ప్రధానముగ నుండి త్యాగరాజ కృతులను దీక్షిత కృతులు మొదలగు గేయములను గానము చేయుట ఆచారము. భావాను కూలముగా అంగికము వాచికము ముఖ్యముగానుండి వృత్తముగానుండి నృత్తము కూడ శ్రోతృ ప్రియముగా నుండవలెననుట ఆంధ్రదేశమున ఆచారమైనది! ఈవిధానము ముఖ్యముగా అజ్ఞాతాదిభట్ట నారాయణ దాసుగారు, బాలాజీ దాసు, ఎరుకయ్యదాసు, బోగలింగదాసు మొదలగు ఆనాటి పెద్దలద్వారా ఆంధ్రదేశమునందు ప్రాచుర్యమగుచు క్రమముగా కాలమునకు తగిన కొలదియు కళోపదర్శనములో 'శ్రోతృ జనప్రియము' అను పేరుతో నిలువలు పలువలు సాగినవి! కథా గాయకులు తమ తమ శక్తిననుసరించి కళను ఉపాసించి ప్రదర్శించుటయే కళయొక్క రూపవైవిధ్యమునకు కారణమగును! రాను రాను శ్రోతల యొక్క విజ్ఞానమును

(మిగతా 4వ పేజీలో)

# ముల్క్ రాజ్ ఆనంద్

ప్రఖ్యాత భారతీయ నవలాకారులు అంతర్జాతీయశాంతిపరిషత్ హితమయిన శ్రీ ముల్క్ రాజ్ ఆనంద్, ఈ నెల తమ 60 వ జన్మదినోత్సవాన్ని జరుపుకున్నారు. ఎల్లప్పుడూ ఆనందంగానూ, పరిపూర్ణంగానూ వుండే ఈయనకు అప్పుడే 60 ఏళ్లు నిండాయంటే నమ్మశక్యంగా వుండదు.

శ్రీ ముల్క్ రాజ్ ఆనంద్ 1905 డిసెంబర్ 12 వ తేదీన ఒక సైనిక కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి లాల్ చంద్ ఆనంద్ సైన్యంలో పనిచేశారు. 8 ఏళ్ల తరువాత ముల్క్ రాజ్ ఆనంద్ నవలా రచయితగా గుర్తింపబడ్డారు. ఆయన రచించిన మొదటి నవల "అస్పృశ్యుడు" ప్రపంచఖ్యాతి సంపాదించింది.

ప్రజలతో సన్నిహితసంబంధం కలిగిన భారతీయ అభ్యుదయ రచయితల ప్రతినిధిగా ముల్క్ రాజ్ ఆనంద్‌ను సోవియట్ ప్రజలు ఎరుగుదురు. ముల్క్ రాజ్ నవలల్లోని పాత్రలు సౌఖ్యంకోసం ఉన్నత ఆశయాలకోసం, ఉజ్వల భవిష్యత్తుకోసం అన్వేషించే సామాన్య భారతీయులు. వారు మనకు ప్రియతములు.

19 వ శతాబ్దపు, 20 వ శతాబ్దపు ఆరంభశాలపు ఉత్తమ నవలకారులైన రవీంద్రనాథ్ టాగోర్, శరత్ చటర్జీ, ప్రేమ్‌చంద్, మొదలైన వారిలోవున్న వాస్తవిక రచనా సంప్రదాయాన్ని ఆనంద్ అనుసరించారు. వారి సంప్రదాయాలతో సూతన వాస్తవికరచనా పద్ధతులను మేళవించారు. అయినప్పటికి కూడా సోవియట్ సాహిత్య ప్రభావం, ప్రత్యేకించి గోర్కీ రచనల ప్రభావం, ఆయన మీద ఎక్కువగానుంది. రచనల మహోధరచయిత గోర్కీ సృష్టించిన పాత్రలు మా మనసులో శాశ్వతంగా నిలిచిపోయాయి అని శ్రీ ఆనంద్ ఒకసారి అన్నారు. గోర్కీ లాగనే ఆనంద్ సాంస్కృతిక విలువలను, సాహిత్య సంపదలను సృష్టించే మానవుని కీర్తించారు. ఆనంద్ రచనలలో పరికూర్పున ఒక సంపుటికి ఉపోద్ఘాతం రాస్తూ ప్రఖ్యాత సోవియట్ రచయిత అయిన నికొలాయ్ తిఖొనోవ్ ఇలా రాశారు: "నేటి జీవిత పరిణామాల పట్ల ఆనంద్ నవలల్లోనూ, కథలలోనూ కనబడే ప్రత్యేక దృక్పథం, జాగృతమైన విప్లవ చైతన్యం యొక్క, తన ప్రజల జీవితాన్ని గురించి నిజాయితీతోనూ, పరిపూర్ణతతోనూ చేసే ఆలోచన యొక్క సమ్మేళనమే."

ఆయనతొలినవలలైన "అస్పృశ్యుడు" (1936) "కూలీ" (1936) అనే నవలలోనూ, ఆ తరువాత రచించిన నవలల్లోనూ కూడా, తమ దేశపు సాంఘిక రాజకీయ జీవితంలో, జరుగుతూన్న ముఖ్య పరిణామాలను చిత్రించారు. వలస పీడననూ, ఫ్యూడల్ విధానపు అవశేషాలనూ, సామ్రాజ్యవాద విధానాన్ని వ్యతిరేకించడమనే నిమర్శనాయుత దృక్పథాన్ని కొనసాగిస్తూ రచయిత, తమ మాతృదేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన లాలా సింగ్ లాంటి దేశభక్తులను, మర్యాదీ పెర్వానీలాంటి కవులనూ సృష్టించారు ("పిరాని మరణం") "దేగలు, పావురాలు" అనే కథలో భారతీయ నానిక్ జైన ఘులామీముస్తాఫాఖలా అంటాడు: "వీధిలో ఒక మనిషి మరొక మనిషిని చంపితే వాడు ఖూనీకోరు. న్యాయస్థానంలో వానిని విచారించి, ఉరితీసి విరిస్తారు. ఒక ప్రభుత్వం, మరొక ప్రభుత్వం మీద యుద్ధంచేసి అవాన్ని చంపితే దాని నెవరూ కోర్టుకు ఎక్కించి విచారణ జరపరు."

శాంతిని బలపర్చాలని ఈ నవలకారుడు అనేకవ్యాసాలలోనూ, ఉపన్యాసాలలోనూ, విజ్ఞప్తి చేశారు. పూర్తి వ్యతిరేకించి యుద్ధ భారాన్ని ఎక్కువగా మోసిన సోవియట్ ప్రజలకని జాతీయ అమ్మవుతాయి. ఒకసారి "కాస్మోపాలిటిక్ పత్రిక ద్వారా తమదేశ ప్రజలు విజ్ఞప్తి చేస్తూ, మనిషి జీవించడానికి ఎంత అవసరమో శాంతి కూడా అంత అవసరం అని చెప్పారు.

ఆనంద్, సోవియట్ దేశానికి మైన మిత్రులని సోవియట్ ప్రజలకు

(మిగతా 8వ పేజీలో)

# అర్థం చేసుకోవు

కథానిక

**పులిపాక రాజేశ్వరి**

ర్థువుగానిలే నాకు నిద్ద రొస్తోంది ముందు అన్నం పెట్టు" కళ్ళు మూసుకుంటూ ఆన్నాడు రామం.

వంటిలు నిద్ది అన్ని పన్లూ చేసి వచ్చే సరికి రామం గాఢంగానిద్రపోతున్నాడు. ఎంత సేపైనా నిద్ర పట్టలేదు సుజాతకి. ఎన్నో ఎళ్ళకు కనపడుతున్న హేమని కలుసుకుని మాట్లాడటం అంతా ఊహించుకుంటూ పడుకొంది. తన పెళ్ళికి హేమ రాలేదు. వి. [illegible]

"సుజా, సుజా" దబ దబా తలుపు బాదాడు రామం.

ఒక్క పరుగులో వెళ్ళి తలుపుతీసి ది సుజాత.

"సుజా ఇదో నీకు ఉత్తరం వచ్చింది చూసుకో" జేబులోంచి కవరుతీసి చేతి కిచ్చి దొడ్లోకి వెళ్ళాడు రామం.

అటూ, ఇటూ తిప్పి చూసింది. హేమ రాసింది. దాని దస్తూరి యే ఇది. ఉపారుగా చించింది.

"ఎవరు వ్రాశారేమిటి" కాళ్లు కడుక్కుని తుడుచుకుంటూ అన్నాడు రామం.

"మా హేమ వ్రాసింది లెండి" ఉత్తరంలోంచి దృష్టి తిప్పకుండా ఉక్కిరి బిక్కిరిగా చదువుకుంటున్న సుజాత ముఖంలోని భావాలను గుర్తిస్తూ కూర్చున్నాడు రామం. ఆనంద వీచికలు క్రమక్రమంగా ఆక్రమించుకుంటున్నాయి.

"రేపు అది మన ఊరికి వస్తుందిట" కవరు మడిచేస్తూ అంది హుషారుగా.

ఎవరూ?

"అబ్బ ఎవరేమిటండి హేమానే. వాళ్ళ బాబాయి గారింటికి వెళ్తోందిట. దారిలో నేరక దాని ఇక్కడికి వస్తున్నానని వ్రాసింది. రేపు తప్పకుండా స్టేషన్‌కి వెళ్ళాలి."

"స్టేషన్‌కి వచ్చింది ఇంటికి రాకుండా వెళ్ళిపోవడం ఏమిటి? అయినా వెళ్ళా ఒకటే రెండుపార్టు తను పుట్టింటికి [illegible] వెళ్ళిపోయింది. ఎన్ని ఉత్తరాలు వ్రాసినా "రావడానికి వీల్లేదే సుజా! నే కొక్కడున్నా నామనో నేత్రంలో నీ పెళ్ళంలా చూస్తూ ఉంటాను లే"అంటూ వ్రాసింది. వాళ్ళమ్మా వాళ్ళు కూడా ఎక్కడో వాళ్ళ చుట్టాలమ్మాయి పెళ్ళి ఉందంటూ వెళ్ళిపోయారు. ఎంత మంది వచ్చినా దాని లోటు తీర్చ లేనిదే. తరువాత తను వచ్చేసింది. ఎక్కడున్నా ఉత్తరాలు మాత్రం వస్తూనే వున్నాయి. తన పెళ్ళికి మరీ మరీ రమ్మని ఉత్తరాలు వ్రాసింది. రామానికి ఆ రోజు విపరీతంగా జ్వరం వచ్చేసింది. "నేను నీ పెళ్ళికి రాలేదు కదా అని నువ్వు కూడా మానేసినట్లు న్నావు. నీవు రానందుకు చాలా విచారంగా ఉంది. వస్తానని ఎంతో ఎదురుచూశాను" అంటూ నిష్ఠూరంగా వ్రాసింది. అయినా పైఫాయిడ్ జ్వరంతో బాధపడుతున్న రామాన్ని వదలిపోదల్చుకోలేదు. "హేమ భర్త ఏదో చదువుకుంటున్నాట్ట ఇంకా అవలేదు. అప్పటివరకూ ఉద్యోగం చేస్తుందిట" అంటూ వ్రాసింది అమ్మ. ఉత్తరాలు తప్పితే చూడ్డంలేదు. [illegible] తను పుట్టింటికి [illegible] కూడా నిద్ర వస్తోంది వెళ్తాను గతిలో వెళ్ళి తలుపేసుకుంటుంది హేమ.

హేమ పేషభాషలు చూస్తుంటే అర్థం మేసింది. సుజాతకి చాలా మారిపోయింది అనుకొంది. ఇదివరకు సామాన్యంగా ఉండే హేమ కాలేజీకి, వెళ్ళిరాగానే ఎంత మారిపోయింది. దానిపొడుగాటి పెంట్లు కలు పరదాలు అయిపోయాయి. సైలాస్, చెర్లిన్ చీరలు తప్పితే ఫ్రాక్కటికూడ ఉన్నదిలేదు. పెద్దు బదలు, పిగదువ్వుడు, ఉండీ లేనట్టుండే బొట్టు, లిప్‌స్టిక్, చెవులకు రింగులు. బోసిమెడా వెగటు అనిపించినా [illegible] హోయి అనిపించింది సుజాతకి. పెళ్ళికాని దానికి మల్లే మంగళసూత్రాలన్నీ జాకెట్ లో దాచేసే అంత అవసరమేమిటో అర్థం కాలేదు. హేమ స్లీవ్‌లెస్ జాకెట్ సుజాత మస్తిష్కంలో చిత్రంగా మెరిసింది. పెళ్ళైనటనే తన స్థితి గుర్తుకు వచ్చిందిసుజాతకి. ఎంతన్నే హితురాలైనా మొట్టమొదటి సారిగాతన్ను జనించింది. తనకు లేందేదో హేమకి ఉన్నట్టుగా పిలవసాగింది. తనకి ఏ రెండో నైలు చీరలున్నాయో పెళ్ళికి కూడా వాయిల్ చీరలుపెట్టుకుని రామం అక్క మ్మాయి చెల్లెళ్ళ చీర కొనిపెట్టి ఎప్పుడో తప్పితే కట్టు ఉండికూడాఅసహనించలేక తనే అసహ్యించుకుంది సుజతనికి కృత్రిమాలంకరణలు అసహ్యం తన పెళ్ళిలో జరిగినట్టు అనగానే గుర్తుకు వచ్చింది. సుజాతకి.

పెళ్ళయింతరువాత ముని ద్రలకి వచ్చారు రామాళ్ళు. రెండవ రోజున ప్రోగ్రాం వేళారు అందరు ఆడపడి అనవడుచు పెట్టిన [illegible]

(మిగతా 4వ పేజీలో)

ఇప్పుడు శిరోవేదనపు సూచన కూడాలేదు!



బాధ అనేది మాకు ఒక సమస్య...చూడండి మేము మీకు ఏవిధంగా సహాయపడతామో!

పరిశోధన: 'ఆస్ప్రో' యొక్క పరిశోధనా సంస్థలోని ఒక పరిశోధన దానికి నేను దవదేశకుడను. బాధను అరికట్టేందానికి మంచి మంచి పద్ధతులను కనిపెట్టుట మా పని. ఈ విషయమును గురించి ఏకాగ్రతతో ప్రపంచమంతటా పరిశోధనలు జరుపుతున్న అగ్రగణ్యమైన పరిశోధన సంస్థలలో మేము ఒకరము. నొప్పిని నివారించుటకు నేడు ప్రాచీన మార్గము 'ఆస్ప్రో' పద్ధతులా అని మేము తెలుసుకొన్నాము. అందుచేతనే ప్రపంచమంతటా డాక్టర్లచేతను, అనుపత్రులలోను ఇది వాడబడుతోంది.

బాధ అంటే ఏమిటి? మెటాబాలిక్ ఉత్పత్తులు, దేహము వాటిని తీసుకొని పోగలిగే కంటే హెచ్చు వేగములో, స్నాయువులలో కూడుకొని చేరి పోవడం వల్ల మడుగుపడిన నొప్పి కలుగుతుంది. దానితో నరములకు ఒత్తిడి కలిగి బాధ కలుగుతుంది.

'ఆస్ప్రో' ఎలా పనిచేస్తుంది: 'ఆస్ప్రో' దేహములో వెంటనే యిమిడి, నొప్పిని, నరముల మీద వత్తిడిని తగ్గించి నొప్పిని చెడలగొడుతుంది.

'ఆస్ప్రో'ను ఈ వ్యాధులకు వాడండి: నొప్పి • జలుబొప్పి • ఒంటినొప్పి • పంటినొప్పి • కీళ్లనొప్పి • జ్వరముతో కూడిన జలుబు • పూ • కీళ్ల నొప్పులతో గూడిన జ్వరము.

మోతాదు: పెద్దవారికి: రెండు బిళ్లలు. అవసరమైతే తిరిగి వేసుకొనండి. పిల్లలకు: ఒక బిళ్ల చొప్పు డాక్టరు సలహా ప్రకారము వాడండి.

'ఆస్ప్రో' నొప్పిని వెడలగొడుతుంది!

A.G. 10.66 TBL. 3

# కథాగానప్రకాశిక

(శివ పేజీ తరువాయి)

ఒట్టి వస్తు యొక్క సామర్థ్యము నిర్ణయింపబడుటచేత విద్వాంసుల యొక్క నిర్ణయములు చూడముగా నుండుటయు, కళోపాసన యొక్క మూలసూత్రములు కళోపాసకులకి అలక్ష్యములయ్యెడు. అందువలన అసంస్కృత ప్రజాపయోగలగు వక్తలు శ్రోతలు కూడ తాము చెప్పినదే కథ తమలని మెప్పించువాడే కథకుడను సంతవరకు భావించుట జరిగి కళాశరీరమునకు చీడబట్టినదిగ అట్టు నాటకములు మొదలైనవియు నియమములు నుండుచు కళ్ళకు పోచ్చాళ సంబాదము కోరి చేయుచు అధ్వానయకర సత్యమార్గాలాభాన్ని దాటుచు పాలు చేయుచున్నవనుట సందేహము లేదు. అటువంటి విధానముతోనిబట్టి చేయుచునుండు కథాపద్ధతులు అటుల శ్రేష్ఠాలుగు పారంపర్యమార్పు చేయుటయే విద్వాంసులకు ధర్మమైనది. "లోకము చెడినమా పాడు పడినమా మాకనవసరము. మాకు కావలసినది ధనలాభము" అనునట్టి నిర్ణయములు కూడ కళాకారులు చేయుట కలిధర్మములో నొకటిగ విజ్ఞులు భావించుచున్నారు. ఏదియెట్లైనను సత్యమును స్థిరంచుటయైన అరుగులో అది సత్పురుష లక్షణమే యగును. కళయొక్క అభివృద్ధిక్రమము తెలిసినట్లో అక్రమమేదియో అర్థంగుట అదియే తెలియవచ్చును. సత్యము. నూతన మార్గములతో శ్రోతలకు అంటింపవచ్చును గాని శ్రోతలను ఆకర్షించవచ్చునని అక్రమ మార్గమవలంబించుట నీతి కాదు. సత్య కళాకారులకు నిర్దయుండదు. క్రమ విజ్ఞానము లోఅన్నై కొందరు ఉత్తమ కళోపాసకుల యనుభవములను తెలిసికొనుటయు అవశ్యకము. వారి నిర్వహణము కథాగాన విషయమున వెట్టునట్లే! యనుచో

ఆదిభట్ట నారాయణదాసుగారు

వీరు తమ యెరుపడి నాళ్లు సంవత్సరాల వయస్సు వచ్చినంత వరకును మొనర్చిరి. బలము కలిగిన పద్దులు క్రమము ప్రతముగా అవుపట్టి పెరుగుతూనే బలవద్ధ కాపోసాధుడు చుపాలు శంఖువుల్ట నిన్ను కథాగానమును చేయుటకు ఉ గంటలు ముదుగా వేడినీటితో స్నానము చేసినంతనే వారి అన్న పేర్నగారు దానుగారి శరీర మంచి గంధము మైపూత పూయుదురు. ఆభరణము లెవుపును శరీరమున వేడెవి. శుభ్రవస్త్రములు ధరించి గాన వేదిక వద్దకు సరిగా వేళకు వారు పూలదండ పట్టెడు పాడుపాడైనది తామే తెచ్చుకొని బయలుదేరు. వీరికథలు సామాన్య సభలలో జరుగు చుండెడివి. మంత్రియు నుండినట్లు ప్రజలందరు ఉండునట్లు అన్నగారు తంబురయు, లఘువీణ (ఫిడేలు), మృదంగము మొదలగు వాదకులు శ్రుతులుచేసి సిద్ధముగ నున్నంత వరకు వచ్చువారు. ఆ తరువాతనే, తెలుగుత్తడబడవలెను. నిలువు విఘ్నేశ్వర ప్రార్థనము "భజింతు శ్రీరినిను" మొదలగునవి వారు రచించిన వాటిలో ఏదో యొకటి ప్రారంభించువారు. వారి గేయములు సమాక్షరములు కలిగి నృత్యమునకు అనుకూలముగ నుండెడివి. కథాగానము శ్రోతల్ మేగాక దృశ్యముగా కూడ నుండవలెనని, వారి సిద్ధాంతము. కనుకనే వాదగతుల సమసరించి వాయించు మృదంగ వాద్య విద్వాంసులనే సహకరించుటకు అంగీకరించువారు. చేవులకు ఝుడురాళ్ళు దిద్దులు, మెడలో బంగారు గొలుసుతో పెద్ద పతకము, ముంజేతులకు సింహతలాటములు సువర్ణ కంకణములు, జల్లని యజ్ఞోపవీతము, హెచ్చుతగ్గులుగ కుట్టిన పట్టు పీలేనట్లు కట్టుకొన్న తెల్లని ధోవతిపై నాభివద్ద నడుముచుట్టు త్రిప్పి ముందంచులు జారునట్లు దోపిన యుత్తరీయము. కాళ్ళకు చుట్టిన గజ్జల పట్టాపై కనబడు యెడమకాలి బంగరు గండపెండెరము, పెద్దబొజ్జ, బుఱ్ఱమీసములు ఒక చేతకంచుతాళములు కలిగి సుందర రూపముతో గానము నృత్యము చేయునప్పుడు, అందములన్నియు మూసలో కరిగి పోసినట్లుండువారు. విఘ్ననాయక ప్రార్థనానంతరము సభ పైపుప్పులు చల్లి సందర్భానుసారముగ నొక పద్యము చెప్పువారు. చెప్పదలచుకున్న విషయమును కథాగానమునకు అనుకూలముగ కల్పించి నిస్సంశయముగ చెప్పుచు మెప్పించువారు. కథానన్ని వేళములలో అప్పటి పరిస్థితుల ననుసరించి హాస్య ప్రకరణాదులు రసములు శ్రోతృ చిత్తములను కదలి చుచుండెడివి. వీరు ప్రసిద్ధి యిధార్థరామాయణము, రుక్మిణీ కళ్యాణము, మార్కండేయ, చపలపరిజాతము లేగు

సుందర కాండ (హనుమత్ప్రలాపము) వారు హనుమంతుని గానము చేయుచు రామ కరుణను అపారభవాంబుధి, లంఘించెను కపిపిరుడు అను గేయము యొక్క భావమును సమంజసమును పాడుచుండుచున్నటు చాతి ముదుకు విస్ఫారించి చేతులు దాటి ఎంతో ఒకకాలు పైనకు చాలిఅభినయించి చెడితిరు వారు నృత్యర్థించుచుచూపెడివి. అవిధముగా కథాగానమును నిర్వహించుట వారి మధ్యమ గానము చేయుచు పల్లవిపాడుతూ ముమ్మాటలు చేయుచు నృత్యము ఒక అవృత్తమునకు పిదప తురల పల్లవి యెత్తుకొనుచు మ నృత్యము చేయుచు నిర్వహించుట నిర్వహణలో నొకటాటలు నృత్తి పల్లవులలో గా పిల్లము కృతులు పునీతత్వము నిండుగా గోచరించుటకిపిరి యాకారములోనే యున్నది. గేయము లందలి భావము విశదపరచుటకును శిష్యులున్నట్లు తెలిసికొనుటకు ఎవరును మేము వాన్నా మని ముందుకురాలేదు. మాత్మస్వర్గమెవరైన నేర్చుకొనిస్పష్టించగలరా?

పాణ్యాం సీతారామ భాగవతులు

వీరు వెల్లూరు నివాసులు. సంగీత విద్వాంసులు, మిక్కిలి సాధుత్వము వీరియందు నివాసమేర్పరచుకొనినది. వీరు రామదాసు చరిత్ర ఎక్కువగా చెప్పుట ప్రజలు మిక్కిలి అపేక్షించువారు. సమర్థులైన వాద్యకారులు సహకృతినపుడగా తెల్లని వస్త్రములు ధరించి చివరగజ్జలు బిగించిన కాయ్య చిఱతలు చేదాల్చి కుమారుడు గానమున నవాక్కరంపగా నిలుకడ కలిగిన మధురగానముతో కథను నిర్వహించువారు. వీరికి కన్నాకటి కొంచెము మెల్లగానుండెడిది. వీరితో పాంచువారా లెవరైనను వారికి చూచి జాలిపెడువారు. వీరు రామదాసు చరిత్రము చెప్పగా విన్నవారే తమంతతామ అభ్యసించి కొందరు మరల రామదాసు చెప్పుటకు ఉపక్రమించిరి. కాని సర్వ పాత్ర మార్గము సీతారామభాగవతులవలె తరువాత వారికి లభింపలేదు. వీరి కథాగానమును వినుటకుముందు భజన కీర్తనల వలెవాడుబడు రామదాసు కీర్తనములు వీరి కథాగానములో తాత్కాలికముగ నాదనామ ప్రియారాగము ఆదితాళము మూడవకాలములో మూడుతురములు విడిచిన పల్లవిత్రిపి విలంబకాలములో పాడునప్పుడు అప్పటిసభలోనున్న శ్రోతలందరు కంటతడి పెట్టనివారును హాహాకారము చేయనివారుగలేరు. వీరి కథాగానమునకు కాలికడకతోదూరదూరము నుండియు వచ్చువారు. చెపల్లెలో జరిగిన సభలో అయిదువేలకు తరుగని జనులున్నను మరియొక శబ్దములేకుండ వినుట నేనును ఆసభలోనుండి తెలిసికొన్న విషయము. ఆరోజులలో దూరశ్రవణ యంత్రములు లేవు. అందరకు భాగవతులు కనబడునట్లు అమర్చిన బల్లలపై సమప్రదేశమున నిల్చి కథాగానము చేయునప్పుడు వారి చిత్తెబ్బలకును నృత్యమునకు అనుకూలముగను వీరు గంభీర ధ్వనితో గానము చేయుచుండెడివారు

# ఈవారం గ్రహఫలం

## 2-1-1966 నుండి 8-1-1966 వరకు

రచన : ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ, చిక్కడపల్లి మెయిన్ రోడ్, హైదరాబాద్-20

### మేషం

(అశ్వని, భరణి కృతిక 1)

ఈ వారం మీ ఆర్థిక విషయాలకు సంబంధించినంతవరకూ ఏ కొంతయినా అభివృద్ధి సూచింపబడవచ్చు ఏదో రీతిగా మీ కవసరమైనడబ్బు మీ చేతికి అందుతూనేఉంటుంది. కాని అధికమైన మొత్తాలతో ధన వ్యయం కూడా ఎదురు చూస్తూనేఉంటుంది. మీ వృత్తి వ్యాపారాలలో కొలది అభివృద్ధికరమైన మార్పులు సూచింప బడుతున్నాయి. వెంటనే మీరు ఆశించినంతటి ప్రయోజనం కలుగకపోయినా నిరాశచెందకు డా మీ కర్తవ్యాన్ని మీరు సరివెర్చు కుంటూ ఆత్మ స్థయిర్యముతో వ్యవహరించటం వల్ల ముందు ముందు మీ పరిస్థితులు చక్కబడగల సూచనలు కనబడుతున్నవు సాధ్యమైనంతవరకూ ఏ విషయంలోనూ తొందరపాటులేకుండా వ్యవహరించవలసినఅవసరం ఎంతయినా ఉంది. సమాజంలో ఉన్నత స్థాయిని సాధించుకున్న వ్యక్తులు మీకు తోడ్పడి మీ అభివృద్ధికి కార్యకులు కాగల సావకాశం ఉంది. ఈ వారంలో కోర్టుకు సంబంధించినవిషయాలలోనూ స్పెక్యులేషన్‌లోనూ ప్రత్యేకమైన విజయం సాధి చే సావకాశంలేదు. మీ కుటుంబవాతావరణం ఈ వారంలో మీకు కొంతయినా ప్రోత్సాహాన్నికలుగజేసేదిగా ఉంటునే మీ ంద చెప్పవచ్చు కుటుంబమందలి వ్యక్తులూ, మీ బంధు మిత్రులూ మీరు తలపెట్టిన కార్య కలాపాలలో మీకు చేయూత నీయగలరు వాతాంతంలో మీ కేవైనా శుభ వార్త లందగల సావకాశంఉంది.

### వృషభం

(కృత్తిక 2 3 4, రోహిణి మృగశిర 1,2)

ఈవారంలోని మధ్యభాగంమాత్రమే మీకు అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయగలుగుతుంది. మిగిలిన రోజులలో మీరెంత ప్రయత్నించిన మీరు కోరుకున్నంత అభివృద్ధి సాధించగల సావకాశంలేదు. ఎవ్వరితోనూ ఎట్టి పరిస్థితిలోనూ తగాదాలకు దిగకుండా మీరు జాగ్రత్తగా మెలగవలసిన అవసరం ఉంది. ఈ వారంలో మీ ఆర్థిక విషయాలు కూడా మీ కంతగా సంతృప్తి నీయతేకపోవచ్చు. మీరుఎదురుచూస్తున్న డబ్బు మీరు అనుకున్న సమయానికి మీ చేతికి అందకపోవటంవల్ల కొంత యిబ్బంది కిలికూడా గురికావలసిన అవసరంఏర్పడవచ్చు. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో ఎవో కొన్ని చిక్కు పరిస్థితులు ఎదురవుతూ మీ మనస్సును చికాకుపరచే సావకాశంఉంది. అయినా మీరు మీ నేర్పరితనంతో వాటినన్నింటినీ చక్కబరచుకొనగలుగుతారు. మీరీవారంలో నిర్విరామంగా కృషి చేయవలసిన అవసరం ఉండటంవల్ల మీ ఆరోగ్యంలో కొలది లోపం కలుగగల సూచనలు కనబడుతున్నాయి. సాధ్యమైనంతవరకు ఈ విషయంలో తగు ముందు జాగ్రత్తలు తీసుకొనటం అవసరమే అవుతుంది. మీ కుటుంబ వాతావరణంకూడా ఈ వారంలో మీరాశించినంతటి సుఖశాంతులను మీకు అందజేయ లేకపోవచ్చు. మీ బంధు వర్గంలోనివారు అనవసరంగా మీ విషయాలలో కల్పించుకొని మిమ్ములను గురించి నిందగా మాట్లడటమూ, దాని వల్ల మీ మనస్సుకు బాధ కలుగటమూ జరుగవచ్చు. వారాంతంలో మీ పిల్లల ఆరోగ్యంలో కూడా లోపంకలిగే సూచనలు కనబడుతున్నాయి. ఈవిషయంలో తగు ముందుజాగ్రత్తలు తీసుకొనటం అవసరమే అవుతుంది.

### మిథునం

(మృగశిర 3 4, ఆర్ద్ర, పునర్వసు 123)

ఈ వారంలోని మొదటి రెండు రోజులూ మీ కన్నివిధాలా అనుకూలమైన వాతావరణాన్నే ఏర్పాటు చేయగలుగుతాయి. కాని తర్వాత మీ కార్యకలాపాలలో ఏవో ఆటంకాలు ఏర్పడి మీ మనస్సుకు విశ్రాంతి లేకుండా చేయటం జరుగవచ్చు. ఈ వారంలో మీరేదైనా ప్రయాణం చేయవలసి ఉండటమూ, దానివల్ల మీరు ఆశించినంతటి శుభఫలితం కలుగకపోవటమూ మీకు కొంత నిరాశను కల్గించవచ్చు రాత్రి బగళ్లూ నిర్విరామంగా కృషి చేయవలసి ఉండటంవల్ల మీ ఆరోగ్యంలో కొలది లోపం కలిగే సూచనలుకూడా కనబడుతున్నాయి. మీరీవారంలో ఎవ్వరితో ఏ విధమైన సంప్రదింపులు జరిపినా తగు జాగరూకతతో వ్యవహరించటమే అవసరం అవుతుంది. యంత్ర పరికరాలవల్ల మీ శరీరానికి హాని కలుగకుండా మీరు జాగ్రత్త పడవలసి ఉంటుంది. వారమధ్య భాగంలో మీ కుటుంబ మందలి వ్యక్తుల ఆరోగ్యంలో లోపం కలగటం గాని లేక ఏవో విషయాలపై మీ కుటుంబమందలి వ్యక్తులమధ్య వాగ్వివాదం ఏర్పడటంగాని జరిగి మీ మనస్సును కొంత కలవరపరుచవచ్చు. కాని యిది కేవలమూ శాశ్వాలికమైన విషయమే అని నమ్మండి మీ ఆర్థిక పరిస్థితి చెప్పుకొనదగినంత ప్రోత్సాహకరంగా లేకున్నా నిత్యావసరాలకు కావలసిన డబ్బు ఎప్పటికప్పుడు మీ చేతికి అందుతూండటంవల్ల ఈ విషయంలో ప్రత్యేకమైన యిబ్బంది ఏమీ ఏర్పడదు. సాధ్యమైనంతవరకూ ఖర్చులను తగ్గించుకొనే ప్రయత్నించటం సర్వవిధాలా శ్రేయస్కరం. కోర్టుకు సంబంధించిన విషయాలూ. స్పెక్యులేషన్ ఈ వారంలో లాభదాయకం కాజాలవు. మీ వృత్తి, వ్యాపార, ఉద్యోగాలలో కూడా ఏవో చిక్కు పరిస్థితులు ఎదురౌతూనే ఉండవచ్చు.

### కర్కాటకం

(పునర్వసు 4 పుష్యమి. ఆశ్లేష)

మీరు తలపెట్టిన కార్యకలాపాలలో మీరు ఘనవిజయాన్ని సాధించే అవకాశం లేకపోయినా. మీరు పరాజయాన్నీ అపజయాన్నీ పొందవలసిన అవసరం మాత్రం ఉండదని దృఢంగా చెప్పవచ్చును. సమాజంలో ఉన్నతస్థాయిని సాధించుకున్న వ్యక్తులు కొందరు మీకు సహాయపడటానికి ముందుకు రాగలుగుతారు. నిర్విరామంగా మీరు కృషిచేయవలసి ఉండటం తప్పకపోయినప్పటికీ. మీరు మీకు సంబంధించిన అనేకకార్యాలలో ఏ కొంతయినా అభివృద్ధిని సాధించగలుగుతారనే చెప్పగల వీలున్నది. ఈ వారంలోని ప్రథమార్ధ భాగం మీకు అనుకూలమైన వాతావరణాన్నే ఏర్పాటు చేయగలుగుతుందని చెప్పవచ్చు. భవిష్యత్తును గూర్చి భీతిగా ఆలోచిస్తూ బాధపడి ప్రయోజనంఉండదు సాధ్యమైనంతవరకూ మీరు మీ కుటుంబ విషయాలలోకూడా తగినంత శ్రద్ధ చూపిస్తూ మీ కుటుంబమందలి వ్యక్తులకు అనుకూలంగా ప్రవర్తించటానికి ప్రయత్నించటంవల్ల మీ కుటుంబ వాతావరణం మీకు సౌఖ్యదాయకం కాగలుగుతుంది ఈ వారపు ద్వితీయార్ధభాగంలో మీ పిల్లల ఆరోగ్యంలో లోపంకలుగకుండా జాగ్రత్తపడటం ఎంతయినా అవసరం. ఆర్థికమైన విషయాలకు సంబంధించినంతవరకూ మీరి వారంలో ఎక్కువగా యిబ్బందులపాలు కావలసినంత అవసరం ఉండదని దృఢంగా చెప్పవచ్చును. మీ కవసరమైన డబ్బు ఎప్పటికప్పుడు మీ చేతికి అందుతూ మీ కార్యకలాపాలలో ఏ విధమైన విఘ్నములు కలుగకుండా చేయగలుగుతుంది. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో కొంత అనుకూలమైన వాతావరణ మేర్పడగలుగుతుంది. కోర్టుకు సంబంధించిన విషయాలలో మీరు తగు జాగరూకతతో వ్యవహరించటమే అవసరం అవుతుంది స్పెక్యులేషన్ వల్ల ఈ వారపు ప్రథమార్ధభాగంలో ఏ కొంతయినా లాభం ఉండవచ్చు.

### సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1)

ఈ వారంలోని మొదటిరోజూ, చివరి రోజూ తప్ప మిగిలిన దినాలన్నీ మీరు తలపెట్టిన కార్యకలాపాలలో మీకు అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయగల సావకాశం ఉంది. కాని ఏ విషయంలోనూ మీరు ఘనమైన విజయాన్ని సాధించి ప్రయోజనం పొందగలుగుతారని చెప్పగల వీలున్నది. ఈ వారంలోని ప్రథమార్ధ భాగం మీకు అనుకూలమైన వాతావరణాన్నే ఏర్పాటు చేయగలుగుతుందని చెప్పవచ్చు. భవిష్యత్తును గూర్చి భీతిగా ఆలోచిస్తూ బాధపడి ప్రయోజనంఉండదు సాధ్యమైనంతవరకూ మీరు మీ కుటుంబ విషయాలలోకూడా తగినంత శ్రద్ధ చూపిస్తూ మీ కుటుంబమందలి వ్యక్తులకు అనుకూలంగా ప్రవర్తించటానికి ప్రయత్నించటంవల్ల మీ కుటుంబ వాతావరణం మీకు సౌఖ్యదాయకం కాగలుగుతుంది ఈ వారపు ద్వితీయార్ధభాగంలో మీ పిల్లల ఆరోగ్యంలో లోపంకలుగకుండా జాగ్రత్తపడటం ఎంతయినా అవసరం. ఆర్థికమైన విషయాలకు సంబంధించినంతవరకూ మీరి వారంలో ఎక్కువగా యిబ్బందులపాలు కావలసినంత అవసరం ఉండదని దృఢంగా చెప్పవచ్చును. మీ కవసరమైన డబ్బు ఎప్పటికప్పుడు మీ చేతికి అందుతూ మీ కార్యకలాపాలలో ఏ విధమైన విఘ్నములు కలుగకుండా చేయగలుగుతుంది. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో కొంత అనుకూలమైన వాతావరణ మేర్పడగలుగుతుంది. కోర్టుకు సంబంధించిన విషయాలలో మీరు తగు జాగరూకతతో వ్యవహరించటమే అవసరం అవుతుంది. యంత్ర పరికరాలవల్ల మీ శరీరానికి హాని కలుగకుండా మీరు జాగ్రత్త పడవలసి ఉంటుంది. వారమధ్య భాగంలో మీ కుటుంబ మందలి వ్యక్తుల ఆరోగ్యంలో లోపం కలుగకుండా తగు ముందు ఈ జాగ్రత్తలు తీసుకొనటం కూడా అవసరమే అవుతుంది. మీ ఆర్థిక పరిస్థితి మీకీవారంలో సామాన్యమైన సంతృప్తిని మాత్రమే అందజేయగలుగుతుంది. ఈ వారపు ఆద్యంతాలలో ధనాదాయం సూచింపబడుతున్నా, వార మధ్యభాగంలో అధికమైన ధనవ్యయానికి సావకాశం ఉండటంవల్ల మీరీ వారంలో నిలువచేసుకొనేది ఏమీ ఉండకపోవచ్చు మీ వృత్తివ్యాపార ఉద్యోగాలు యథారీతిని పురోగమిస్తూనే ఉంటాయని చెప్పడంలో సందేహం లేదు.

### వృశ్చికం

(విశాఖ, అనూరాధ, జ్యేష్ఠ)

మీ ఆర్థికపరిస్థితులలో ఏ కొంతయినా అనుకూలమైన మార్పులుకాగల సావకాశం [illegible] ఈ వారపు ప్రథమార్ధ భాగం మీకు అన్ని విధాలా అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటుచేయగలదు. ఈ సమయంలో మీరు తలపెట్టిన కార్యకలాపాలు నిర్విఘ్నంగాకొనసాగి మీకువిజయాన్ని సాధించి పెట్టగల్గుతాయనటంలో సందేహంలేదు. మీ వృత్తి వ్యాపార, ఉద్యోగాలలో కూడా యిదివరలో మీకు ఎదురవుతున్న చిక్కుపరిస్థితులు ఏకొంతయినా దూరం కాగలుగుతాయని చెప్పవచ్చు. కోర్టుకు సంబంధించిన విషయాలలో ఎంతగానో జాగ్రత్త అవసరమేఅవుతుంది ఈవారపు ప్రథమార్ధభాగంలో స్పెక్యులేషన్ వల్ల ఏ కొంతయినా ప్రయోజనం కలుగగల సావకాశంఉంది. మీ కుటుంబవాతావరణం సర్వ సాధారణంగా మీకు మనశ్శాంతినీ, ఆనందోత్సాహాలనూ అందీయగలదిగానూ మీ బంధుమిత్రులూ మీ కుటుంబ మందలివ్యక్తులూ, మీ కార్యకలాపాలలో మీకు అనేక విధాల తోడ్పడుతూ మీ విజయానికి కారకులు కాగలరు. ద్వితీయార్ధభాగంలో మీ పిల్లల ఆరోగ్యంలో లోపంకలుగకుండా జాగ్రత్త వహించడం అవసరం పాద్యమైనంత వరకూ ఎవ్వరితోనూ ఏ విధమైన ఒప్పందాలకూ దిగడం మంచిదికాదు. మీ మిత్రులసలహాలను తీసుకొనకుండా ఏ ముఖ్యవిషయంలోనూ నిర్ణయాలకు రాదగినియవద్దు సారస్వత కళారంగంలో మీ ప్రతిభను ప్రజా సామాన్యం గుర్తించగల సావకాశం ఈ వారంలో ఏర్పడవచ్చు.

### ధనస్సు

(మూల, పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1)

ఈవారంలో మీ కుటుంబ వాతావరణం ఎంతో ప్రశాంతమైనది గానూ, ఆనందదాయకంగానూ ఉంటుందని చెప్పవచ్చు కాని ఈ వారంలోని మొదటి చివరిరోజులలో మాత్రం మీ బంధువులకు మీకు భేదాభిప్రాయాలు ఏర్పడి చిన్న చిన్న తగాదాలకు దారితీయగల సావకాశం కనబడుతోంది. మీరీవారంలో నిర్విరామంగా కృషి చేయవలసిన అవసరం ఉండటంవల్ల మీ ఆరోగ్యంలో కొలది లోపం కలిగే సూచనలు కనబడుతున్నాయి. కాని ద్వితీయార్థభాగంలో మీ మనస్సుకు అన్ని విధాలా స్వస్థత చిక్కుతుంది మీకుటుంబ వాతావరణం కూడా ద్వితీయార్థ భాగంలో మీకు అనుకూలమైనదే.మీ మనస్సుకు ప్రశాంతినీ, ఆనందోత్సాహాలనూ అందీయగల్గుతుందని చెప్పవచ్చు. వారాంతంలో మీ సన్నిహితులైన బంధువులూ. మిత్రులూ మీగృహానికి విచ్చేయటమూ వారితో మీరు సరదాగా కాలక్షేపంచేయడమూ జరుగగలవీలున్నది. మీవృత్తి వ్యాపార ఉద్యోగాలలో యిదివరలో ఎదురవుతూ ఉన్న చిక్కు పరిస్థితులు ఈవారపు ద్వితీయార్ధ భాగంలో కొంతయినా దూరం కాగలుగుతాయని చెప్పవచ్చు. కోర్టుకు సంబంధించిన విషయాలలోనూ స్పెక్యులేషన్ వల్ల ఈవారంలో ఏమాత్రమూ లాభం ఉండదనే చెప్పవచ్చు. కోర్టుకు సంబంధించిన విషయాలలో మాత్రం మీరు విజయాన్నే సాధించగలుగుతారు. ఏది ఏలా ఉన్నా మీరీవారంలో మీ కార్యకలాపాలను సాధ్యమైనంత వరకూ తగ్గించుకొని నియమితమైన పరిధిలోనే సంచరిస్తూ ఉండటం సర్వదా శ్రేయస్కరమవుతుంది.

### మకరం

(ఉత్తరాషాఢ 2,3,4. శ్రవణం ధనిష్ఠ 1, 2)

ఇది వరలో మీకు కలుగుతూ ఉన్న అనుకూల పరిస్థితులు యీ వారపు ప్రథమార్ధ భాగంలో మీకు లభించక పోవచ్చు మీరు తలపెట్టిన కార్యకలాపాలకు ఏదో విధంగా ఆటంకాలు ఏర్పడుతూండటం వల్ల మీరు కొంత నిరాశ చెందటం కూడా జరుగగల వీలున్నది కాని పరిస్థితులు అనుకూలంగా లేనప్పుడే ఆత్మస్థైర్యాన్ని ప్రదర్శించవలసిన అవసరం ఏతయినా ఉంటుంది. ఈ వారపు ద్వితీయార్ధ భాగంలో మీకు మరల కొన్ని విధాలుగా అనుకూలతలు ఏర్పడటమూ మీరు మరల మీ కార్యకలాపాలలోకొంత ముందుకు పోవటమూ జరుగగలదు సాధ్యమైన తవరకూ ఖర్చులను తగ్గించుకొనటం వల్ల మీ ఆర్థిక పరిస్థితి మీకు కొంతయినా సంతృప్తి నీయగలదిగా ఉండగలుగుతుంది. ఏ నిర్ణీతమైన రీతిలోనూ మీకీ వారంలో ధనాదాయం కలిగే సావకాశం లేకపోవటం వల్ల మీరు మనస్సులో దిగులు చెందటం జరుగవచ్చు. కాని ఏదో రీతిగా మీకి వసరమైన డబ్బు మీ చేతికి అంది మీకు ప్రత్యేకమైన యిబ్బందులేవీ లేకుండా చేయగలుగుతుంది మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు సాఫీగా సాగి పోతాయని చెప్పే సావకాశం లేదు. ఉద్యోగాలలో నున్న వారు కొంత పరాకుగా ఉండటం వల్ల తమ ఉన్నతాధికారుల ఆగ్రహానికి గురికావటం జరుగవచ్చు. కోర్టుకు సంబంధించిన విషయాలలోనూ, స్పెక్యులేషన్‌లోనూ. మీరీ వారంలో విజయాన్ని సాధించలేక పోవచ్చు. మీ చెవ్వరితో ఏ విధమైన సంప్రదింపులు జరిపినా తగినంత జాగరూకతతో వ్యవహరించటమే అవసరం అవుతుంది.

### కుంభం

(ధనిష్ఠ 3,4శతభిషం,పూర్వాభాద్ర1,2,3)

సమాజంలో ఉన్నత స్థాయిని సాధించుకున్న వ్యక్తులయొక్క సహకారం మీకు పూర్తిగా లభిస్తూనే ఉంటుంది మీ బంధుమిత్రులూ, మీ కుటుంబమందు వ్యక్తులుకూడా మీకు ఎప్పటికప్పుడు తమ తోడ్పాటు ను ప్రదర్శిస్తూనే ఉంటారు. కాని ఏవో కారణాలవల్ల మీ కార్యకలాపాలలో, ఈ వారంలో జాప్యం ఏర్పడగల సావకాశం కనబడుతుంది. [illegible] చివరిరోజూ మాత్రమే మీకన్ని విధాలా అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయగల్గుతాయి. మిగిలిన రోజులలో మీరాశించిన ప్రయోజనాన్ని సాధించే వీలుండకపోవచ్చు. మీ ఆర్థిక పరిస్థితి మీకీవారంలో సంతృప్తినీయగలదిగానే ఉంటుందని చెప్పటంలో సందేహంలేదు. ఏదోరీతిగా ఎప్పటికప్పుడు అధికమైన మొత్తాలలో మీ చేతికి డబ్బు అందుతూనే ఉంటుంది. కాని మీరు ఎక్కువ మొత్తాలలో ధనవ్యయం చేయవలసిన అవసరం ఏర్పడటంవల్ల మీరి వారంలో నిలువచేసుకొనగలిగేది చాలా తక్కువగా ఉండవచ్చు. మీ వృత్తి వ్యాపార, ఉద్యోగాలు యథారీతిని పురోభివృద్ధిని సాధిస్తూనే ఉంటాయి. కోర్టుకు సంబంధించిన విషయంలోనూ. స్పెక్యులేషన్ లోనూ మీరీవారపు ఆద్యంతాలలో మాత్రమే విజయాన్ని సాధించగలుగుతారు. మీ కుటుంబ వాతావరణం సర్వసాధారణంగా మీకన్నివిధాలా ఆనందోత్సాహాలను అందీయగలదిగానే ఉంటుంది. కాని వారమధ్య భాగంలో మీ కుటుంబమందలి వ్యక్తుల ఆరోగ్యంలో లోపంకలగటంవల్ల మీరుకొంత ఆందోళన చెందవలసిన అవసరం ఏర్పడవచ్చు. యంత్ర పరికరాలవల్ల మీ శరీరానికి హాని కలుగకుండా జాగ్రత్తపడటం ఎంతయినా అవసరం.

### మీనం

(పూర్వాభాద్ర4, ఉత్తరాభాద్ర, రేవతి)

కాలంమీకు చాలా అనుకూలమైనదిగానే మారిందని చెప్పగలవీలున్నది. కాని ఈవారపు ప్రథమార్ధభాగంలో మాత్రమే మీరు తలపెట్టిన కార్యకలాపాలలో మీకు విజయం లభించగలుగుతుంది. ద్వితీయార్ధభాగంలో ఏవో కారణాలవల్ల మీ కార్యకలాపాలు మరునటి వారానికి వాయిదా వేయబడటం జరుగవచ్చు. మీరు వారమంతాఉన్నతస్థాయి గల వ్యక్తులతో కలసిమెలసి తిరుగుతూనే ఉంటారు. వారుకూడా మీకు సాధ్యమైనంతగా సహాయపడాలనిప్రయత్నించటమే జరుగుతుంది. మీ ఆరోగ్యం చాలా సంతృప్తికరంగా ఉంటూ ఈ వారంలో మీకన్ని విధాలైన సుఖభోగాలనూ అందజేయ గల్గుతుందనటంలో సందేహంలేదు. మీ ఆర్థిక పరిస్థితికి మీకీ వారంలో చాలా సంతృప్తినీయగలదిగా ఉంటుందనే చెప్పవచ్చు. మీ వ్యాపారం లాభాల రీత్యాగాని, స్పెక్యులేషన్ ద్వారాగాని ఈవారపు ప్రథమార్ధ భాగంలో మీరు అధికమైన మొత్తాలలో డబ్బును అందుకొనగలుగుతారు. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు త్వరితగతిని పురోగమిస్తు టాయని చెప్పటంలో ఏమాత్రమూ సందేహంలేదని ఉద్యోగాలలో నున్నవారు తమఉన్నతాధికారుల ఆదరాభిమానాలకు పాత్రులు కాగలరు. వృత్తులు ప్రజాసామాన్యం యొక్క అభిమానాన్ని చూరగొనగల్గుతాయి. మీ కుటుంబ వాతావరణం మీకెంతో ఆనందోత్సాహాలను అందీయగలదిగా ఉంటుంది. ఈ వారపు ప్రథమార్ధభాగంలో మీ గృహానికి మీ బంధుమిత్రులెవరైనా విచ్చేయటమూవారితో కలసి మీరు శాలాన్ని హాయిగా గడుపగల్గటమూ జరుగగలవు.

## మీ ప్రశ్నకు జవాబు

1. ఎస్.బాబు, ఘటకేశ్వర్ :- ఎదుటి వారికి అనుకూలంగా ప్రవర్తించటమే ప్రాధాన్యత చేతువవుతుంది.
2. కె. సంజీవరావు, హైదరాబాదు:- దొరకగల వీలున్నది.
3. ఎమ్.సదానంద్, హైదరాబాదు:- కాగలదు.
4. వి. వెంకట ప్రసాదరావు:- 15వ సంవత్సరంనుండి విద్యలో అభివృద్ధి ఉండును.
5. యం. గోపాల్, అమరచింత:- కాలేజి చదువు పూర్తి అగును.
6. జి. హనుమంతరావు, రామన్న పేట:- అగును.
7. డి.సత్యనారాయణ, అమరచింత:- ఎమ్.ఏ. వరకు.
8. ఎమ్. పుల్లారావు, కారేపల్లి:- నాటకరంగమే మీకు అనుకూలము.
9. బి. కోటేశ్వరరావు, గుంటూరు:- జనవరి ఆఖరుకు తగ్గును.
10. యం. లింగయ్య, పరిగి:- మీకు ఉన్నత విద్య తప్పక లభించును.
11. వి. వెంకటేశ్వర్లు, హైదరాబాదు:- శుభమే జరుగును
12. కె.ఆర్. నరసింహారెడ్డి రామాయంపేట:- మే, జూన్ నెలలలో కావచ్చును.
13. బి. సంజీవరావు, హైదరాబాదు;- ద్వితీయశ్రేణిలో
14. పి. పాండురంగ కృష్ణ, హైదరాబాదు:- ద్వితీయ శ్రేణిలో
15. జి. బ్రహ్మయ్య, జగిత్యాల:- ఆగస్టునుండి.
16. బి.వి.పూర్ణయ్యశాస్త్రి,గుంటూరు:- ఉద్యోగంలో మార్పుండును.
17. కె.వి. మధుసూదనాచార్య, కరీంనగరం:- బ్యాంకు ఉద్యోగముమీకు అనుకూలము.
18. ఆదూరి రాఘవరావు, ఒంగోలు:- ప్యాసు కాగలరు.
19. పెండ్యాల మల్లారెడ్డి, హనుమకొండ:- భయపడకండి కొద్ది కాలంలోనే ఉద్యోగం దొరుకుతుంది.
20. పి.వి. బాబులు, హైదరాబాదు :- ఫిబ్రవరిలో రావచ్చు.
21. జి. ముత్యాలు అదయ్య నగర్ :- లభించును.
22. పి.హెచ్. అనంతాచార్య, గద్వాల:- ఫలితము అనుకూలమే కాగల సావకాశమున్నది.

## కూపను

| | |
|---|---|
| పేరు | .... .... .... .... |
| జననస్థలము, సమయము. తేదీ | .... .... .... .... |
| ప్రశ్న వ్రాయుచున్న సమయము. తేదీ | .... .... .... .... |
| ప్రస్తుతపు వృత్తి మరియు చిరునామా | .... .... .... .... |
| ప్రశ్న | .... .... .... .... |

(మీ జాతక చక్రము ఉన్న యెడల దీనితో జతపరచండి)

# మన వనౌషధులు: సర్పగంధి

ప్రాముఖాటు వల్ల అనేక మంది మరణించుతూన్నట్లు రోజూ మనం పత్రికలలో చదువుతూనే వున్నాము. హిమాలయ పర్వతాలలో పెరిగే రక్త వర్ణము కలిగిన ఒక మొక్క పేరు ప్రాముఖాటుకు మన పూర్వులు వాడేవారు దీనికి వారు "సర్పగంధ" అని పేరు పెట్టారు. సుమారు 3000 సంవత్సరాలుగా ఈఔషధి విలువ బయటి ప్రపంచానికి తెలియదనే చెప్పాలి.

16వ శతాబ్ది తొలి సంవత్సరాలలో "రావుల్ఫ్" అనే జర్మన్ వైద్యుడు కొన్ని వైద్య పరిశోధనలను చేయడానికి తూర్పు దేశాలు సర్యటించారు. ఈసర్పగంధిని బయటి ప్రపంచానికి అందచేసినది ఈయనే తరువాత ఇది యూరపీ దేశములో ప్రవేశపెట్టబడింది. ఈ ఓషధికి "రావుల్ఫియా" అనే పేరు ఈయన జ్ఞాపకార్థమై పెట్టబడింది. మొదట శాస్త్రజ్ఞులు దీని గుణాలకు గురించి అంతగా నమ్మలేకపోయారు

1931 లో ఒక భారతీయ వైద్యుడు సర్పగంధి వేళ్లు రక్తపుపోటు వ్యాధిని నివారించడానికి బాగా పని చెస్తాయని ఒక బ్రిటిష్ పత్రికలో వ్రాశారు. ఈ వ్యాసం అనేక ప్రముఖ శాస్త్రజ్ఞుల దృష్టిని ఆకర్షించింది. వారు దీనిని ఉపయోగించి రక్తపుపోటును తగ్గించడములో అద్భుతమైనవిజయాలను సాధించారు. సర్పగంధి వేళ్ళలో ఏ పదార్థము ద్వారా ఈ ఫలితాలు వస్తున్నాయో కనుగొనాలని స్విట్జర్లాండ్ లోని ప్రముఖ శాస్త్రజ్ఞులు అనేక పరిశోధనలను చేశారు 'రెసర్పిన్' అనే పదార్థము దీనికి కారణమని వీరు కనుగొన్నారు.

ఆ తరువాత అతులమైన మనుష్యులపైన జరపిన పరిశోధనల ఫలితముగా రెసర్పిన్ రక్తపుపోటుకు మంచి ఔషధమని తేలింది. ఆ తరువాత "సెర్పాసిల్" అనే పేరుతో దీనిని బిళ్ళలరూపములో విక్రయించడం మొదలు పెట్టారు ఈ ఔషధము రక్తపుపోటుతోనూ మానసిక వ్యాధులతోనూ బాధపడుతున్న వేల కొలది రోగులకు పరమప్రసాదముగా తయారైంది. ముఖ్యంగా దినవరతులలో రక్తపుపోటు వ్యాధికి ఎక్కువ మంది గురికావడం వల్ల సర్పగంధి వారికి అత్యంత ఉపయోగకరంగా ఉంటూంది.

ఇటీవలనే సర్పగంధిని కేరళరాష్ట్రములో కొలది ప్రాంతపు అడవులలో 600 ఎకరాల భూమిలో పెంచారు. ఇంత భారీయెత్తున సర్పగంధిని ప్రపంచములో మరెక్కడా పెంచటంలేదు. ఈమొక్కకు పెచ్చని వాతావరణము తేమ కావాలి అటవీ ప్రాంతాలలో ఒటువంటి వాతావరణము ఉన్నచోట ఇది బాగా పెరుగుతుంది. కొద్దిగా నీడవుండే చోట నీటి పారుదల వసతి బాగా ఉన్నట్లయితే ఈ మొక్క ఎంతో బాగా పెరుగుతుంది. ఇసుక కలసిన బంకమట్టి నేలలు వీటికి అనువైనవి. విత్తనాల ద్వారాగాని, వేళ్ళను ముక్కలుగా కోసి పాతడం ద్వారాగాని, కొమ్మల ద్వారాగాని. ఈ మొక్కలను వ్యాప్తి చేయవచ్చును. నారు మొక్కల ద్వారా పెరిగినచెట్లు మంచి వేళ్ళను పెట్టినట్లు అనుభవం ద్వారా తెలిసింది. బాగా లావుగా వుండే వేళ్ళ కంటే మధ్యస్థంగా ఉండే వేళ్ళ ద్వారా మంచి మొక్కలు తయారవుతాయి. అతి సన్నని వేళ్ళను పాతడం మంచిదికాదు.

సర్పగంధి గింజలు చాలా చిన్నవిగా ఉంటాయి. మాటికి 30 నుండి 50 వరకూ మొలకెత్తుతాయి. ఒక ఎకరం నేలలో పాతడానికి సాధారణంగా ఐదారు పౌన్ల విత్తనాలు కావలసి వుంటుంది. ఈ విత్తనాలకు ఐదారు సెంట్ల భూమిలో చల్లాలి. విత్తనాలను మడిలో వల్పగా చల్లాలి. మడిని 1నుండి ఒకటిన్నరఅడుగుల లోతువరకూ బాగా త్రవ్వి కంపోస్టు ఎరువును వేయాలి. మళ్ళను 6 అంగుళాల ఎత్తు ఉండేటట్లు అనుకూలమైన విస్తీర్ణములో ఎర్పాటు చేయాలి ఏప్రిల్-మే మాసాల తరువాత తొలివర్షము పడగానే విత్తనాలను చల్లవచ్చును. విత్తనపు పై భాగపు పొరగట్టిగా వుండటం వల్ల సాధారణముగా పూర్తిగా నీటిలో నానిచ్చి మర్నాడు చల్లాలి విత్తనానికి విత్తనానికి మధ్య 2 నుండి 3 అంగుళాల ఖాళీఉండేటట్లుచల్లి పైన 1-4 అంగుళం నుండి 1.2అంగుళం మందములో మట్టిని కప్పాలి. గింజలు 4 నుండి 6 వారాలలో కాని మొలకెత్తవు నారు కూడా ఆలస్యంగా పెరుగుతుంది జూలై-ఆగస్టు నాటికి 3 నుండి 4 అంగుళాల ఎత్తువరకు మాత్రమే పెరుగుతుంది. 2 మాసాల పాటు నీలవ ఉంచిన విత్తనాలు 100కి 75 వంతుల వరకూ మొలకెత్తుతాయని తేలింది.

నారు మొక్కలను పాతే భూమిలో ఎకరానికి 10 నుండి 15 లక్ష మొక్కలు పెంటను గాని కంపోస్టు ఎరువులు గాని వేయాలి. నారుమడి నుంచి తీసివేసారు మొక్కల వేళ్లు దెబ్బతినకుండా జాగ్రత్తగా పైకితీయాలి. వాటిని 1'×1' లేక 2'×1' దూరములో పాతాలి. వర్షాలు సరిగా లేనప్పుడు నీటిపారుదల సౌకర్యం కలిగించాలి నీటి చుట్టూ కలుపు మొక్కలు లేకుండా జాగ్రత్త పడాలి. వర్షకాలములో ఈమొక్కలు అతి శీఘ్రముగా పెరుగుతాయి కేరళ రాష్ట్రములో వైబుతి బుతువవనముల వలన వర్షములు కురిసిన తరువాత ఒక పర్యాయమూ ఈశాన్య బుతువవనముల వలన వర్షములు కురిసిన తరువాత ఒక పర్యాయమూ ఏడాదికి రెండుసార్లు మొక్కలు పూతపూస్తాయి జూలై నుండి మార్చి వరకూ సర్పగంధి పండ్లు ముగ్గడం మొదలు పెడతాయి. ముగ్గినపండ్లను వెంటనేసేకరించి విత్తనాల కొరకు జాగ్రత్తపెట్టాలి.

సర్పగంధి కొమ్మలూ ఆకులూ కూడ విలువైనవి ఇవి కూడా ఔషధముగా ఉపయోగించబడతాయి. సర్పగంధి ఉత్పత్తిలో ప్రపంచములో కేరళదే అగ్రస్థానము ఇతర ప్రాంతాలలో కూడా వేసి దీని ఉత్పత్తిని బాగా ఎక్కువ చేసినట్లయితే కొద్ది సంవత్సరాలలోనే ప్రపంచ వాణిజ్యరంగములో ఇది ఒక ప్రముఖ స్థానాన్ని ఆక్రమిస్తుంది. ఈ ఓషధియొక్క విలువ సరిగా తెలియక రైతులు ఇంతవరకూ దీని సాగు భారీయెత్తున పెంచటంలేదు. వ్యవసాయశాస్త్రవారు కూడ తగిన శ్రద్ధ తీసుకుని రైతులకు విత్తనాలనూ, తదితర వస్తువులనూ సరఫరా చేసినట్లయితే అనతికాలంలోనే సర్పగంధి విస్తారముగా పండించబడుతుంది.

మన దేశములో ఆహారధాన్యాలను

(మిగతా 6 వ పేజీలో)

## పిల్లల కథ

### గొంగళి పురుగు అందం

గొంగళి పురుగు, మంచుబిందువులో తన ప్రతిబింబాన్ని 'చూసుకుని' ఎంత అందంగా వున్నాను నేను' అనుకుంటూ వుండేది! అనుకుంది.

ఒక చిన్న పిల్ల ఆ తోటలోకి పువ్వులు కోయడానికి

# చిత్రభూమి

## విదేశ మారకం ఆదాకు సినీ పరిశ్రమ చేయదగు కృషి

—జి. ఎస్. వి.

దేశం అత్యంత క్లిష్టమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నది. అత్యవసరమైన ఆయుధాలు మందుగుండు సామగ్రి అత్యవసరమైన ఆహార ధాన్యాలు దిగుమతిచేసుకోడానికి విదేశమారకం చాలా అవసరం. మన విదేశమారక ద్రవ్య నిల్వలు పూర్తిగా తరుక్కుపోయినందున విదేశమారకం ఆదాకై ప్రభుత్వం పెద్దయెత్తున ప్రచారోద్యమం ప్రారంభించినది. ప్రభుత్వం చెప్పేదానికి చేసేదానికి ఎక్కువా పొంతనలేదు. నీరు చెబుతున్నది నిజంగా కావాలని కోరుతున్నారా అనే అనుమానం కలుగుతుంది. ఎందుకంటే బహిరంగ మార్గాలద్వారా చట్ట సమ్మతమైన పద్ధతులో తరలిపోతున్న విదేశ మారక ద్రవ్యాన్ని మళ్ళుకోడానికి చర్యలు గైకొనకుండా అవినీతిపరులైన వ్యాపారులు, ఇతర వ్యక్తులూ ప్రభుత్వాన్ని దేశాన్ని నుదకు నమను తాము మోసగించుకొని అదృశ్యమార్గాలద్వారా ఆర్జిస్తున్న విదేశమారకాన్ని రాలట్టడానికి చట్టబద్ధమైన చర్యలను, పన్నులాయిలీలను, ఇతర లాలూచీలను ఇవ్వజూపడం ఆశ్చర్యకరంగా ఉంటుంది. అనలు మనిషిని పడిపోనీడతో కుస్తీపట్టినట్లుగా ఉంది.

బహిరంగ మార్గాలద్వారా భారీయెత్తున విదేశమారక ద్రవ్యం ఏయే పద్ధులపై ఖర్చవుతున్నదో పత్రికలు ఎన్నోసార్లు వ్రాసిఉంటాయి. కాని ఎన్నిసార్లు ఏకరువు పెట్టినా ఎవరూ గమనించడం లేదు. మంత్రులు నాయకుల విదేశపర్యటన నుండి విదేశసినిమాలు బూతుపత్రికలు. పుస్తకాల దిగుమతుల వరకు అన్నీ విదేశ మారకాన్ని అనవసరంగా వినియోగించేస్తున్న పద్ధులే

ఉదాహరణకు 1964 సంవత్సరంలో ఒక్క అమెరికాకే 40 లక్షల డాలర్లు అంటే సుమారుగా 2 కోట్లరూపాయలు ఫిల్ముల దిగుమతి చేసుకొన్నందుకు మనం అల్లించాము. ఈ హాలీవుడ్ ఫిల్ములను గుర్తుతి చేసుకోకపోతే మనప్రాణాలే [illegible] విషయాన్ని అటుంచి వీటివల్ల [illegible] పైన పడుతున్న దుష్ప్ర[illegible] వీటి దిగుమతిని [illegible] డం వాంఛనీయం, ఏచారిత్రక [illegible] టెక్నికల్ చిత్రమోతప్ప హాలీ[illegible]ండి దిగుమతయ్యే చిత్రాలలో నూటికి 99 పాళ్లు పట్టి చెత్తచిత్రాలు, మనిషిలో, ప్రత్యేకించి యువకుల్లో కామప్రవృత్తిని రేకెత్తించేవిన్న వేళాలు, దృశ్యాలతో (సెన్సార్ వారు ఎంతకత్తిరించినా సరే) నిండి ఉన్న ఈ చిత్రాలు ఒకరకంప్రేక్షకవర్గం అదరాభిమానాలను విశేషంగా పొందడంలో ఆశ్చర్యంలేదు. ఈ ఇంగ్లీషు చిత్రాలను చూడటానికి వెళ్ళేవారిలో సగానికి సగంమందిని ఇంగ్లీషు ఓనమాలు (ఎ.బి.సి.డి లనాలేమో) కూడారావంటే ఆశ్చర్యపడవలసిన పనిలేదు. వేనిలా అనడం ఎవరికైనా అశ్లీలతర కరంగా తోచినట్టయితే దీన్నే మరో విధంగా మనవి చేస్తాను. ఇంగ్లీషు బొత్తిగా రాని వారు సైతం పెద్ద సంఖ్యలో ఇంగ్లీషు చిత్రాలనే చూస్తారు. సాంకేతికంగా ఈ చిత్రాలు ఉన్నత ప్రమాణంలో ఉంటాయనే విషయం నిర్వివాదమైనప్పటికీ కేవలం సాంకేతికవిలువలకోసం ఈచిత్రాల నెవ్వరూ చూడరుకదా! ఈ విధంగా ఈ చిత్రాలు నేరుగా యువతరంపై దుష్ప్రభావం చేయడమేగాక, ఇవి పొందుతున్న ఆదరణను చూచి మన దేశవాళీ నిర్మాతలు కూడా నాలుగు రాళ్లు సంపాదించుకోడానికి ఆ పంథానే అనుసరించడంతో పరోక్షంగా కూడా దుష్ప్రభావం చేస్తున్నాయి. ఉన్నత సాంకేతిక ప్రమాణాలను అందుకోవడంలో మన వారు హాలీవుడ్‌తో పోటీ పడలేమిటనే ప్రశ్న రావచ్చు. హాలీవుడ్ నిర్మాతలకు ప్రపంచవ్యాప్త మార్కెట్ ఉన్నందున వారు ఒక చిత్రంపై ఎంత డబ్బయినా ఖర్చు పెట్టగలరు. మన నిర్మాతలకున్న మార్కెట్లా వారి రాష్ట్రం ఒక్కటే కదా. ప్రాంతీయ భాషలలో చిత్రాలన్న, దేశవ్యాప్తంగా పడినే హిందీ భాషా చిత్రాలలో సాంకేతిక విలువలు బహుకు పెరుగుగానే ఉంటున్నాయి. అందునేత హాలీవుడ్ చిత్రాలలో మన నిర్మాతల పోటీ ధనవ్యయం అవసరం లేని రంగాలలో పరిమితమైపోయినది. అలాంటి హిరోయిన్సు అర్ధనగ్నంగా (సెన్సార్ అనుమతించిన దాకనే) చూపడం, అశ్లీలమైనఊపులు, కదలికలు, కలయికలు, ఏకశయ్యాలు మొదలగు సన్నివేశాలను చిత్రాలలో పెట్టేస్తే హోటల్లా గుప్పిస్తున్నారు. గనుక విదేశ చిత్రాల దిగుమతిని నిషేధించడం, కనీసం తగ్గించడం అన్నది కేవలం ఆర్థిక సమస్యేగాక, సాంస్కృతిక సమస్యకూడా.

హాలీవుడ్ [illegible] నాయకప్రధాన చిత్రాలను దిగుమతి చేసుకోవడాన్ని నేను అనడంలేదు. ప్రసారాలలో సినిమాలు నిర్మించడమన్నదం హాలీవుడ్ ఒక్కటేకాదు. ఇతర దేశాలలో ఏదృష్టితో చూచినా హాలీవుడ్ చిత్రాలకంటే ఎంతోభాగున్న చిత్రాలు లెన్నిఉన్నాయి. వాటిని 80 లక్షల రూపాయలు ఎక్కువ గాళ్ళి తాలు రావుకదా?

మనం చూడటానికి అవకాశాలు లభించడంలేదు. అందువల్ల మనం నష్టపోయామన్న, వ్యక్తిదేశంలో విలువిమర్శకులు తప్ప ఒక్కడైనా బాధపడుతూ అతిశయోక్తి కాదు. మరి హాలీవుడ్ చిత్రాలను నిలిపివేయాలన్నదానే మాత్రం కొంత మంది ఇదేదో అనాగరకమైన ఆలోచనగా ఎత్తి పడతారు.

అసమంజసమైన ఆలోచనగా ఎత్తి పడతారు.

అసమంజసమైన సినిమా పోస్టర్లకు వ్యతిరేకంగా సర్వోదయ కార్యకర్తలు కొందరు ప్రారంభించిన ఉద్యమాన్ని నాగరకులనబడే వారు ఎగతాళి చేశారంటే కారణం ఏమనే. అయితేఆ సర్వోదయ వాదుల ఉద్యమంలో పథుయిష్టమైనదని నేనూ ఒప్పుకొంటాను. ఎందుకంటే వారు చిత్రవిలువలన్ని వదిలేసి ప్రదర్శనపై దండయాత్ర ప్రారంభించారు. సహజంగానే అందులో ఆర్థిక ప్రయోజనాలుకల వ్యక్తుల వ్యతిరేకతకు గురైనారు. వారి ఉద్యమం ఇంగ్లీషు చిత్రాలకు వ్యతిరేకంగా సాగిఉన్నట్టయితే వారికి దేశయువకుల్లాంటి సహాయ సహకారాలు లభించి ఉండేవి. ఇప్పటికైనా సక్రమమైన మార్గంలో ఎవరైనా ఉద్యమం చేపట్టడం వాంఛనీయమే.

పోతే మన నిర్మాతలూ, ప్రభుత్వం కూడా తమ దీర్ఘనిద్రనుండి (స్వయంగా కాకున్నా) మేల్కొని, ఆవులించి ఇప్పుడిప్పుడే ఈ సమస్యను గురించి ఆలోచిస్తోన్న సూచనలు ఉన్నాయి.

ఇందుకు ఉదాహరణలు మన దేశంలో సినిమాల ప్రదర్శనం ద్వారా ఆర్జించిన సొమ్ములతో కొంత భాగాన్ని విదేశ కంపెనీలు ఈదేశంలోనే చిత్రాల నిర్మాణానికి వినియోగించాలని ప్రభుత్వం చేసినసూచన ఒకటి. రేడియో సిలోన్‌లో చిత్రాలను అడ్వర్టయిజ్ చేయడం మానివేయాలని హిందీ చలనచిత్ర నిర్మాతలు నిర్ణయించడం మరొకటి. అయితే వీటిలో హంసపాదులున్నాయి. విదేశ చిత్ర నిర్మాతలు మనదేశంలో నిర్మించిన చిత్రాలకు మన సెన్సార్ పిక్ నియమాలు వర్తింపజేయకుండా ఉండటానికి ప్రభుత్వం ఒప్పుకోవడం, దీనివల్ల ఆర్థిక సమస్య పరిష్కారమవుతుందేమో కాని, సాంఘికసమస్య మరింత తీవ్రతరమై ప్రమాదం ఉన్నది. హాలీవుడ్ నిర్మాతలు మన అతిథ్యాన్ని మన సాధన సంపత్తులను, తారాబలాన్ని దుర్వినియోగం చేసుకొని మనను మరింత హీన స్థితికి దిగజార్చే ప్రమాదం ఉన్నది. ఇయటి పరిణామానికి మనను వికృతంగా పరిదర్శించే ప్రమాదంకూడా లేకపోలేదు.

ఇక పిలోక రేడియోలో ప్రకటనల సమస్య. దీనిలోకూడా పైన పేర్కొన్న రెండు సమస్యలు ఇమిడి ఉన్నాయి. మన ఆకాశవాణి కార్యక్రమాలు ఆశించినంత బాగా లేవనేవిషయంలో ఎవరికీ అభిప్రాయభేదాలు లేకపోయినా మేల్కొలుపులనుండి పవళింపు సేవవరకు రోజుకు 14 గంటల పాటు సినిమా పాటలను ఊదరగొడుతూ సిలోన్ రేడియో మన ప్రత్యేక అభిరుచులను కలుషితం చేసినదనడంలో కూడా రెండు అభిప్రాయాలకు తావులేదు. నిజానికి ఇదో పీడగాతయారయినే నిమ్మాలి మన నిర్మాతలు దేశభక్తి వల్ల త్యాగబుద్ధి వల్ల కాకున్నా కారణాంతరాల వల్ల గైకొన్న నిర్ణయం ఫలితంగా ఇప్పుడది విరగడై పోతున్నదిగదా అనవసరంతోపిద్దామనుకొంటే మళ్లీ దానికో హంసపాదు దక్షిణాది నిర్మాతలు ఈ నిర్ణయాన్ని ఇంకా దృఢపరచనేలేదు. పరిశీలకదాయాలు నిర్మాతలు ఈ నిర్ణయం అమలుతేదీని అప్పుడే ఒకసారివాయిదా కూడా వేశారు. అంటే ఇంకా రెండుపుడు కల్లం ఆశలేవో ఉండి ఉంటాయనే కదా! వైగా సింహళ ప్రభుత్వం ఎదురు దెబ్బతినే సూచనలు కానవస్తున్నాయి. రేడియో సిలోన్‌లో ప్రకటనలివ్వడం మానివేసినప్పటికీ సింహళ ప్రభుత్వం మన దేశంలోకి భారతీయ చలనచిత్రాల దిగుమతిని నిషేధించాలని సింహళ దినపత్రిక "సన్" ఒక వార్త ప్రచురించినది. సింహళంలో హిందీ తమిళ చిత్రాలకు బాగా గిరాకీఉంది. సింహళ భాషలో కూడా మనసినిమాలు కొక్కుచిత్రాలు నిర్మిస్తుండేవారు యేటా 70 లక్షల రూపాయల ఆదాయం మన నిర్మాతలకు సింహళంనుండి వస్తున్నది. దీనిని వదులుకోడానికి (ఒకవేళ అవసరమైతే) మన నిర్మాతలు సిద్ధపడతారా అన్నది చాలా చిక్కుప్రశ్న.

ఒకవేళ సింహళ ప్రభుత్వం ఈ దెబ్బ తింపునమలు జరిపినా కూడా మనదేశానికి మాత్రం నష్టంలేదు పైగా (తాత్కాలికంగానైనా సింహళంలోనే వెక్కువ ఉపయోగపడు మూలధన పలువురు ఉద్యోగాలు కోల్పోవచ్చు. ఎందుకంటే అప్పర్ డయేత్ మెంట్ పై మనదేశం నుండి సింహళానికి యేటా ఒకకోటి రూపాయలు అంటే మన సినిమాల ప్రదర్శన వల్ల మనకు వచ్చే మొత్తంకన్న 80 లక్షల రూపాయలు ఎక్కువ గాళ్ళి తాలు రావుకదా?

## రెండు ప్రయోగాత్మక చిత్రాలు

మూవీజెమ్స్‌వారు రెండు ప్రయోగాత్మక చిత్రాలను ఈ నెలలో ప్రారంభించనున్నారు. వీటిలో పాటలు ఉండవు ఒక దానిపేరు కల్పన. రెండవ దాని పేరు భానుమూర్తి ఒకటి సుఖాంతం, రెండవది విషాదాంతం.

బ్రహ్మం, లలిత, రవికిషోర్‌చంద్ర చౌదరి పిచ్చయ్య చౌదరి అనే కొత్త నటీనటులను ఈ చిత్రాలలో పరిచయం చేస్తున్నారు.

తొలగడ కె. హేమాంబరధరరావుకు "తండ్రులు కొడుకులు", "కలవారి కొడలు"లో స్వర్గీయ రజనీకాంత్‌కు "పదిరెట్లు గాజులు" "కనకతారా"లో అసిస్టెంట్ గా పనిచేసిన కె.బి.కె. చౌదరి ఈ చిత్రాలకు కథ వ్రాయడమేకాక దర్శకత్వం వహిస్తారు కూడా.

ఈ చిత్రాలను పూర్తిగా హైదరాబాద్‌లోని ఒకానొక పెద్ద భవనంలో నిర్మిస్తారు. ఉగాదికి చిత్రాన్ని విడుదల చేయాలని సంకల్పించారు.

* * *

## జమీందార్ 7వ తేదీన విడుదల

రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్‌వారి అపరాధ పరిశోధక చిత్రం "జమీందార్" ఈనెల 7వ తేదీ నాడు విడుదలవుతున్నది. నాగేశ్వరరావు, కృష్ణకుమారి ముఖ్య పాత్రలు నిర్వహించిన ఈ చిత్రానికి వి. మధుసూదనరావు దర్శకత్వం వహించారు.

## హిందీ చిత్రానికి ప్రత్యేగాత్మ దర్శకత్వం

శరత్‌చంద్ర రచించిన కథఆధారంగా ఎలిపిక్ పిక్చర్స్ వారు హిందీలో నిర్మిస్తున్న చిత్రానికి సుప్రసిద్ధ తెలుగు సినీ దర్శకులు శ్రీ కె. ప్రత్యేగాత్మ దర్శకత్వం వహిస్తున్నారు.

లక్ష్మీకాంత్-ప్యారేలాల్ సంగీత దర్శకత్వంలో లత పాడిన ఒక పాటను ఇటీవల రికార్డు చేశారు. ఈ పాటను సాయరా నూతన్‌పై చిత్రీకరిస్తున్నారు.

చిత్రం షూటింగ్ యీ నెల 17వ తేదీ నుండి హుటాహుటగా సాగుతున్నది. రెండుసెట్లపై షూటింగు జరుగుతున్నది. సూలన్, రహమాన్, శ్యామా దుమల్, లలితాపావర్, లతాసిన్హా యీ చిత్రంలో నటిస్తున్నారు.

* * *

## భోప్రా కొత్త చిత్రంలో కొత్త నాయిక

బి.ఆర్. చోప్రా కొత్త చిత్రంలో కొత్త నటి విమి నాయిక పాత్ర దరిస్తున్నది. సునీల్‌దత్ నాయక పాత్రి నిర్వహిస్తాడు. రాజకుమార్ మరో ముఖ్య పాత్ర ధరిస్తాడు.

గత ఆదివారంనాడు కార్దార్ స్టూడియోలో ఈ చిత్రానికి ముహూర్తం జరిగినది. జనవరి 5వ తేదీనుండి షూటింగ్ సాగుతుంది.

నవయుగవారి ద్వారా సంక్రాంతికి విడుదలకానున్న "మొనగాళ్ళకు మొనగాడు"లో ఎస్.వి. రంగారావు హరనాథ్

# 1965లో దేశంలో చిత్రాల ఉత్పత్తి తగ్గని సూచన

ముడిఫిలిమ్ కొరత, ద్రవ్యోల్బణం వంటి చిక్కులు ఎన్ని ఎదుర్కొనవస్తుకీ 1965లో దేశంలో నిర్మాణమైన చిత్రాల సంఖ్య 1964 కంటె ఏమాత్రం తగ్గలేదు 1964లో మొత్తం 312 చిత్రాలు నిర్మాణంకాగా 1965 లో నవంబర్ నెలాఖరునాటికే 270కి పైగా చిత్రాలు సెన్సారింగ్ జరిగింది. ఇందులో 41 తెలుగుచిత్రాలు ఉన్నాయి. సాధారణంగా డిసెంబర్‌లో పెద్దసంఖ్యలో చిత్రాల సెన్సారింగ్ జరుగుతుంది. ఎందుకంటే ప్రభుత్వ బహుమతులకు ఎంట్రీలను స్వీకరించడానికి ఒక సంవత్సరంలో విడుదలైన చిత్రాలను శాఖ సెన్సార్ అయిన చిత్రాలను స్వీకరిస్తారు.

* * *

## వహీదా రెహమాన్‌కు ఉత్తమనటి బహుమతి

నవకేతన్ ఇంటర్నేషనల్స్ ఇంగ్లీషు "గైడ్" చిత్రంలో హీరోయిన్‌గా వహీదా రెహమాన్‌కు చికాగో చలనచిత్రోత్సవాలలో "ఉత్తమ నటనకు" బహుమతి లభించినది. ఇంగ్లీషుచిత్రంలో భారతీయనటికి ప్రథమబహుమతి లభించడం ఇదే ప్రథమం.

* * *

## 18 భాషలలో పాటలు పాడే బాలిక

మాస్కోలోని రిరో జాజ్ వాద్య బృందం, ఇటీవల, 18 భాషలలో 200 పాటలను పాడగల బాలికచే ప్రదర్శన ఇప్పించారు. ఆ పిల్ల పేరు ఇర్మా సాఖోవా. ఆమె వయస్సు 9 సంవత్సరాలుమాత్రమే కంఠం ఎంతో మధురంగా వుంటుంది. ఆమెకు మంచి సంగీతజ్ఞానంవుంది. కొత్త పాటను నేర్చుకోడానికి ఆమెకు కొద్ది నిముషాలకంటె ఎక్కువ పట్టదు. ఇర్మా తన మూడవ ఏటనుంచీ పాటలు పాడ జారంభించింది.

ప్రస్తుతం ఇర్మా, తన జన్మస్థలమైన తిఫ్లిసిలోని పిల్లల సంగీత పాఠశాలలో శివ పాఠం చదువుతోంది. జార్జియా రాష్ట్రం విద్యామంత్రిత్వశాఖ అనుమతితో ఆమె మాస్కోలోని రిరో వాద్య బృంద కార్యక్రమంలో పాల్గొంటుంది. ఆ బాలిక త్వరలోనే 7 భాషలను వాయిదాలు అడ్డు అంటూ పియానో మీద కొన్ని పాటలకు స్వరాలనుకూడా కట్టగలదు. ఆమెచే స్వరం కట్టబడిన పాటలలో "దేవతాకథ" "శరదృతువు" "వనంత నృత్యం" అనేవి కొన్ని.

(4 వ పేజీ తరువాయి)

నిల్చరంగా అంది.

"అయితే నియిష్టం" అన్నంముందు వించి లేస్తూ అన్నాడు.

సుజాత పెట్టె నర్దుకుని ఉంచుకుంది కాబోలు మధ్య హాల్లో పెట్టింది. దాని లోని బట్టలన్నీ తన సిరిపాలెయ్యాలనిపించింది. రామానికి సుజాతకి ఈ బుద్ధి ఎలా వచ్చిందో? ఆడవాళ్ళ స్వభావాలు చిత్ర విచిత్రాలు సమిమానికో తీరు. లవాం చెబ్బతినగా ప్రక్కమీద కదల్లు మూసుకు పడుకున్నాడు. తెల్లవారితే కోపం పోతుందనుకున్నా సుజాత ఏం మారలేదు.

మధ్యాహ్నం బస్సుకి వెళ్తానని చెప్పడానికి వచ్చింది సుజాత.

రామం కిటికీదగ్గర నుంచుని చూస్తున్నాడు బయటికి.

"నేను మధ్యాహ్నం వెళ్తున్నాను"

ఎక్కడికి? రామం వెనక్కి తిరగకుండా అన్నాడు. సుజాత కోపం అవధులు దాటింది

"సుజాతా నేనొకటి చెబుతాను నీ ఇష్టానికి వ్యతిరేకంగా ఇక్కడ పడి ఉండమనటం లేదు. మనిద్దరి మధ్యా తప్పు ఒప్పులు ఉడొచ్చు. కాని వాటిని పరిదిద్దుకోవడం నేర్చుకోవాలి బజారున పడితే అపహాస్యం పాలుకావడం తప్ప మరో ప్రయోజనంలేదు. ఉద్రేకంలో చేసుకున్న పనికి తరువాత ఫలితం ఉండకపోవచ్చు. అయినా నీకు తెలియకుండా ఉండదు నీ ఇష్టం. ఈ ఇంటి ద్వారాలు నీ కోసం తెరిచేఉంటాయి" సమాధానానికి ఎదురుచూడకుండా వెళ్ళిపోయాడు.

సుజాత కుర్చీలో కూలబడిపోయింది. ఇటువంటి అనునయ వాక్యాలకు లొంగిపోకూడదు. తెలిసిరావాలి. కఠిన మనస్కు అవడానికి ప్రయత్నిస్తూ మరో పనిలో నిమగ్నురాలయింది.

అప్పుడే సుజాత వచ్చి రెండు నెల్లవుతోంది. ఆ భర్త పోయారు తండ్రి అల్లుడు మాటెత్తితేనే ముఖావంగా ఉంటోంది. తల్లి తెల్సుకోవడానికి ప్రయత్నించి విఫలురాలయింది. తల్లి తండ్రి అనుకునే మాటలువిని సుజాతకి ఒళ్ళుమండింది. తనేం గతిలేక వచ్చిందనుకున్నారా? ఛీ ఛీ తనకప్పుడే పరాజయం రామం దగ్గరనుంచి ఉత్తరంరాలేదు. ఉద్యోగం చేసుకుంటేసరి.

కూతురి కోర్కెచిని మరింత నిర్ఘాంతపోయారు సుబ్బారావుగారు అల్లుడికి కూతురికి మధ్య ఏదో వచ్చి ఉంటుందనే అనుకున్నారు.

"ఉండమ్మ సుజాతా! నేను అల్లుడికి ఉత్తరం వ్రాస్తానుండు, నీకు ఉద్యోగం ఏమిటి? పిచ్చి పిచ్చి ఆలోచన్లు చేయకు"

అల్లుడితో మాట్లాడివచ్చిన సుబ్బారావుగారికి కూతురి పరిస్థితి మరింత చిరాకు తెప్పించింది.

"నీకు అంతకష్టంగా ఉంటే నేను యిక్కడికి [illegible] ఇక్కడ నీ ఇష్టం. కూడా తొక్కకు "సుజాత కోపంగా అరిచింది. మాట్లాడకుండా ఊరుకున్నారు తల్లి తండ్రి కాని ఉద్యోగానికి మాత్రం ఒప్పుకోలేదు సుబ్బారావుగారు ఊరుపోక క్లబ్‌లో మెంబరుగా చేరింది సుజాత. క్లబ్ వాతావరణంలోకొద్దిగా ఆలోచన్లుతగ్గిపోయాయి వివిధ వ్యక్తులలో పరిచయం, స్నేహం అన్నీ స్వర్గంలో ఓల లాడించాయి. మొత్తానికి తీరికలేకుండాదొర్లిపోయింది. కాలం.

సంక్రాతికి అల్లుడ్ని పిలిపిద్దామనుకొన్న సుబ్బారావుగారికి "రాలేనని" రామం ఇచ్చిన సమాధానం నిరాశ పరచింది. తేలిగ్గా ఊపిరి పీల్చింది సుజాత. సుఖంగా వెళ్ళిపోతున్న జీవితం ముళ్ళ దొంతల్లోకి నడిపించడం తెలివైన పద్ధతి కాదనుకొంది. బలిష్టమైన కాంపురుమని ఇనుపచేతుల పై ఆధారంతో అమాయకంగా అంచులు దాటి పైకి పోవడానికి ప్రయత్నిస్తూ దిగజారి పోయింది.

"సుజా" ప్రియమైన పిలుపుకి ఉలిక్కిపడింది సుజాత. సంతోషంతో ఒక్కపరుగులో వెళ్ళి తలుపు తీసింది.

"ఏం సుజా కులాసానా? హేమ నవ్వుతూ పలకరించింది. హేమా! నిన్నే మరాలై పోయింది సుజాత. నిజంగా హేమేనా? కళ్ళు నలుముకుంటూ చూసింది. తను కలగంటోందేమో?

"ఏమిటే అట్టా చూస్తావే నేను హేమని" రేయిగుంజుతూ నవ్వింది హేమ. కోటి వెన్నెలలు విరిశాయి ఆ నవ్వులో.

"హేమా! చాల మారిపోయావు సుమా! నమ్మలేకుండా ఉన్నాను"

అబ్బ అప్పటి హేమకు ఈ హేమకు పోలికే లేదు. గట్టిగా బిగించి జడవేసింది. పెద్ద కుంకుమ బొట్టు. నేత చీర కొట్టొచ్చినట్లున్నాయి. పచ్చగా పసుపుతో రుద్దినట్టుగా ఉంది హేమ మొఖం జడ చివర రిబ్బను కురచగా హేమ నడుమును తప్పించుకుని చూస్తోంది!

హేమ చిరునవ్వుతో తలవంచింది "ఏం మాలాను? ఎదురు ప్రశ్న వేసింది. నే చెప్పదల్చలేదు. అద్దంలో చూసుకో అమ్మాయిగారి "పేమం" గోడనున్న అద్దం తీసి ఇస్తూ అంది సుజాత.

అది అలా ఉంచవే రోజూ చూడ్డం లేదూ? ఏమిటి? ఏదో పరిస్థితిని బట్టి మారుతూ ఉంటాము" నవ్వుతూ అంది హేమ.

హేమ భర్తకి కూడా అలంకారాలంటే ఇష్టం లేదుట. ఏవైనా చూస్తే "నీవు చదువుకున్న దానివని తెలియకపోతే [illegible] అనుకుంటారుట" అనను అంతలా పురుగులాగా తినిపారేస్తుంటే తను మాత్రం ఎట్లా భరించగలుతుందో? సుజాతకి ఆశ్చర్యమేసింది. హేమ ఆత్మ హారంటికి వెళ్ళి మూడు నెల్లుకాలేదు. అప్పుడే మార్పా? హేమపరిస్థితికి దగ్గర చూస్తే రామం ఎంతో మెరుగ్గా అనిపించాడు. "ఛీ ఛీ హేమకు బుద్ధిభ్రష్ట అడుగులకు మడుగులొత్తుతూ బానిసగా బ్రతకడం తనకు లేశ కాదనుకొంది.

ఏమిటే ఆలోచిస్తున్నావ్? హేమ పిలుపుకు తేరుకుంది సుజాత.

ఏంలేదు నీ గురించే. ఏమిటీ ఇంవఅక స్మాత్తుగా మారిపోయావేమిటా? అని

ఊరికే అలా అనకు సుజా ఏదోసమయాను కూలంగా నడిచి పోతేసరి సంతానాన్ని సుఖవంతం చేసుకోవడం కంటే కావలసిందేముంది.

సుజాతకి ఏం మాట్లాడ బుద్ధికాలేదు ఏం మాట్లాడాలో తోచలేదు. చెలాకీగా ఉండే హేమ మూగదైంది. బట్టలంలో పసిద్ధి కెక్కిన హేమ అందు పట్టలో దిగరుడుపు బాది. మూడు నెల్లల్లోఎంత భేదం రాతిని రాతిగా మార్చినట్లు పరవళ్ళు తొక్కుతూ పరిగులెత్తే సెలయేరు నీళ్ళలాగా నెమ్మదిగాప్రవహించేరాహాసి ఆయింది. సరిగా ఏమి అనుభవించి హేమ అనుభవించి ఉండాలి తనో? సంవత్సరం నుంచి భర్తతో కాపురంచేస్తున్నా చిన్నతనం వదలలేదు పోయింది. లేనిపోని అపార్థాలతోపరిపారం పాడు చేసుకొంది. పుట్టిని చూసి సక్కి వారి పెట్టుకున్నట్లు హేమ అనిపిస్తుంది. ఆడంబరాన్ని చూసి శాశ్వతమనుకొంది. నీరసంగా అయిపోయింది. సుజాతకి హేమ ఏమిటో తెలుతోంది. ఏమి వినిపించడం లేదు ఇనకి. అంతా తనవి వ్యక్తులు పోట్లగులై పెద్ద కార్చిచ్చుఅవుతున్నాయి

సుజా! మాయింటికి రావే! మావారికి కూడా చూపిస్తాను.

సుజాత బయలుదేరింది

హేమ భర్త అంత అందగాడేమీకాదు మామూలుగా ఉన్నాడు చదువు కున్న భాయలే లేవు. పూర్వకాలపుఆలోచనాలు జీర్ణించుకు పోయిన వ్యక్తిలా ఉన్నాడు అతని ముందు నిలబడితే హేమ వెయ్యి రెట్లు నయం. నవ్వుతూ పలకరించాడు అతిథి. ఛీ భార్యను అలా లొంగదీసి పానిస చేసుకున్న వ్యక్తి ఒకవ్యక్తేనా? అనిపించింది. అందరిలోమాట్లాడుతున్నా వారిద్దరూ చూసుకునే చూపులునవ్వులు భరించలేకపోయింది. సుజాత మొట్ట మొదటి సారిగా ఒంటరి దానిని అనిపించింది. ఆమెకు.

వెళ్లాను హేమా! క్లబ్‌కి వెళ్లాలి. చేతికి ఉన్న వాచ్‌ను చూస్తూ గర్వంగా అంది సుజాత. తన నిర్లక్ష్యాన్ని చూసి యిన హేమ బాధపడుతుందనుకుంది. అటువంటి భాయలే లేవు హేమలో.

ఇదివరకు ఎన్నోమాటలు మాట్లాడింది కాని యిప్పుడు ఏం మాట్లాడాలో తోచడంలేదు. హేమ ఎలా ఉండగల్గుతోందో? పెద్ద సమస్య అయిపోయింది సుజాతకి తనకన్నా చదువుకొన్నది. నవనాగరిక [illegible] చేస్తుందేమో అని హేమ అట్లా ఉంటే తను పుట్టింటికి వచ్చిపోయిడమా? తన ఆలోచన్లకి తనకే విసుగొచ్చింది. ఏమైనా సరే రామం దగ్గరనుంచి ఉత్తరం రావాలి వెళ్ళాలి అని నిర్ణయించుకుంది.

సుజాతగారు! సినిమాకి వెళ్దాం వస్తారా? కూలింగ్ గ్లాసెస్‌ను చేతిలో పట్టుకుని ఊపుతూ వచ్చింది సుమిత్ర.

ఏ సినిమా?

"బెస్ట్ హార్" పిక్చర్‌కి వెళ్దాం. మేరీ వాళ్ళుకూడా వస్తున్నారు.

"సారీ సుమిత్రా రేపేగదూ సంక్రాంతి ఇంట్లోకాస్త పని ఉంటుందేమో"

"ఆరెరె మీరు చేసేదేముండంది. అలా హేపీగా వెళ్ళొద్దాము. మీ పని మనిషి ఉందిగా? నాకైతే ఈ పండగలన్నా, పండగ పనులన్నా మహాచిరాకు

సుజాతకి విసుగొచ్చింది. ఛీ ఛీ రౌడీ మూక. వీళ్ళలో తమ ఇన్నిరోజులూ ఎలా తిరగగల్గిందో, హేమకీ, వీళ్ళకి పోలికెక్కడా?

"రాలేనండి. ఇవాళ నా ఫ్రెండ్ ఒకరొస్తాయి వచ్చింది. భోజనానికి రమ్మన్నాను" విసుగును దాచుకుంటూ అంది.

"ఓ! అలా చెప్పండి. అదా? ఆ క్రొత్త ఫ్రెండ్ ఎవరండోయ్! సరే వెళ్తాను" విషపుచూపు ఒకటి విసిరి తడి తడిగా వెళ్ళిపోయింది సుమిత్ర.

"సుజాతా అవమానంగా చూసింది. ఆమె వెళ్ళినవేపు."

సుజాతకి మరీ పిచ్చెక్కుతున్నట్లున్నది తన కేది వచ్చినాఅంతే. అప్పుడంతే హేమ అదృష్టాన్ని చూసి అసూయపడింది. ఇప్పుడు హేమ సంసారపు శాంతినిచూసి బాధపడుతోంది. శాంతిలేకుండా ఉంది. ముఖంమీద చేతులు కప్పేసుకుని ఆలోచిస్తూ పడుకొంది సుజాత.

"సుజా" మెల్లిగా చేతులు విడదీస్తూ వెళ్ళను." హేమ చేతిలోని తన చేతిని విలిచింది హేమ. సుజాత కళ్ళు కన్నీటిలో నిండిపోయినయి.

హేమ సంగారు సడిపోయింది ఏం? అలాఉన్నావ్?

అబ్బే ఏంలేదు ఊరికేవడుకోబ్బాను ఉడు వస్తా?

హేమ నిశ్చాంతపోయి చూస్తూ నిల్చుంది సుజాత వెళ్ళినవేపు.

ఏమిటోనమ్మా అర్థంగాదడం లేదు ఇదేమో ఏమీ చెప్పదు అల్లుడేమో ఏమనడు. నిరో నర్దిరామన్నా అర్థదు పట్టువలగా ఉన్నారు" సుజాత తల్లి అన్నమాటలు గుర్తుకు వచ్చాయి హేమకి

సుజాత మొలం కడుక్కుని వచ్చినా కళ్ళు ఉప్పిడబ్బాయి.

సుజా నీచో వెళ్ళాద్దాము వస్తావా? [illegible]..... సుజాత ఆగిపోయింది. లేదుల. ఆయన నేనొహిటలు ఎవరో అక్కడ ఉన్నారుట. వాళ్ళందరూ కలిసి పిక్నిక్‌కి వెళ్ళారు. తెలిసా [illegible] అనరులే"

అరగంటక్కల్లా బయల్దేరారు ఇద్దరూ దారిలో మాట్లాడలేదు ఎవరి అలోచన్లు వాళ్ళకి పరిబొనుస్తున్నాయి. హేమకు తనేమని చెబుతుంది. మిన్నుచూసి భ్రమపడి అయిలో పోట్లాడి వచ్చానని చెబుతుందా? మనవాళ్ళ అభిప్రాయాన్ని సహించలేని చెబుతుందా? సుజాత అలోచన్లతో సతమతమవుతోంది

"ఎప్పుడూ నీ ప్రయాణం" హేమ సూటిగా అడిగేసింది.

ఇంకా సం అనుకోవటంలేదు!

అదేమిటి. నవ్వొచ్చి చాలారోజులయిందటగా!

ఎవరు చెప్పారు.

ఎవరూ చెప్పక్కర్లేదు లేవే! తెలికుండా ఉంటుందా? అయినా ఏమిటో నాతో చెప్పవూ?

చెప్పడాని కేముంది. వెళ్ళాలనిపిస్తే వెళ్ళాను. వెళ్ళడం ఇష్టంలేదు. ఇక్కడ ఉండలేక పోవడమే గొప్పగాని. విడిచిపెట్టి ఉండటం స్త్రీ ధర్మంగారు."

చెళ్ళున కొట్టినట్టయింది సుజాతకి.

"ధర్మవిన్నాలు వల్లించటం అందరికీ చేతనవును. ఎప్పుడో ఎవరో చేశారని కట్టుకున్న వాడి అడుగులకు మడుగులొత్తుతూ ఆత్మగౌరవం నేను చంపుకోలేను" సుజాత కోపం తారస్థాయికి వెళ్ళిపోయింది.

ఇందులో ఆత్మగౌరవానికి [illegible] ఏముంది? భర్త అనురాగంతో ఆజ్ఞావిం

(మిగతా 8వ పేజీలో)

## ముల్క్‌రాజ్

# వాణిజ్యభూమి

# 1965లో తీవ్రఒత్తిడులకు గురైన దేశ ఆర్థిక వ్యవస్థ

బొంబాయి డిసెంబరు 31

వర్తమాన (1965) సంవత్సరకాలంలో వ్యవసాయరంగంలో పరిస్థితులు గడ్డుగా ఉండడం, పాకిస్తాన్‌తో సాయుధ సంఘర్షణల ప్రభావంతో దేశంలో ఆర్థిక పరిస్థితి అనేక ఒత్తిడులకు, ఒడుదుడుకులకు గురైయింది.

విదేశాల నుండి సహాయం లభించడంలో అనిశ్చిత పరిస్థితులు ఏర్పడంతో విదేశాలతో ఇచ్చి పుచ్చుకునే వ్యవహారాలు దెబ్బతిని పారిశ్రామిక అభివృద్ధి కుంటుపడింది. ఎగుమతులు పెరగకపోవడం, ధరలలో పెరుగుదల ధోరణి కూడా ఈ పరిస్థితికి దోహదమైనాయి.

గత సెప్టెంబరులో పాకిస్తాన్ మన దేశంపై దాడిజరపడం, చైనాతో పాకిస్తాన్ కలుసుకోవడం వగైరా దేశంలోని ఆర్థిక విధానాన్ని రక్షణావసరాలకు, రక్షణశాఖఅభివృద్ధికి అనుగుణంగా మార్పులు చేయడం జరిగింది.

## పారిశ్రామిక రంగం

ఈ సంవత్సరం పూర్వార్థ భాగంలో పారిశ్రామిక రంగంలో ఉత్పత్తి రేటు శాతం చొప్పున అభివృద్ధి చెందగా ఉత్తరార్థ భాగంలో కుంటుపడింది. నాలుగవ ప్రణాళికా కాలంలో నిర్దేశించబడిన 11 శాతం లక్ష్యానికి ఇది తక్కువగావుంది.

## వ్యవసాయరంగం

1964-65 సంవత్సర కాలంలో వ్యవసాయ రంగంలో ఉత్పత్తి 884 లక్షల టన్నులు కాగా 1965-66 సంవత్సరంలో ఉత్పత్తి ఆశాజనకంగా లేదు. ఖరీఫ్ పంటలో సుమారు 100 లక్షల టన్నులని అంచనా. రబీపంట మంచి నలు తృప్తికరంగాలేవు. అనావృష్టి దృష్ట్యా దేశం మొత్తం మీద ఆహారపరిస్థితి గడ్డుగాఉండి తీరుతుంది. అమెరికా నుండి 150 లక్షల టన్నుల గోధుమలు సరఫరా చేయడానికి నిర్ణయం జరగడం వల్ల ఈ పరిస్థితి కొంతవరకు మెరుగుపడవచ్చును. పైగా సగటులలోను పట్టణాలలోనూ రేషనింగ్ ప్రవేశపెట్టే సన్నాహాలు జరుగుతున్నాయి.

బియ్యం:- 1963-64 సంవత్సరకాలంలో 369 లక్షల టన్నులు ఉత్పత్తి కాగా 1964-65లో 397 లక్షల టన్నులు ఉత్పత్తి జరిగింది.

గోధుమలు.—1963—64లో 97 లక్షల టన్నులు ఉత్పత్తికాగా 1964-65లో 120 లక్షల టన్నులు ఉత్పత్తి అయింది.

## పప్పుదినుసులు

1963-64లో పప్పుదినుసులు 60 లక్షల టన్నులు ఉత్పత్తికాగా 1964-65లో 74 లక్షల టన్నుల ఉత్పత్తి జరిగింది.

## నూనెగింజలు

గత సంవత్సరంలోకంటె 1965-66 లో నూనెగింజల సరఫరా, తద్వారా నూనెలఉత్పత్తిలాభాలు తక్కువగా ఉంటూందని అంచనా, వెరుసెనగ 1964-65 లో 62 లక్షల టన్నులు ఉత్పత్తికాగా 1965-66లో 20 నుండి 25 శాతం మేరకుతగ్గుతుందని ఇప్పటి అంచనా అయితాలు. అవిసెలు విషయంలో అధికార వివరాలు లేకపోగా వాణిజ్య వర్గాల అంచనా ప్రకారం 1964-65లో ఉత్పత్తి హెచ్చు స్థాయిలో ఉండవచ్చు.

## పత్తి

ప్రత్తి ఉత్పత్తి 1964-65లో 69 లక్షల 50 వేల బేళ్లు కాగా 1965-66లో వాణిజ్య వర్గాల అంచనాల ప్రకారం 52 లక్షల బేళ్లు ఉంటుంది.

## జనుము

జనుము ఉత్పత్తిలో ఒక లక్షబేళ్ళ మేరకు తగ్గుదల కనబడి 1964-65 లో 60 లక్షల 79 వేల బేళ్ళ మేరకుఉత్పత్తి జరిగింది.

## ఎగుమతులు

ఎగుమతులలో పెరుగుదల ధోరణి నిలబడలేదు. 1965 సంవత్సరం ఎప్రిల్ ఆగస్టు కాలంలో మొత్తం ఎగుమతుల విలువ ₹14 కోట్ల రూపాయలు కాగా అంతకు ముందు సంవత్సరంఅదేకాలంలో 326 కోట్ల రూపాయిల మేరకు ఎగుమతులు జరిగాయి.

## ధరల సూచీ

ఈ సంవత్సరంలో కూడా ధరల పరిస్థితి ఒక పెద్ద సమస్యగానే ఉంది. ఉత్పత్తి సరఫరా బాగా తక్కువగా ఉండడంతో ఆహారధాన్యాలు, వంటనూనెలు పారిశ్రామిక ముడిపదార్థాల ధరలలో పెరుగుదల ధోరణి ఈ సంవత్సరంలో అధికభాగం కనబడింది.

టోకు ధరల సూచీ (1952-53లో 100) 1964 డిసెంబర్‌లో 159.2 కాగా ఈ సంవత్సరం డిసెంబరులో 170కి పెరిగింది.

## స్టాక్ మార్కెట్

ఆర్థిక పరిస్థితి గడ్డుగా ఉండడం, కరెన్సీ కొరత, విదేశమారక ద్రవ్యం కొరతల ప్రభావం వలన షేర్లలో కొనుగోలు తగ్గిపోయింది. షేర్లధరలు తగ్గడమేకాక వ్యాపారంకూడా చాలా తగ్గిపోయింది. ఇంతేకాక ముడిపదార్థాల కొరత, దిగుమతుల నిర్బంధాలమూలంగా పరిశ్రమల యంత్రపరికరాలకొరత, రిజర్వ్‌బ్యాంక్ రుణాల విషయంలో క్రొత్త నిబంధనలుకూడా షేర్లధరలలో తగ్గుదలకు దోహదమిచ్చాయి.

జీవితభీమా కార్పొరేషన్ యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా మద్దతులు లభించి ఉండక పోయినట్లయితే షేర్ల ధరలలో తగ్గుదల మరింత ఎక్కువగా ఉండేది.

| కంపెనీ | డిసెంబరు 24 1964 | డిసెంబరు 24 1965 |
|---|---|---|
| టాటా ఆర్డినరీ | 147-50 | 136-50 |
| ఇండియన్ బరన్ | 25-85 | 23-32 |
| బొంబాయి డైయింగ్ | 57-80 | 51-00 |
| సెంట్రల్ ఇండియా | 95-50 | 44-50 |
| సెంచరీ | 579-00 | 485-50 |
| ఇండియా యునైటెడ్ | 19-28 | 6-40 |
| కోహినూర్ | 322-00 | 246-00 |
| స్టాండర్డ్ | 604-00 | 361-00 |
| స్వదేశీ | 264-50 | 187-00 |
| ఎ. సి. సి. | 158-00 | 146-75 |
| తేలావూర్ సుగర్ | 229-50 | 168-10 |
| బొంబాయిబర్మా | 55-50 | 40-10 |
| నేషనల్ రేయాన్స్ | 370-50 | 875-00 |
| హిందుస్తాన్ మోటార్స్ | 16-76 | 14-44 |
| ఇండియా | 15-68 | 12-24 |
| టెల్కో | 272-00 | 208-00 |
| బంగాలీ నేషనల్ బ్యాంకు | 20-28 | 19-28 |
| న్యూఇండియా అస్యూరెన్స్ | 51-50 | 53-00 |


## ఈరోజున చూసుకో వచ్చు-రేపు వేలం

మదీనా బిల్డింగ్ వెనుక వైపునవున్న మదీనా ఆక్షన్ హాలులో. దేవిది "అయినా మహల్" కు చెందిన 15'×9'×18' - 10'×9×13' సైజుగలబాణ్యామైన రంగూన్ టేకుకర్ర రూలాలు 8'×8'×6' సైజు రూలాలు (భామ్) 13'×2'×6' రస్తాలు, తలుపులు, కిటికీలు పార్టిషన్లు, పాలిషర్ రాళ్లు గ్రిల్లు పోపాలెట్టు, ఆఫీసు కుర్చీలు, బల్లలు, రాక్సు, డ్రెస్సింగ్ టేబుల్సు, స్టాండు, ఫొటో ఫ్రేమ్‌లు, బోర్లు, చెప్పుల్సు స్టాండ్సు, రెడీమేడ్ దుస్తులు, బట్టలు, కట్ పీసులు, తివాసీలు, డర్రీలు, సైకిళ్లు గ్రామఫోన్లు తదితర గృహోపకర వస్తువులు ఆదివారం జనవరి 2వ తేదీన ఉదయం 10 గంటలనుంచి వేలం వేయబడును.

మహమ్మద్ మహబూబ్
(కె. శే. హాజీమహమ్మద్ చాంద్ కుమారుడు)
ప్రొప్రయిటర్ : మదీనా ఆక్షన్‌హౌస్
గవర్నమెంట్, పబ్లిక్ ఆక్షనీర్స్
ఫోన్ : 43977

## ట్రెయినింగ్

మంచి ఉద్యోగావకాశములుగల టెలిగ్రఫిస్టులుగాను టెలిఫోను ఆపరేటర్లుగాను శిక్షణనొందుటకు PUC; HSC; SSLC; Metric; Pass or Failed విద్యార్థినీ విద్యార్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. పూర్తి వివరములకు 0.75 న. పై M. O. పంపవలెను

A. C. Chowdery,
U.T.F. COLLEGE,
(Regd. by Govt.)
Near Akarapugudi, Station Road,
WARANGAL A.P.

## సాధ్యపడని వ్యాధులచే రక్తహీనులైన స్త్రీ పురుషులకు శుభవార్త

ఈ ఫొటోలో గల వ్యక్తి తమ జబ్బుతో శరీరము తిరిగి తమ పూర్వస్థితి శరీరమును పొందవలెనన్న విశ్వమానవ కెక్కి 24సంవత్సరముల అనుభవము కల్గిన డా॥ రానా గారితో కలిసి సంతృప్తి తొంది. కొత్త ఆరోగ్యం పొందండి. వ్యాధి ఏ కారణము వల్ల వచ్చినా పలే నపుంసకత్వానికిహస్తప్రయోగానికి ప్రత్యేక మూలికాతయ మన్మథము లో చికిత్సపొందండి వీర్యస్కలనము అపుళక్తి పొందండి శరీరమంతా బలహీనత (పైల్స్) ఒకవారములో నివారణ ఇంకా స్త్రీలకు బహిష్టు సంబంధమైన అనేక బాధలు జబ్బులు డా॥ రానా శ్రద్ధతో పరిశీలించగలరు. అత్యుత్తమమైన వైద్యసలహా నివ్వగలరు బిజిలీలో కూడా చికిత్స జరుపబడును చికిత్స రహస్యముగా నుంచబడును

వేళలు: ఉ॥ గం 8 నుండి 1-00 వరకు సా॥ 4నుండి 8వరకు

రానా క్లినిక్
వై. యం. సి. ఎ బస్ స్టాండు ఎదుట
బాగాయతగూడ, హైద్రాబాద్

శృంగేరీ పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకరాచార్య గురువారంనాడు నగరానికి వచ్చినప్పుడు దేవాదాయశాఖ మంత్రి, మేయర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, దేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్ ఆయనకు స్వాగతం చెప్పినప్పటి దృశ్యం.

## సోమవారంనాడు ప్రధాని శాస్త్రి తాష్కెంట్ ప్రయాణం

బొంబాయి, డిసెంబర్ 31 (పి.టి.ఐ)

ప్రధాని లాల్ బహాదుర్ శాస్త్రి పాకిస్తాన్ ప్రెసిడెంటు అయూబ్ ఖాన్‌తో తాష్కెంటులో చర్చలుజరిపే నిమిత్తం ఢిల్లీనుండి సోమవారంనాడు ఎయిర్ ఇండియా బోయింగ్ విమానంలో బయలుదేరుతారని ఇక్కడ శాంతాక్రుజ్ విమానాశ్రయ వర్తమానంవల్ల తెలుస్తోంది

ప్రధానిశాస్త్రి ప్రయాణానికిఎయిర్ ఇండియా జెట్ విమానం "మహాలు"ను ఆయత్తంచేస్తున్నారు.

ప్రధాని ఆయనబృందం ప్రయాణం చేసే విమానంలోనే, మొదట నిర్ణయించిన తేదీకంటె ఒకరోజు ముందుగా ప్రారంభమౌతుంది ప్రధాని సౌకర్యార్థం ఈ మార్పు జరిగింది.

సోమవారం ఉదయం 6.45 గంటలకు జెట్ విమానం శాంతాక్రుజ్ నుండి బయలుదేరి, పాలం విమానాశ్రయంలో ఉదయం 9-30 గంటలకు, శ్రీ శాస్త్రి ఆధ్వర్యబృందంతో తాష్కెంటుకు పయనిస్తుంది.

పాకిస్తానీ గగనతలం తగలకుండా జెట్ విమానం పయనించి, తాష్కెంట్‌కు 6 గంటల 30 నిమిషాలలో చేరుతుంది.

కెప్టెన్ ఆర్. వి. గేజే. విమాన చోదక నిర్వహణకు నాయకత్వం వహిస్తారు. పైలటు జె. ఎస్. బాట్లివాలా విమానయానంలో తోడ్పడుతారు.

## కర్నూలు కోఆపరేటివ్ స్టోర్స్ డైరెక్టర్ల ఎన్నిక

(ఆంధ్రభూమి విలేకరి)

కర్నూలు, డిసెంబరు 31

శ్రీయుతులు యస్. రామలింగయ్య సి. యం. పుల్లయ్యవర్మ, భీమిశెట్టి, వెంకట రామయ్య, వి. రామకృష్ణ బి. యస్. రామారావు, అనంత శ్రీరాములుశెట్టి, యస్. సుబ్బరాయగుప్త, మొన్న ఆదివారంనాడు జరిగిన ఎన్నికలలో స్థానిక హనుమాన్ కోఆపరేటివ్ స్టోర్సు డైరెక్టర్లుగా ఎన్నికైనారు.

ఈ ఎన్నికలకు మొత్తం 14 మంది అభ్యర్థులు తమ అభ్యర్థి పత్రాలను దాఖలు చేశారు. అయితేఆసమావేశ సభ్యుడు శ్రీ పాలాది రామయ్యకృపి వల్ల పదిగురు అభ్యర్థులు పోటీనుండి విరమించుకున్నందున. ఈ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. వీరు ఒక సంవత్సరం పదవిలో ఉంటారు.

# స్వాతంత్ర్య రక్షణకు స్వయం సమృద్ధి

## యూనివర్సిటీ విద్యార్థుల జాతీయ మహాసభలో మంత్రి పట్టాభిరామన్ ప్రసంగం

వాల్తేరు, డిసెంబర్ 31

పాకిస్తాన్‌తో ఇటీవల సాయుధ సంఘర్షణ, విదేశ సహాయంపై విశేషంగా ఆధారపడుటంవల్ల కలిగే ప్రమాదాన్ని గురించి మంచి గుణపాఠం నేర్పినదని ముఖ్యంగా రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధన అత్యంతావశ్యకమన్న విషయాన్ని భారతదేశం గట్టిగా గుర్తించినదనీ, కేంద్ర రేడియో, సమాచార ఉపమంత్రి శ్రీ వి. ఆర్. పట్టాభిరామన్ విశ్వవిద్యాలయ విద్యార్థుల జాతీయ మండలి 12వ మహాసభలో ప్రసంగిస్తూ, చెప్పారు. పాదుపరితనం ప్రజలందరి జీవిత లక్ష్యంగా పరిణమించినదని జాతీయ స్థాయిలోనూ, ప్రభుత్వ స్థాయిలోనూ పొదుపరితనాన్ని విధిగా పాటించాలనీ ఆయన ఉద్బోధించారు.

రక్షణ రంగం తర్వాత వ్యవసాయ రంగమే అత్యధిక ప్రాధాన్యం సంపాదించుకున్నదనీ, దేశరక్షణకేగాక, స్వేచ్ఛగా వ్యవహరించడానికి కూడా ఆహార రంగంలో స్వయం సమృద్ధిని సాధించడం అత్యంతావశ్యకమని శ్రీ పట్టాభిరామన్ పేర్కొన్నారు. అదేవిధంగా మన పరిశ్రమల పురోభివృద్ధి కృషిని మాత్మదృక్పథంతో నిర్వహించాలనీ, రక్షణ వ్యవస్థలో, ప్రత్యక్ష, పరోక్ష సంబంధాలుగల పరిశ్రమలకు కూడా అత్యధిక ప్రాధాన్యం లభించినదని ఆయన అన్నారు.

## యువజనుల పాత్ర

ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో యువజనుల పాత్రను గురించి ప్రస్తావిస్తూ, పరిపాలనా బాధ్యతలను, ప్రభుత్వ బాధ్యతలను చేపట్టడానికి యువజనులు సంసిద్ధులు కావాలనీ ఈ లక్ష్యాల సాధనకు వారికి మహత్తరమైన అవకాశాలున్నాయనీ ఉపమంత్రి చెప్పారు.

దేశ ఆహార పరిస్థితిని గురించి చెపుతూ, ఈసారు మన దేశంలో 890 మిలియన్ల ఎకరాలలో పంట వేయబడుతున్నదనీ, అయితే 70 మిలియను ఎకరాలకు మాత్రం నీటివసతి ఉన్నాయనీ, దేశంలోని పంట ఉత్పత్తిని బట్టి తలకు రోజుకు 18.2 ఔన్సుల ఆహారం లభిస్తున్నదనీ, దిగుమతి చేసుకునే ఆహార ధాన్యాలవల్ల తలకు రోజుకు మరో 1.3ఔన్సులలభిస్తున్నాయని, అంటే మొత్తం 14.5 ఔన్సులఆహారధాన్యాలు రోజుకు, మనిషికి లభిస్తున్నాయని ఆయన చెప్పారు.

మన దేశంలో పండిన పంటతోనే సరిపెట్టుకోడానికి మనం ప్రయత్నించాలనీ అందుకు ధాన్యసేకరణ, పంపిణీలకు మనలో కొంత క్రమశిక్షణ అవసరమని శ్రీ పట్టాభిరామన్ ఉద్బోధించారు.

## సాహసోపేతమైన పథకం

పాకిస్తానీ దురాక్రమణను ప్రతిఘటించడంలో దేశ ప్రజలు ప్రదర్శించిన పరిపూర్ణ సమైక్యతా సహకారాలను పేర్కొంటూ, ఈ విపత్కర పరిస్థితిలో మనం ధైర్య స్థైర్యాలతోకూడిన విధానాన్ని అనుసరించడంవల్లనే మన ఉదాత్త లక్ష్యాలను ప్రపంచ దేశాలు గుర్తించ గలిగాయనీ, భారత ప్రజలూ శౌర్య పరాక్రమాలుగల మన జవాన్లూ దేశం యొక్క కీర్తిప్రతిష్ఠలను ఇనుమడింప చేశారన్నారు శ్రీ పట్టాభిరామన్

మనపరిశ్రమలపురోభివృద్ధికి, స్వేచ్ఛాయుతమై ఆర్థిక వ్యవస్థను నెలకొల్పడానికి భారతదేశంచేస్తున్న కృషిని ప్రశంసిస్తూ, ఇక్వెస్టియా పత్రిక 1965 డిసెంబరు 24వ తేదీ సంచికలోప్రచురిత వ్యాసంలోని కొన్నిభాగాలను ఆయన చదివి వినిపించారు. పారిశ్రామిక రంగంలో మనం సాధించిన విజయాలు అవసరాలన్నింటనీ తీర్చలేక పోయినా, ప్రశంసనీయంగా వున్నాయనీ, అంతర్జాతీయరంగంలో మన దేశంయొక్క అధికారం పలుకుబడి బాగా పెరిగాయనీ ఆ పత్రిక ప్రానిందనికూడ ఆయన చెప్పారు.

చతుర్థ ప్రణాళిక తొలి సంవత్సరపు వ్యయం కొంత తగ్గించాలని ప్రకటించినప్పుడు, చైనా దురాక్రమణ తర్వాత 1962 లో నిర్ణయించిన మూడు లక్షలు యిప్పుడు పనికిరావని సూచించడం జరిగినదనీ, రక్షణ రంగంలో నూతన దృక్పథం దృష్ట్యా అభివృద్ధి కృషి మందగించరాదని యిప్పుడు అంతకచ్చితంగా చెప్పవీలులేదనీ, కొన్ని దేశాలతో స్వల్పంగా భిన్నమైన ఆర్థిక పురోభివృద్ధి కృషి అవసరమనీ ఆయన అన్నారు, పాకిస్తానీ దురాక్రమణ, చైనా దురాక్రమణ దెబ్బలపుల ఫలితంగా అభివృద్ధి కృషి స్వరూపం పూర్తిగా మారిపోయిందనీ. పాకిస్తాన్‌లో అమెరికన్ స్థావరాలవల్ల ప్రజాస్వామిక భారతదేశానికి ప్రమాదం అని చైనా ఒక్కసారు ప్రకటించినదనీ, అయితే చైనా యిప్పుడు అవిధంగా అనదనీ, మనఆర్థిక పారిశ్రామిక పురోభివృద్ధి వారిలో ఉత్సుకతను జనింపచేసినదనీ మనదేశం యొక్క పొన్నత్యాన్ని చూచి వారు కుంచించుకు పోతున్నారనీ శ్రీ పట్టాభిరామన్ అన్నారు

స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచీ యిప్పటివరకూ భారతదేశం బహుముఖంగా అభివృద్ధి చెందుతున్నదనీ. ఉదాహరణకు మనరైల్వే వ్యవస్థ 1947లో సర్వసామాన్యంగా వుండేదనీ, ఈనాడు స్వయంపోషకత్వాన్ని సాధించినదనీ, మన దేశంలో తయారవుతున్న రైలింజన్లు, వేగనులు నాణ్యతలో ప్రపంచ ప్రసిద్ధిని పొందాయనీ, మన ఇరుగు పొరుగువారు రాజకీయంగా చేతులు మార్చుకుండా మనం కనిపెట్టిఉంచాలనీ ఆయన చెప్పారు.

"జాగరూకులుకండి! భారత దేశ కీర్తి ప్రతిష్ఠలను ఇనుమడింప చేయండి! అన్న కొత్తనినాదంతో శ్రీ పట్టాభిరామన్ తన ప్రసంగాన్ని ముగించారు.

## సోమల గ్రామంలో కుటుంబనియంత్రణ శిక్షణ శిబిరం

చౌడెపల్లి, డిసెంబర్ 31

చౌడెపల్లి పంచాయతీ సమితిలోని సోమల గ్రామంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో కుటుంబనియంత్రణ శిక్షణ శిబిరంలో డిసెంబర్ 23 తేదీన శ్రీ వి. రామస్వామిరెడ్డి ప్రసంగిస్తూ ప్రస్తుత దృష్టిపరిస్థితులలో కుటుంబనియంత్రణ అవశ్యకతను గురించి వివరించారు.

శ్రీమతి ఎన్. ఎల్. గుప్త అధ్యక్షత వహించారు. సమితి సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్ శ్రీ పి. రామకృష్ణయ్య స్వాగతోపన్యాసం చేశారు. ఈ శిబిరంలో 10 మంది స్త్రీలకు, 50 మంది పురుషులకు మూడురోజులపాటు శిక్షణ ఇవ్వబడింది.

డాక్టర్ కె. వెంకట్రామయ్య, డాక్టర్ ఎం. రామలింగారెడ్డి, శ్రీ బి. మునివెంకటప్ప, ఎం. వెంకటాచలంచారి, ఇ. మునిరత్నం మున్నగువారు ప్రసంగించారు. డాక్టర్ ఎస్. వి. శ్రీరాములు మాట్లాడుతూ "కైఫియ్యత్" అనే వివాదం కుటుంబనియంత్రణ ప్రచారంలో వినియోగించాలని సూచించారు.

శ్రీ వి. రామస్వామి రెడ్డి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. శ్రీ జి. రాజారెడ్డి వందనసమర్పణతో సమావేశం సమాప్తమయింది.

## వ్యోమ పరిశోధనల సందర్భంగా తయారైన కొత్త పరికరాలు

వాషింగ్టన్ డిసెంబర్ 31

వ్యోమయుగంలో అనేక నూతన వస్తువులు ఉపకరణాలు సృష్టిఅవుతున్నాయి. చివరికి పొగత్రాగేవారు ఉపయోగించే పైపులుకూడా పరికరంగా అంతరిక్ష పరిశోధనలతో సంబంధం ఉన్నట్టివే ఈనాడు వస్తున్నవి. నూరుసంవత్సరాలకుపూర్వం జేమ్స్ అల్వా ఎడిసన్ కని పెట్టిన అత్యంత నిరోధక శక్తిగల పదార్థాలతో పైపులు తయారు చేస్తున్నారు. ఈ పదార్థాన్ని పైరోలిటిక్ గ్రైఫైట్ అంటారు.

పొగత్రాగేపైపు తయారుచేయటం అనేది చాల చిన్నవిషయంగా కనుపించవచ్చు. అయితే ఈనాడు అమెరికాలో లభిస్తున్న ఇటువంటి అనేకరకాల వస్తువులుచూస్తే అంతరిక్ష యుగంలో ఈ సంవత్సరం (1965) చాల జయప్రదమైన సంవత్సరం అని తేలుతుంది.

వాతావరణం మార్పులకు ప్రవాహాలకు, రేడియేషన్‌కు తట్టుకొనే కొత్త అల్యూమినియం సిలికేట్ ఒకటి.

ఓడలలోనే ఉపయోగించడానికి మొదట్లో తయారు చేసిన తేలికగా, గట్టిగా ఉండే ప్లాస్టిక్‌లో ఈనాడు రైల్వేటాకు కార్డు తయారు చేస్తున్నారు. ఉక్కుతో చేసే వాటిలో సగంమాత్రమే ఉంటుంది.

మొదట జెమిని మందనంలో విద్యుచ్ఛక్తి సప్లయికోసమని సృష్టించిన పూర్వాయిల్ సెల్లు (ఇంధన ఘటం) అనే సాధనం ఇప్పుడు పలు కార్యాలకు వినియోగిస్తున్నారు. ఈ సెల్లు ఉడజని, ఆమ్లజనిల నుంచి విద్యుచ్ఛక్తిని జనింపజేయగలదు.

బెరీలియమ్ మిశ్రమంలో హోల్ వంటి అనేక కొత్తరకంలోహాలు వచ్చాయి. మామూలు ఉక్కును తినివేసే రసాయనిక పదార్థాలు కలసి ఉంటే సూటెళుద్ధి పనులకు నీటిని ఉపయోగిస్తున్నారు.

రక్షణ అవసరాలపరిశోధనసందర్భంలో మామూలు జీవితంలో ఉపయోగకరమగు అనేక ఉపకరణాలు వచ్చాయి. జెట్ విమానాలు ఇట్టివే. అనేక నూతన లౌహధాలు కూడా ఈవిధంగాలభించినవి.

వ్యోమశాస్త్ర పరిశోధనలవల్ల కొన్ని చాల గొప్ప ఫలితాలు లభించాయి మరొక విధంగా అయితే చాలా కాలం పరకు ఇటువంటివి లభించి వుండవచ్చు. ఇటువంటివాటితో అతి సున్నితమైన పరికరాలు, జీవశాస్త్ర పరికరాలు, విద్యుచ్ఛక్తి ఉత్పాదికాలు, రైడర్స్ కంట్రోలు సాధనాలు మేగ్నెటిక్ టేప్ రికార్డర్లు, అతిసూక్ష్మ ఎలక్ట్రానిక్ భాగాలు ఉన్నాయి.

మానవాభ్యుదయానికి అంతరిక్ష పరిశోధనల ఫలితంగా సాధించిన నూతన ఫలితాలు వ్యాపార ప్రపంచంలో కనీవినీ ఎరుగని అపూర్వ ప్రమాణాలు నెలకొల్పాయి. వ్యోమ యాత్ర సాధనాలు తయారుచేసే కాంట్రాక్టర్లకు విధించే షరతులు అతి కఠినంగా ఉంటాయి. ఇందువల్ల వస్తువాణ్యత ప్రమాణం, మేనేజ్ మెంటు పద్ధతుల్లో మార్పులువచ్చినవి. ఒక మామూలు జెమినివాహనానికి 1,00,000 ఖచ్చితమైన భాగాలను తయారు చేయవలసి ఉంటుంది. వీటిని 100 వేరువేరు కంపెనీలు తయారు చేస్తాయి.

ఈ కొత్త పరిశోధనవల్ల లభించిన అవకాశాలు అపూర్వం. అంతరిక్ష పరిశోధన. దానివల్ల లభించిన అనుభవాలు సాగర గర్భ పరిశోధనవంటి ఇతర అన్వేషణ కృషికి దారితీశాయి. సాగరాలలో అపారంగ నూనె, ఖనిజాలు, ఆహార పదార్థాలు లభించే అవకాశం ఉన్నది.

వ్యోమ సాంకేతిక శాస్త్ర ఫలితంగా నిర్మితమైన 10 డాలర్ల సైపు అనేది గొప్ప సంగతి కాకపోవచ్చు. అయితే ఇంతవరకు ఈ పరిశోధనవల్ల చేలాది నూతన ఉపకరణాలు సృష్టిఅయినవి.

## సైనిక డాక్టర్లకు ప్రత్యేక సౌకర్యాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 31

సైనిక వైద్యదళం తాలూకు ఆఫీసర్ల పని పరిస్థితులను భారతప్రభుత్వం మెరుగుపరచింది. ఆఫీసర్లకుప్రమోషన్లు త్వరగా లభించేట్టు చేయటమే గాకుండా ప్రభుత్వం మొదటిసారిగా "నాన్-ప్రాక్టీసింగ్ ఎలవెన్సు"ను కూడా వారికి మంజూరు చేసింది వేర్వేరు అంశాలలో ప్రత్యేక ప్రావీణ్యం గడించిన స్పెషలిస్టులకు అదనంగా యిచ్చేజీతాన్ని పెంచింది. ఈ తేగాకుండా, సైనిక వైద్య దళంలో అనేక ఉద్యోగాల హోదా పెంచింది.

## మద్రాసురాష్ట్రంలో విద్యుచ్ఛక్తి వాడకంపై సర్‌చార్జి విధింపు

మద్రాసు డిసెంబర్ 31 యునైటెడ్ రాష్ట్రంలోని విద్యుచ్ఛక్తి వినియోగదారులవద్ద మీటర్ రేట్లపై 1శ నుంచి 50 శాతంవరకు సర్‌చార్జి వసూలు చేస్తారు. ఇది 1965 డిసెంబర్ 31వ తేదీతరువాత అమలుకు వస్తుంది.

## అమెరికాలో బంగారం నిల్వల తగ్గుదల

వాషింగ్టన్, డిసెంబర్ 31 (రాయిటర్)

అమెరికాలో బంగారం నిల్వలలో గడచిన 570 లక్షల డాలర్లు తగ్గిపోయినవని డాలర్లను ఫ్రాన్సు బంగారంలోకి మార్చుకొనడమే దీనికి ప్రధాన కారణమని ఫెడరల్ రిజర్వులోర్డు నేడు ప్రకటించింది.


## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
## చీఫ్ రేషనింగ్ ఆఫీసర్ కార్యాలయం
## హైదరాబాద్

1966 ఫిబ్రవరి ఒకటవ తేదీనుండి అమలులోకి వచ్చే చట్టబద్ధమైన రేషనింగ్ ప్రాంతంలో చేరే హైదరాబాద్ మునిసిపాలిటీ, సికిందరాబాద్ కంటోన్మెంట్, ఈ ప్రకటన అనుబంధంలో పేర్కొన్న గ్రామాలలో రేషన్ దుకాణాలను నిర్వహించడానికి "అధికారిక చిల్లర వర్తకులు"గా నియమింపబడటానికి నిర్ణీత ఫారములో దరఖాస్తులు కోరబడుతున్నవి.

అరభంలో ఈ రేషన్ దుకాణాల ద్వారా రేషన్ సరుకులు (బియ్యం గోధుమలు) కాక చక్కెరను కూడా సరఫరా చేస్తారు కాని చక్కెర పంపిణీని ఎప్పుడైనా నిలిపివేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది.

సహకార సంఘాలు కాని ఈ దిగువ అర్హతలు కల దరఖాస్తు దారులు తమ దరఖాస్తులను 1966 జనవరి 8వ తేదీ సాయంకాలం 5 గంటలలోగా హైదరాబాద్, హిమాయత్‌నగర్‌లోని చీఫ్ రేషనింగ్ ఆఫీసర్‌కు చేరేటట్టు పంపవలెను.

1. దరఖాస్తుదారు ఆహార ధాన్యాల వర్తకుల లైసెన్సింగ్ ఉత్తర్వుక్రింద లైసెన్సు పొంది ఉండవలెను.

2. ప్రస్తుతం చలామణిలోఉన్న అమ్మకంపన్ను రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ మార్కెట్ కమిటీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కలిగి ఉండవలెను.

3. ప్రస్తుతమున్న సౌకర్యదుకాణదారుగా, ప్రభుత్వ కంట్రోలు క్రింద గల దుకాణం దారుగా మంచి రికార్డు కలిగి లేదా ఆహార ధాన్యాల వ్యాపారంలో కనీసం రెండేళ్ళ అనుభవం కలిగి ఉండవలెను.

4. 1964-65 సంవత్సరంలో కనీసం 10,000/- రూపాయల విలువగల వ్యాపారం కలిగి ఉన్నట్టు నిటిటి లేదా దినపత్రికలో పబ్లిషికేట్ పొంది ఉండవలెను.

5. ఒక్కసారి కనీసం 50 క్వింటాళ్ళ ధాన్యం నిల్వ చేయడానికి వీలైన స్థల సౌకర్యం కలిగి ఉండవలెను.

6. సివిల్ సప్లయిస్, పప్పుల వ్యవహారాలు లేదా మరే ఇతర శాఖలకు శిక్ష పొందినవారై ఉండరాదు.

7. ఎంపిక చేయబడిన పక్షంలో రు. 1000/- ధరావతు చెల్లించడానికి సిద్ధంగా ఉండవలెను.

8. ఎంపిక చేయబడే పక్షంలో 1-2-66 నుండి రేషన్ దుకాణం నడపటానికి సంసిద్ధులై ఉండవలెను.

ఇదివరకే దరఖాస్తులు ఇచ్చినవారంతా మళ్ళీ నిర్ణీతఫారములలో దరఖాస్తులు ఇవ్వవలెను. ఇదివరకుఅందిన దరఖాస్తులు పరిశీలింపబడవు. ప్రస్తుత సౌకర్యదుకాణాలవారు, ప్రభుత్వకంట్రోలులోని దుకాణాలవారుకూడా రేషన్‌దుకాణాలవారుగా గుర్తింపుపొందదలచినట్లయితే నిర్ణీతఫారములో దరఖాస్తు పెట్టుకోవలెను.

"అధిక చిల్లరవర్తకులుగా" గుర్తింపు పొందదలచిన సహకారసంఘాలు కూడా నిర్ణీతఫారములో హైదరాబాద్ హిమాయత్ నగర్‌లోని చీఫ్ రేషనింగ్ ఆఫీసర్‌కు దరఖాస్తు పంపించాలి. సకలసొసైటీలనీ. సహకారసంఘాల రిజిస్ట్రారుకు పంపవలెను. ఏసహకారసంఘం దరఖాస్తువైనా ఆసంఘంలో కనీసం 500కుటుంబాలకు సభ్యత్వం ఉండి వారు ఆ సంఘం రేషన్‌దుకాణంనుండి రేషన్ తీసుకోడానికి ఇష్టపడితేనే పరిశీలించడం జరుగుతుంది.

ప్రతిదరఖాస్తుకు రు. 2/- కోర్టుఫీజు స్టాంపు అంటించవలెను.

దరఖాస్తుఫారాలను చీఫ్ రేషనింగ్ ఆఫీసర్, హిమాయత్‌నగర్ (టాకీస్‌వద్ద, తిరుపతి దేవస్థానం బాలాజీభవనం దిగువన) హైదరాబాద్ నుండి లేదా డైరెక్టరు ఆఫ్ రేషనింగ్, ఖైరతాబాద్, హైదరాబాద్‌నుండి పొందవచ్చు.

సం. (కె. జయభారతరెడ్డి)
స్పెషల్ 

# వియత్నాం సమస్య పరిష్కారానికి కోసిగిన్ సూచనలు

మాస్కో, డిసెంబర్ 31 (ఎ.ఎఫ్.పి)

వియత్నాం సమస్య పరిష్కారంపై ఉత్తర వియత్నాం జాతీయ విముక్తి దళం అభిప్రాయాలను సోవియట్ ప్రభుత్వం పూర్తిగా సమర్థిస్తోందని ప్రధాని అలెక్సీ కోసిగిన్ నేడన్నారు.

నేటి దాకా 'ఇజ్వెస్టియా' పత్రికలో ప్రకటిస్తున్న జపాన్ ప్రజలకు నందేశంలో జాతీయ భాషణలు ప్రారంభించడానికి ఉత్తర వియత్నాం పెట్టిన షరతులను ఆయన పునరుద్ఘాటించారు. 1. జెనీవా ఒప్పందానికి అనుగుణంగా ఉత్తరవియత్నాంపై దురాక్రమణ చర్యలకు అమెరికా తక్షణం స్వస్తి చెప్పాలి. 2. దక్షిణ వియత్నాం నుంచి సైన్యాన్ని ఆయుధాలను అమెరికా ఉపసంహరించుకోవాలి. దక్షిణ వియత్నాంపై దురాక్రమణను నిలిపివేయాలి. 3. వియత్నాం వ్యవహారాలను వియత్నాంవారే పరిష్కరించుకోవాలి. బయటి వారు జోక్యం పెట్టుకోకూడదు. 4. జెనీవా ఒప్పందం ప్రకారం వియత్నాం ప్రజలే జాతీయత సూత్రాల ద్వారా వియత్నాంను సమైక్యం చేసుకోవాలి.

## ఉత్తరవియత్నాంకు తూర్పు [illegible] మద్దతు

బెర్లిన్, డిసెంబర్ 31 (ఎ. పి.)

ఉత్తరవియత్నాంకు బలపర్చడానికి నిర్దేశించిన ఒప్పందంపై తూర్పుజర్మనీ ప్రతినిధి సంతకం చేసినట్లు ఏడెన్ వార్తా సంస్థ ప్రకటించింది. ఈ ఒప్పందం వివరాలు వెల్లడికాలేదు

## తాష్కెంట్ చర్చలకు స్వరణ్ సింగ్, చవాన్ వెళ్లగలరని ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 31 పిటిఐ

జనవరి 4న తాష్కెంట్‌లో తాను పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌తో ప్రారంభించే సంభాషణలలో పాల్గొనడానికై 14 మంది గల ఒక ప్రతినిధి వర్గాన్ని ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి వెంట తీసుకు వెళ్లుతారు.

ప్రధానిశాస్త్రి తాష్కెంట్‌కు తీసుకువెళ్లే ప్రతినిధి వర్గంలో కేంద్ర మంత్రులు శ్రీ స్వరణ్ సింగ్, శ్రీ వై. బి. చవాన్ వుంటారు.

విదేశాంగ హోంశాఖల కార్యదర్శులు శ్రీ పి. ఎస్. రూ. శ్రీ ఎల్. పి. సింగ్, లెఫ్టినెంట్ జనరల్ పి. పి. కుమారమంగళం, సైనిక సిబ్బంది చైన్ చీఫ్ కూడ ప్రధాని శాస్త్రి పాక్ అధ్యక్షునితో జరిపే సంభాషణలలో ఆయనకు తోడ్పడతారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు!

రెడీమేడ్ హోజరీకి, పిల్లల దుస్తులకు

మా వద్దకు విచ్చేయండి

మంజుల డ్రెసెస్

సుల్తాన్ బజార్, రిలీఫ్ పాత్ టాకీస్ వద్ద, హైదరాబాద్

(Allied)

అతను చూశాడు... ఎవరోకూడా అతనికి తెలుసు.... కాని నోరు మెదపలేకపోతున్నాడు

తాజాబిలివారి

ఫరార్

నేడే చూడండి!

ప్యారెస్-హైదరాబాద్

మనోహర్-సికింద్రాబాద్

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietors of the Deccan Chronicle Press 58 Sarojini Devi Road Secunderabad Managing Editor & Publisher: K. R. Nandagopal I.M.L.E. Editor: Gora Sastry.

## అర్థం చేసుకోవు

(8 వ పేజీ తరువాయి)

చినదాన్ని అర్థంలేనిఅవమానంగా భావించడం దూరం కావడం అవుతుంది."

"నీ సలహా నాకనవసరం. హేమా. మనుషులు కలియని వాళ్ళతో మనుగడ సాగించడమాత్రం చాల కష్టం. అయినా నేనేం చిన్నపిల్లనికాదు. నువ్వు నన్ను ఇది మాట్లాడడానికే ఇంతదూరం వీసు కొచ్చావంటే మాత్రం ఇంక వెళ్ళిపోదాము. అనవసరంగా రెచ్చిపోతే మనస్పర్థలు వస్తాయి"

సుజాత వెళ్ళిపోదామన్నట్టుగా నుంచుంది. మౌనంగా వచ్చేసింది హేమ.

డియర్ సుజా!

ఈ కవర్ ఎవరు వ్రాశారా అని ఆశ్చర్య పోతున్నావుకదూ! నీవు ఎంత సలహా అక్కరలేదని త్రోసిపుచ్చినా వ్రాయకుండా ఉండలేక పోతున్నాను. పూర్తిగా చదివి అర్థం చేసుకుంటావని కోరుతాను.

మేము వస్తుంటే మీ ఊరి స్టేషన్‌లో మీవారు కనిపించారు. ఆశ్చర్యమేమంటే ఆయన మావారు క్లోజ్ ఫ్రెండ్సు రామంగారు. బాగా చిక్కిపోయారు.. కొద్దిసేపే రైలు ఆగటంవల్ల మాట్లాడడానికి వీలుపడలేదు. ఫలితం లేకపోయింది కనుక నీకు ఈ విషయము వ్రాయలేదు.

తర్వాత. నాల్గురోజుల క్రితము మా ఊరు వచ్చారు. వెంటనే మరిదిఉన్నారు మీ విషయం మావారికి చెప్పగా ఇంటికి వచ్చిరాక ముందు పెళ్ళికలేయడం మొదలెట్టారు. నీలాగా ఎగతాళిచేయలేదు. శాంతంగా విన్నారు. మీ మరిదికి ఈవిషయం తెలియదుట వెంటనే తీసుకు వస్తానని బయలుదేరారు. రామంగారు చిట్టివిరికి ఏమన్నారో తెలుసా?- "సుజాతకి పల్లెటూర్లో ఉండటం ఇష్టం లేదండి. మకాం మార్చుదామనుకొంటున్నాము. ఆరోజు రాత్రి వారికి చలి జ్వరము (మలేరియా) వచ్చింది. ఇవాళే కొద్దిగా లేవగల్గారు. మానసిక ఆనందము ఎవరూ పర్వరచలేదని కదా!

ఎంత పల్లెటూరైనా అనురాగం పంచిపెట్టేభర్తముందు దిగదుడుపేకదా! ఏమో నాకట్లా అనిపిస్తుంది. చిన్న చిన్న చినుకులే కలసి గాలివానా అయినట్లు చిన్న, చిన్న సంమర్షణలే జీవితాన్ని నాశనం చేస్తాయి. ఓర్పుతో వాటిని సర్దుకుంటేనే మనుగడ సాగించవచ్చు. ఈ జీవితమే చిక్కుపడిన జడలాంటిది. అందులోంచి బయటపడి. దాన్ని ఏ పాయకు ఆపాయ చీలుద్దామంటే అవమానము నాశనముతప్ప ఫలితం ఉండదు. వివాహం అంటా అయింతరువాత దాన్ని త్రెంచుకోవడం పాపంగా ఉండకుండా ఆ బంధాన్ని విడదీసుకోవడం. మన కాళ్ళకు మనము బంధాలు వేసుకోవడమే. ఈ జీవితమనే ముళ్ళ పొదలోంచి దాటి పారిపోవడం నీకు నాకు సాధ్యమయితే కావలసిందేముంది. రామంగారు ఉత్తరం వ్రాయకపోయినా నీ యింటికి రావడం ఏమాత్రం అవమానం కాదు. వారి ఆరోగ్య విషయము ఆలోచించి అర్థంచేసుకో. ఉంటాను

నీ హేమ.

అమ్మాయి సుజాత. అల్లుడికి సీరియస్‌ట టెలిగ్రాము వచ్చిందమ్మా" సుబ్బారావుగారు కంగారుపడుతూ వచ్చారు.

సుజాత గుడ్లుతేలేసి నుంచుండిపోయింది.

"కంగారుపడకూ. ఏంలేదులే అదే తగ్గిపోతుంది. తొందరగా. అరగంటలో కానివ్వు వస్తాను" వేగంగా వెళ్ళిపోయారు.

గబగబా దిగబోతున్న సుజాత, ప్లేట్‌ఫాంలో రామన్నిచూసి రైలుకడ్డీ పట్టుకుని ఆగిపోయింది. ప్రక్కన రఘు తమ వేపు వేలుపెట్టి చూపిస్తున్నాడు. అల్లుడినిచూసి ఆశ్చర్యపోయారు సుబ్బారావుగారు.

"భళా హడలుగొట్టావయ్యా" సుబ్బారావుగారు నవ్వారు.

"ఏం హడలగొట్టాను" రామం సుజాత వేపు చూశాడు. అన్నయ్య. ఆశ్చర్యానికి ప్రతిగా నవ్వాడు రఘు.

"అదేమిటి టెలిగ్రాం సీరియస్‌గా ఉందని ఇచ్చారుగా" కోపంగా నవ్వుకు దాచుకుంటూ అంది సుజాత.

"అది అంతే పదినా మీ యిద్దర్ని రాజీకి రానీయడము మానంతు" రఘు ఘోరంగా నుంచున్నాడు.

అంటే నువ్వు టెలిగ్రాం ఇచ్చావా రామం విస్మయంగా అన్నాడు "అవేరా బాయె" రఘు విలాసంగా అన్నాడు.

రామం. సుజాత రఘు సుబ్బారావుగారు కళ్ళతోటి నవ్వుకున్నారు. గుంభనగా.

## తారాపూర్ కాల్పులపై న్యాయ విచారణపై పి. యస్. పి. అభ్యర్థన

పూనా, డిసెంబర్ 31 (యు.యస్.ఐ)

తారాపూర్‌లో గురువారం. నామరహిత పోలీసు కాల్పులపై న్యాయ విచారణ జరపించాలని ప్రజా సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు ఒక ప్రకటనలో కోరారు.

## మల్టీపర్పస్ పరీక్షా ఫలితాలు

HYDERABAD, Jan. 1

The following is the Provisional List of Roll Numbers of successful candidates who appeared for the Higher Secondary (Multipurpose) School Certificate Examination, held in October 1965.

### Telangana Area

FIRST CLASS

486 698 755 87 1783 2202 11 12 14 15 40 42 47 52 65

SECOND CLASS

58 70 79 100 01 02 03 23 300 420 60 65 91 519 22 23 24 668 86 90 91 94 99 703 04 20 66 88 836 938.
1049 52 67 98 1175 94 1364 1594 1649 50 51 53 54 1707 08 86 1816 66 1983.
2070 71 74 75 2139 2201 03 04 05 06 07 13 17 18 19 20 24 25 29 30 31 32 33 34 36 39 41 43 48 50 51 53 54 55 56 58 61 64.

THIRD CLASS

69 80 81 89 96 104 10 11 24 253 87 99 363 64 73 75 79 82 93 405 19 23 57 62 503 13 14 15 21 28 31 33 39 669 87 93 96 97 700 01 06 07 51 59 69 89 91 92 884 88 93.
1020 51 53 66 1179 89 98 1208 1470 1527 32 33 35 43 44 47 51 54 55 93 1648 52 55 56 1703 04 06 74 82 84 1868 74 75 1942.
2058 59 62 68 69 2116 18 41 42 2216 22 23 28 45.

THIRD CLASS
(Compartmental)

10 19 20 21 28 48 49 53 56 136 46 52 56 66 73 86 89 94 95 99.
204 17 20 21 27 29 30 31 33 35 38 39 45 47 48 50 61 83 84 91 92 97.
314 17 34 38 42 43 414 415 37 39 48 49 51 569.
618 19 21 22 23 24 25 32 38 40 41 45 47 48 53 54 63 70 72 74 75 76 77 78 79 80 83 84 92.
713 15 19 21 22 23 24 25 26 27 28 29 30 31 32 33 34 38 40 41 42 43 44 45 46 47 53 77 81 82 84 99.
802 04 05 13 15 17 18 22 43 44 76 78 79 82 [illegible]
902 11 12 [illegible] 27 28 31 34 35 40 41 44 49 [illegible] 53 54 57 60 65 70 71 73.
1006 10 29 [illegible] 39 42 44 45 46 47 48 54 55 [illegible] 58 59 61 63 65 68 69 72 74 76 77 78 82 83 84 87 88 90 91 92 93 95 96.
1107 24 27 33 34 62.
1239 45 47 49 50 53 62 67.
1355 57 58 61 62 75 76 78.
1420 36 42 43 47 48 49 52 53 54 60 62 64 76 80 91 95 97 98.
1500 03 04 05 07 09 10 11 12 14 16 19 22 60 65 66 70 74 75 76 77 90 91 97
1623 26 32 34 38 39 40 47 57 59 60 61 62 63 65 66 78 83 95.
1700 02 10 14 19 20 27 29 30 65. [illegible] 06 08 11 13 45 47 53 54 55 60 [illegible] 80 82 86 87 88. [illegible] 20 25 27 38 54 55 57 61 64 [illegible] 88 95.
2018 32 34 47 48 49 53 81 97 98.
2100 28 29 31 35 36 37 74 78 90 91

### H. S. S. L. C. (MULTIPURPOSE)

### Andhra University Area

WHOLE EXAMINATION

172 75.
206 14 39.

### ANALYSIS OF THE RESULTS

| Number Registered | Number Appeared | NUMBER PASSED I | II | III | Total | Pass Percentage. |
|---|---|---|---|---|---|---|
| 82266 | 2039 | 15 | 87 | 443 | 545 | 26.7 |

The above analysis does not cover the cases whose results are with held.

456 57.
533 37 66 68 71 73 74 75 78 91 97 99.
652 71 77 80 81 83 84 89 93 96.
756 57.
933 60.
1168 86 88 92 93 96.
1276 82 86 91.
1303 88 91.
1402.
1578.
1614 31 44 65 80 94.
1735 36.
1857 66 72 73 77 84 85 91 95.
1900 09 58 71.
2032 46.
2169.
2269.
2428 74 90 92 95.
2500 02 26 98.
2810 20.
2927 86.
3054.
3114 20 49 57 63.

The following Roll Numbers have completed the Examination under Group System:

51 75.
129 30 35 44.
200 17 18 20 22 25 26 27 28 29 30 33 36 38 77 79 82 86 88 91.
315 18 28 34 41 72 83.
401 16 22 44 54 55 60 66.
502 03 27 32 38 50 51 53 67 69 81.
601 53 97.
701 19 24 32 33 38 40 64 79 85 90 92.
855 61.
905 06 07 08 17 18 21 22 23 24 30 32 66 84.
1038.
1140 46 47 73 89 91 95.
1208 47 54 57 77 78 79 81 84 85 87 90 94 99.
1302 13 21 26 31 55 57 75 80 99.
1405 18 52 82.
1505 06 59 81 82 83.
1609 19 27 41 60 90 95.
1748 53 54 56 64 71 83 85 91 92.
1808 10 27 88.
1902 43 48 68 70 78.
2001 68 73 87.
2141 52 54 55 71 84.
2214 17 88.
2313 14 22 36 38 76.
2426 49.
2513 18 23 24 35 43 48 53 54 55 58 87 91.
2602 08 38 61.
2703 12 50 53 57 94.
2814 36 49 70 73 81 82 84 85.
2936 44 74 76 77 83 88.
3002 11 22 23 24 61 85 89.
3131 65 68 69 74.

### Sri Venkateswara University Area

WHOLE EXAMINATION

3214 74.
3321 32 48 83 84 96.
3409 10 16 51 95 96.
3557 66 74.
3608 21 41 44 47 50.
3789 92 93.
3837.
3961.
4113 34 53.
4258 71.
4318 59 82.
4465.
4682 84 94.
4703 66.
4816 30 39 62 64 65.

The following roll numbers have completed the Examination under Group System:

3251 52 55 56 63 67 68 98 99.
3300 16 25 38 56 57 58 59 88.
3419 52 54.
3502 04 19 27 37 64.
3600 12 13 28 39 49 77 91 97 98.
3722 45 54 72 82.
3828 32 33 66 68 84.
3911 27 53 59 73 86 93 94 96.
4002 14 15 17 45 93.
4107 12 14 15 52 58 60 71 77 82 93.
4227 32 49 84.
4307 24 46 53 58 63 66 68 76 78 84 85 88 90 91.
4402 09 13 67.
4511 21 33 34 53 55 67.
4656 60 63.
4760 61 74 83 90.
4807 46.

The result of Roll No. 2745 is withheld for want of particulars.

The results of candidates bearing the following roll numbers are withheld for suspected malpractice:—
47 145 148 265 269 385 478 1018 1023 1130 1140 1143 1477 1486 1621 1933 and 2198.

The results of candidates bearing the following roll numbers are withheld due to non-receipt of record books:
60 121 22 25 26 43 71 96.
222 72 74 75 98.
327 28 29 30
537 38.
636 767 96.
826 918 90 1273 1336 37 1412 68 69 1506 1744 45 54 55 1815 34 36 1943 94 2073 2138 2244 63.

The Record Books of candidates will after completion be sent to the concerned schools by January 10 1966.

## S.S.L.C. PROVISIONAL ELIGIBILITY LIST

HYDERABAD, Jan. 1.

The results of the two centres 1) Government Girls High School, Srikakulam and 2) Hindu College Multipurpose school, Guntur, withheld from publication are now released.

This provisinal list is subject to final confirmation by the Universities.

### Andhra University Area

SRIKAKULAM DIST.

409, 12 14 15 20 21 29 30 33 34 35 36 39 41 42 43 44 45.

GUNTUR DIST.

6616 20 21 27 31 38 39 43 44 46 47 51 52 54 55 56 57 61 62 63 64 67 69 70 71 72 74 80 83 84 88 92 93 95.
704 05 06 09 15 16 17 19 20 24 29 35 44 46 47 48 49 50 56 57 64 67 68 69 72 74 75 76 78 83 87 89 88 91 92 97 98 99.
803 05 06 07 09 10 11 18 22 23 25 27 28 30 31 32 33 34 35 36 38 40 41 44 49 50 53 55 56 58 59 63 69 70 71 72 74 75 78 81 82 83 84 85 91 92 93 95 96 98.
901 04 08 09 10 11 14 20 23 24 26 28 33 38 39 42 43 45 46 49 and 6959.

## తారాపూర్ కాల్పులపై దర్యాప్తునకు ఉత్తర్వు

బొంబాయి జనవరి 1 (పిటిఐ)

తారాపూర్ వద్దఅణుశక్తికేంద్రాన్ని నిర్మిస్తున్న జెన్ ఇంజినీరింగ్ కంపెనీ యజమానులయిన కొందరు అమెరికన్లు సమ్మె చేస్తున్న కార్మికులపై బాష్పవాయువు ప్రయోగించారని, బొంబాయి కార్మిక నాయకుడు జార్జ్ ఫెర్నాండజ్ చేసిన ఆరోపణపై విచారణకు మహారాష్ట్ర హోంశాఖ ఉపమంత్రి కళ్యాణరావు పాటిల్ నిన్న ఉత్తర్వు జారీచేశారు.

అమెరికన్లు ప్రయోగించిన బాష్పవాయువు పెల్స్ తాలూకు భారీ గొట్టాలు సమవర్తి ఉన్నాయని అమెరికాలో ఉత్పత్తయినట్టు ఈ పెల్స్‌పై గుర్తులు ఉన్నాయని ఈ పెల్సు మహారాష్ట్ర పోలీసులు ఉపయోగించినవి కావని, జార్జ్ ఫెర్నాండెజ్ తనకు సమర్పించిన మెమొరాండంలో తెలియజేశారని శ్రీ కళ్యాణరావు పాటిల్ నిన్న ఇక్కడ పత్రికావిలేకరుల సమావేశంలో పత్రికటించారు.

తారాపూర్ వద్ద జరిగిన కాల్పులపట్ల నిరసనగా నేడిక్కడ కార్మికులు ఊరేగింపు జరిపారు.

మహారాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు, హిందీ మజ్దూర్ సభ యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్వర్యాన ఊరేగింపు జరిగినది.

ఈ కాల్పులపై న్యాయవిచారణ జరపాలని కోరుతూ ఊరేగింపు అనంతరం మహారాష్ట్ర హోంశాఖ ఉపమంత్రి కళ్యాణరావు పాటిల్‌కు మెమొరాండం సమర్పించారు.

## ఇటీవల పోరాటంలో పంజాబ్ రాష్ట్రానికి 6కోట్ల 40 లక్షలు నష్టం

జలంధర్, డిసెంబర్ 31 (యు. ఎస్. ఐ)

ఇటీవల పాకిస్తాన్‌తో సంఘర్షణ సంభవించినప్పుడు పంజాబ్‌కు ఆరుకోట్ల 40 లక్షల రూపాయల నష్టం సంభవించినట్టు నిన్న ఇక్కడ ప్రకటించిన అధికార సమాచారంవల్ల తెలుస్తున్నది.

## మైసూరు మంత్రి రాజీనామా ఆమోదం

బెంగుళూరు జనవరి 1 (పి.టి.ఐ)

మైసూరు మంత్రి వర్గం నుండి నిష్క్రమిస్తూ శ్రీమతి యశోధరా దాసప్ప చేసిన రాజీనామాను మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప అంగీకరించారు

# అస్సాంలో రెండు గ్రామాల నుండి పాక్ దుండగుల తరిమివేత

షిల్లాంగ్, డిసెంబరు 31

అస్సామ్‌లోని గోల్‌పారా జిల్లారు చెందిన జాస్కార్ కుటి, బోగ్‌దంగా అనే సరిహద్దు గ్రామాలనుండి పాక్ అక్రమ ప్రవేశదారులను తరిమివేసినట్టు ఇక్కడ అధికారులు తెలియజేశారు.

పాకిస్తానీలు సాయుధులైన సైనికుల సహాయంతో ఈరెండు గ్రామాలను గత రెండు మూడు వారాలుగా ఆక్రమించుకొని ఉన్నారు.

### కాల్పుల విరమణ ఉల్లంఘనలు

టిఖ్వాల్, పూంచ్, నౌషేరా ఖఖ్నూర్ రంగాలలో పాకిస్తానీలు అరుపోట్ల పోరాట విరమణ ఉల్లంఘనలు జరిపి డిసెంబరు 29 న కందకాలు, బంకర్లు నిర్మించడానికి ఉపక్రమించారు. లాహోర్ రంగంలో జేరాబాజా నానక్ షాసిన్ బర్కి, ఘనన్ వాలా ప్రాంతాలలో పాకిస్తానీలు తమ రక్షణ బలాలను శక్తివంతం చేసుకుంటూ ఉండడం మన సైనికులు చూసారు. సుమ్‌రోట్ వద్ద భారత గస్తీదళంపై పాకిస్తానీలు కాల్పులు జరిపారు. అన్ని సందర్భాలలోనుఫిర్యాదులుచేయడంజరిగింది.

### తూర్పుపాకిస్తాన్ రైఫిల్స్‌దళం కాల్పులు

కలకత్తా:-పశ్చిమబెంగాల్ పాడియా జిల్లాలోని గోవిందపూర్ గ్రామంపై తూర్పుపాకిస్తాన్ దళం నిన్న రెండు సార్లు కాల్పులు జరిపింది.

ఉదయం రాత్రిపూట కూడా కాల్పులు సాగాయి. మనవైపు జననష్టం మేమీ జరగలేదు.

భారత సరిహద్దు రక్షణ పోలీసులు తిరుగుకాల్పులు జరుపలేదు.

## వైసల్మీర్‌వద్ద సరిహద్దు గ్రామంపై పాకిస్తానీల దౌర్జన్యం

జైపూర్, డిసెంబర్ 31 (యుఎస్ ఐ)

జైసల్మీర్ - పాకిస్తాన్ సరిహద్దుకు 20 మైళ్ళ దూరానగల సచుబావద్ద ఒక గ్రామంలోకి పాకిస్తానీ అనధికార సైన్యానికి చెందిన 20 మంది కొందరు కొండజాతులవారు అక్రమంగా ప్రవేశించి దోపిడి జరిపారు.

ఒక భిల్లు జాతికి చెందిన యువకుని హతమార్చారు. ఆయువకుని భార్యను హింసించారుట. ఆస్త్రీని దగ్గరలోవున్న ఆస్పత్రిలో చేర్చడం జరిగింది. కాని ఆమె పరిస్థితి చాలా తీవ్రంగాఉంది.

## మెన్‌ధార్ నౌషెరా రంగాలలో అతిక్రమణలు

జమ్మూ కాశ్మీర్‌లోని మెన్‌ధార్, నౌషెరా రంగాలలో పోరాట విరమణ రేఖకు భారతీయ ప్రాంతంలోకి పాకిస్తానీ సైనికులు గత డిసెంబరు 29 న చొచ్చుకువచ్చారు.

దురాక్రమణదారులుబంకర్లుత్రవ్వడం ప్రారంభించగానే మన సైనికులు కాల్పులు ప్రారంభించారు. వారి పాకిస్తానీ జెట్ విమానమొకటి డిసెంబరు 28 న ఝుంగరీ ప్రాంతంలో భారత గగనసీమతిక్రమణ చేసినది పోరాటవిరమణ ఉల్లంఘనపై నిర్ఘాదు చేయడం జరిగింది.

### సత్రిశాల్ ప్రాంతంలో కాల్పులు కొనసాగింపు

షిలాంగ్ :- తూర్పుపాకిస్తాన్ సైనికులు అస్సామ్-తూర్పు పాకిస్తాన్ సరిహద్దుపైని గోల్‌పారా జిల్లా సత్రిశాల్ ప్రాంతంలో చెదురుమదురుగా కాల్పులు సాగిస్తూ ఉన్నాయి. భారతీయ సైనికులు ఆత్మరక్షణకై ఎదురుకాల్పులు జరిపారు. మన వైపు జననష్టం జరుగలేదు.

## పాతబడిపోతున్న పట్టణాల పునరుద్ధరణ

టౌన్ ప్లానింగ్ సెమినార్ తీర్మానాలు

హైదరాబాద్, డిసెంబర్ 31 (పి.టి.ఐ)

భారత టౌన్ ప్లానర్స్ సంస్థ అధ్వర్యంలో జరిగిన పథ్నాలుగవ వార్షిక పట్టణ గ్రామీణ అభివృద్ధి ప్రణాళికా సదస్సు నాల్గు రోజుల సమావేశం నేడిక్కడ ముగిసింది. పాతబడి, శిథిలంచిపోతున్న పట్టణాలను నగరాలను పునరుద్ధరించడం ఈ నాడు మనం ఎదుర్కొంటున్న తీవ్ర సమస్య అని ఈ సదస్సు అభిప్రాయపడింది.

జనాభా విపరీతంగా పెరిగిపోతున్నది. నగరాలలో జనం క్రిక్కిరిసిపోతున్నారు పరిశ్రమలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ఈ కారణాలవల్ల పట్టణ ప్రాంతాలుకూడా విరివిగా పెరిగిపోతున్నాయి, అందువల్ల మొత్తంమీద పట్టణప్రాంతాలు, గ్రామీణప్రాంతాలు అభివృద్ధిచెందడానికి పట్టణ, ప్రాంతీయ ప్లానింగ్‌లో అంతర్భాగంగా పట్టణాలను పునరుద్ధరించడం అత్యావసరం అయిపోయింది అని ఈసదస్సు పేర్కొన్నది.

ఈసదస్సుతో దేశంలోని అన్నిప్రాంతాలనుంచి రెండువందలకు పైగా ప్రతినిధులు వచ్చారు.

గృహవసతి, మురికివాడల నిర్మూలన నగరాల ప్లానింగులను సమన్వయంచేసి సమగ్రమైన నగరాభివృద్ధి, నగర పునరుద్ధరణ కార్యక్రమం రూపొందించాలని ఈ సదస్సు సిఫారసు చేసింది.

## నూలు పడికేవారికి ఖాదీ బోర్డు సంవత్సరాది కానుక

కార్యదర్శి సందానారాయణప్ప ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 31

మామూలు రాట్నాలు, కిసాన్ చరఖాలపై నూలు పడికేవారికి ఇదివరకు వస్తూన్న మంజూరీ కాక అదనంగా రోజుకు మరో 75 పైసలు లభించేవిధంగా వడుకుకూళ్ళ రేటు నిర్ణయించడం జరిగిందని ఆంధ్ర ప్రదేశ్ ఖాదీ, గ్రామ పరిశ్రమల బోర్డు కార్యదర్శి శ్రీ సందానారాయణప్ప నేడిక్కడ తెలియజేశారు.

నూలు పడికేవారికి నూతన సంవత్సర కానుకగా ఈ రేట్లను 1966 జనవరి 1వ తేదీనుంచే అమలు జరపడం జరుగుతుందనికూడా శ్రీ నారాయణప్ప తెలియజేశారు.

ప్రత్తిధర, పడుకు నేత మజూరీ పెరుగుదలవల్ల ఖాదీవస్త్రాల ధరకూడా సుమారు 33 శాతం పెరుగవచ్చునని ఆయన సూచించారు.

ఖాదీ కమిషన్, రాష్ట్ర ఖాదీబోర్డు ప్రస్తుతం నిర్వహిస్తున్న పరిశ్రమల శాఖ అదనంగా మరో అయిదు పరిశ్రమలుకూడా చేపట్టడానికి ఆర్థిక సహాయం ఇచ్చుటకై కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. ఈ విధంగా ఇప్పుడు లక్క, పండ్లను దీర్ఘకాలం నిలువచేయడం, పానీయాలు, వనమూలికల సేకరణ పేము, మేడిర పరిశ్రమ అభివృద్ధియం పాత్రలు తయారు చేయడం కూడా గ్రామపరిశ్రమల జాబితాలో చేర్చారు. ఈ పరిశ్రమల అభివృద్ధి అమలు జరుపవలసిన పథకాలను రూపొందించడం జరుగుతున్నది. ఈ క్రొత్త పరిశ్రమలు అభివృద్ధి చెందానికికూడా రాష్ట్రంలో విశేష అవకాశాలున్నాయి అని శ్రీ సందానారాయణప్ప వివరించారు.

### గ్రామ ప్రాంతాలకు సహాయం

వర్షాభావంవల్ల పంటలు తీవ్రంగా దెబ్బతిని కరువుకాటకాలకు గురైన ప్రాంతాల ప్రజలకు ముఖ్యంగా స్త్రీలకు ప్రత్యామ్నాయ వృత్తులు కల్పించడానికి ఈ ప్రాంతాలలో ఈ పరిశ్రమను ప్రారంభించడానికి బోర్డు నిశ్చయించింది.

## టి. టి. కె రాజీనామా

(1వ పేజీ తరువాయి)

కామన్వెల్త్ ప్రధానుల సభలోకూడా పాల్గొన్నారు.

## కొత్త ఆర్థికమంత్రి జీవిత విశేషాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 31 పిటిఐ

కేంద్రంలో ఆర్థిక మంత్రిగా రేపు ప్రమాణస్వీకారం చేయనున్న సచీంద్ర చౌదరి కలకత్తాలో సుప్రసిద్ధ బారిస్టర్, సుప్రీంకోర్టు సీనియర్ అడ్వొకేట్లలో ఒకరు. ఆయనవయస్సు 62 సంవత్సరాలు

ఆయన పశ్చిమబెంగాల్‌లోని ఘటల్ నియోజకవర్గం నుండి లోక్‌సభకు ఎన్నికైనారు.

శ్రీ చౌదరి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెంట్రల్ బోర్డులో సభ్యులు. ఈ బ్యాంకు కలకత్తాబోర్డుకు అధ్యక్షుడు కూడా.

ఆయన రెండుసార్లు ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి భారత ప్రతినిధివర్గ సభ్యుడుగా వెళ్లారు. ఆయన విదేశాలలో విస్తృతంగా పర్యటించారు.

ఆయన లా కమిషన్ సభ్యుడుగా కూడా ఉన్నారు.

### ప్రతిపక్షాల వ్యాఖ్యలు

లోక్‌సభ స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ దయాళ్ ఖాయ్ సహేల్ టి. టి. కె. రాజీనామాపై వ్యాఖ్యానిస్తూ ఇది దమన పూర్వక ఆర్థిక విధానాలకు స్వస్తి చెప్పడం జరుగగలదని తన అభిప్రాయం వ్యక్తపరిచారు. అధిక ధరలకు కారణమైన పన్నులను రద్దుపరచాలని ఆయన అభ్యర్థించారు.

సంయుక్త సోషలిస్టు పార్టీ వర్గాలు టి. టి. కె రాజీనామాను ప్రధాని వెంటనే అంగీకరించినందుకు సంతృప్తి ప్రకటించారు. అయితే అత్యంత బాధ్యతాయుతమైన పదవిలో ఒక అనామక వ్యక్తి నియామకం జరుగడం దిగ్భ్రమ కలిగించిందన్నారు.

## కమ్యూనిస్టు పార్టీని నిషేధించాలని సుకర్నోకు నసూషన్ అభ్యర్థన

జకార్తా, డిసెంబరు 31. ఇండోనేషియా కమ్యూనిస్టు పార్టీని నిషేధించాలని ప్రధాన సైనికాధికారి జనరల్ అబ్దుల్ హారిస్ నసూషన్ ప్రెసిడెంట్ సుకర్నోను కోరారు.

సెప్టెంబరు 30 నాటి తిరుగుబాటుతో సంబంధంకల [illegible] పార్టీని హోంశాఖ స్థాయి దేదాలతో నిమిత్తం లేకుండా నిషేధించడం జరుగగలదని కూడా ఆయన ప్రకటించారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు!

ఈస్టరన్ ఎలక్ట్రిక్ అండ్ ట్రేడింగ్ కం..

[illegible] సికింద్రాబాద్

రేడియోలు. రేడియో గ్రామములు. కార్ రేడియోలు. ఆల్విన్ రెఫ్రిజరేటర్లు. గృహోపకరణాలకు పనికివచ్చే విద్యుత్పరికరాలు.

మా కాతాదార్లకు, మిత్రులకు

నూతన సంవత్సర శుభాకాంక్షలు

బనారస్ * పట్టోలా * పైప్ అండ్ పైప్ * [illegible] సిల్కు కాంట్రాక్ట్స్ బోర్డరు * టాంటోయ్

చీరలకు

దయచేసి సందర్శించండి

[illegible]లు-చీరలకు ప్రసిద్ధ నిలయం

సంస్థాన్

గద్వాల్ హ్యాండ్‌లూమ్ సెంటర్

ఆబిడ్‌రోడ్. ఫోన్: 42058. హైదరాబాద్

(Visna)

నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఉన్నతమైన నాణ్యత గల్గినవి

"డెక్కన్"

ఫ్లోరింగ్ టైల్స్

డెక్కన్

* మీకు నచ్చిన ఎన్నోరంగులలో దొరుకును.
* నిర్ణీత ప్రమాణాలకు తగినట్లు అయా సమయాలలోను, పైబాలలోను, తయారు చేయబడినవి
* పటిష్ఠంగా వుంటాయి
* ఐ. ఎస్. స్పెసిఫికేషన్లకు అనుగుణ్యంగా వుంటాయి

"డెక్కన్" అనే మార్కును వాటి మీద చూడటం మరువకండి నాణ్యతకు, మన్నికకు ఇవి పెట్టినవి పేరు.

ఇతర వివరాలకు:

డెక్కన్ టైల్స్ కంపెనీ

62, మహాత్మాగాంధీరోడ్, పోస్టాఫీసువద్ద, సికింద్రాబాద్

(Allied)

అసంఖ్యాకులైన మిత్రులకు, ఖాతాదారులకు

నూతన సంవత్సరం సందర్భంలో

శుభాకాంక్షలు

అందచేస్తూ వారి ఆదరాభిమానాలను ఆశిస్తున్న

శ్రీ లీలాభవన్

శాకాహారం, బోర్డింగ్, లాడ్జింగ్, రెస్టారెంట్

రైల్వే హౌస్‌కు ఎదురుగా—రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్

పరిశుభ్ర వాతావరణం—శ్రేష్